# గ్రంథ సమీక్షలు

బ్రెడ్ సంస్థ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో గ్రంథాలయాలను స్థాపించటమే కాక అవి ఎలా నడుస్తున్నాయోనని సంస్థ సభ్యులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ఆ సమాచారాన్ని అందిస్తున్నారు. అలాగే పిల్లలలో పఠనాభివృద్ధికి, వారు ఆయా పుస్తకాలను ఏమాత్రం అవగాహన చేసుకున్నారో తెలుసుకునేందుకు - పిల్లలను వారు చదివిన పుస్తకాలపై సమీక్షలు వ్రాయవలసినదిగా కోరుతున్నాము. అంతేకాక 20 అంతకుమించి పుస్తకాలు చదివి వాటిపై సమీక్షలు వ్రాసిన విద్యార్థుల నుండి ప్రతి తరగతిలోను ఇద్దరికి బహుమతులు అందిస్తున్నాము. ఆ రకంగా బ్రెడ్ సంస్థకు చేరిన సమీక్షల నుండి కొన్నింటిని మీ ముందు వుంచుతున్నాము.

## అభయారణ్యం
### పురాణపండ రంగనాథ్

ఈ కథలో చాలా జంతువులు, పక్షులు ఉన్నాయి. మూగజీవులైన పక్షులు, జంతువుల పట్ల జాలి, దయ కలిగి ఉండి మన కర్తవ్యాన్ని నిర్వహించాలి. వాటి మనుగడకు ముప్పు వాటిల్లకుండా మన కర్తవ్యాన్ని నిర్వహించాలి. ప్రతి ప్రాణిని మానవుడు తన అవసరాలకు ఉపయోగించుకుంటున్నాడు. మానవుడు తప్ప మిగిలిన ఏ ప్రాణులు లేకుండా మానవుడు జీవించడం అసాధ్యం. సృష్టిలో ప్రతి ప్రాణి తమ మనుగడ కోసం మరొక జీవిపై ఆధారపడి బ్రతుకుచున్నది. అవి కూడా మనలాగే కష్టాలు ఎదుర్కొంటున్నాయి.

నీతి : కాబట్టి మానవుడు ప్రతి ఒక్క ప్రాణి పట్ల స్పందించేలా ఉండాలి. కర్తవ్యాన్ని విస్మరిస్తే మానవుడి మనుగడకే ప్రమాదం వాటిల్లుతుంది.

**ఎస్. శృతి**, తరగతి : 10

జెడ్.పి.హెచ్.ఎస్., రాఘవపురం, కరీంనగర్

## హిరోషిమా అగ్నిజ్వాలలు
### తోషీ మారుకి

నేను హిరోషిమా అగ్నిజ్వాలలు అనే ఈ విలువైన పుస్తకం చదివాను. బ్రెడ్ సొసైటీ గ్రంథాలయం వారికి నా నమస్కారాలు. మొదటి ప్రపంచయుద్ధం 1914 నుండి 1918 వరకు జరిగింది. రెండవ ప్రపంచ యుద్ధం 1939 నుండి 1945 వరకు జరిగింది. రెండవ ప్రపంచ యుద్ధంలో జపాన్ అమెరికన్లపై దాడి చేసింది. దానికి ప్రతిఫలంగా అమెరికన్లు జపాన్ దేశంలోని హిరోషిమా, నాగసాకి నగరాలపై ఆటంబాంబును విమానాల ద్వారా వేశారు. అప్పుడే అక్కస్మాత్తుగా ఒక భయంకరమైన సంఘటన జరిగింది. భవనాలు గడగడ వణికాయి. కొన్నయితే కుప్ప కూలిపోయాయి. ఈ ప్రళయానికి కొన్ని క్షణాల ముందే అమెరికా వాయు సైన్యానికి చెందిన ఇనోలాగే అనే విమానం ఆకాశంలో ఎగురుతూ కన్పించింది. ఆ విమానమే ఈ వినాశక బాంబును పడవేసింది. ఇది ఒక ఆటంబాంబు ఆ బి-29 విమాన పైలెట్‌లు ఆ బాంబుకు 'లిటిల్‌బాయ్' అని పేరు పెట్టారు. ఈ లిటిల్‌బాయ్ హిరోషిమా నగరంపై 1945 ఆగస్టు 6వ తేదీన ఉదయం 8 గంటలకు పడింది. ఆ ఆటంబాంబు పడిన తర్వాత అక్కడ స్మశానంలా అయింది. 1945న ఆగస్టు 9 తారీఖు నాగసాకిలో కూడా ఆటంబాంబు పడింది. ఒక్క ఆటంబాంబు తీవ్రత వెయ్యి మామూలు బాంబులంత. ఇప్పటికీ ఈ రెండు ప్రాంతాలలో పచ్చిగడ్డి కూడా మొలవలేదు. అంటే ఆ బాంబు తీవ్రత ఎంతో మనం అర్థం చేసుకోవచ్చు.

నీతి : మరోసారి ఆటంబాంబు వేయకపోతే ఇలాంటి విధ్వంసం కూడా ఎన్నడూ జరగదు. ఈ భయంకరమైన పరిస్థితి మరెన్నడూ రాదు.

**జి. వాణి**, తరగతి : 9

జెడ్.పి.హెచ్.ఎస్., ధర్మపురి, కరీంనగర్

# స్ఫూర్తి ప్రదాతలు-2
## డాక్టర్ బి.వి.పట్టాభిరామ్

**ఫ్లారెన్స్ నైటింగేల్** ఇటలీలో సిరిసంపదలు గల కుటుంబంలో జన్మించింది. నైటింగేల్ స్వీయ సుఖ సంపదల పట్ల నిరాసక్తమై నిర్విరామంగా రోగగ్రస్తులకు ఆమె చేసిన సేవ అనిర్వచనీయం. నిరూపమానం మానవ సేవకు అంకితమైన నైటింగేల్ ప్రపంచ వైద్య రంగంలో చిరస్మరణీయురాలైంది.

నైటింగేల్ 1820 మే 12 ఇటలీలోని ఫ్లారెన్స్ అనే పట్టణంలో జన్మించింది. అందువలన ఆమెను ఫ్లారెన్స్ నైటింగేల్‌గా వ్యవహరిస్తారు. 1853 లో లండన్‌లోని కొందరు పెద్దల సహాయంతో తనకు కావలసిన పద్ధతిలో ఒక నర్సింగ్ హెూమ్ స్థాపించింది. 1854లో జరిగిన ఆల్మా యుద్ధంలో అనేక మంది గాయపడి సరైన చికిత్స లభించక మరణించటం జరిగింది. తక్షణం నైటింగేల్ 38 మంది నర్సులను తీసుకుని వెళ్ళి చికిత్స ప్రారంభించింది. ఇరువై గంటలు పనిచేసిన ఆమెకు తృప్తి ఉండేది కాదు. పడుకున్న తర్వాత కూడా వైద్యం గురించి ఆలోచించేది. నైటింగేల్ అర్ధ రాత్రి లేచి ఒక దీపం పట్టుకుని హాస్పిటల్‌కు వెళ్ళేది. రోగుల మధ్య తిరుగుతూ వారి గురించి తెలుసుకుంటూ ఉండేది. రోగులకు ఆమె 'దీపము దాల్చిన దివ్యకాంత'గా ఒక దేవతా స్వరూపిణిలాగా కనపడేది. తన జీవితాన్ని రోగుల సేవకు అంకితం చేసిన నైటింగేల్ 1858 లో ఎనిమిది వందల పేజీలు గల ఒక అద్భుత గ్రంథం వ్రాసి అందులో మనం సంఘం నుంచి ఏమి పొందాము? అని ఆలోచించకూడదు, 'మనం సంఘానికి ఎలా ఉపయోగపడగలము అని ఆలోచించాలి అని వ్రాసింది. దీనికి గానూ అనేక సత్కారాలు, బిరుదులు పొందింది.

1910 ఆగస్టు 13న నైటింగేల్ స్వర్గస్తురాలైంది.

మేము కూడా నర్సులకు ఆదర్శమూర్తి అయిన నైటెంగేల్ ఆదర్శాలను పాటిస్తాము.

**నీతి : మానవసేవే మాధవసేవ.**

**మనం బాగుండాలి అనుకోకూడదు, ఇతరులకు ఏం**

**సహాయం చేస్తే సంతోషంగా ఉంటారని ఆలోచించాలి.**

**డి. సౌమ్య**, తరగతి : 8

జెడ్.పి.హెచ్.ఎస్., ధర్మపురి, కరీంనగర్

# పర్యావరణం - పరిరక్షణ
## డాక్టర్ వెలగా వెంకటప్పయ్య

ఓజోన్ పొర ప్రమాదం : ఓజోన్ పొరని మనం కాపాడు కోవాలి. గత రెండు వందల సంవత్సరాల క్రిందట పరిశ్రమలు ప్రారంభం అయ్యాయి అనే విషయం నాకు ఈ పుస్తకం చదవడం ద్వారా తెలిసింది. గాలిలో కార్బన్ డై ఆక్సైడ్ శాతం తగ్గించాలి. భూమి మీద ఉష్ణోగ్రత పెరిగిపోతుంది. ఈ కార్బన్ డై ఆక్సైడ్ కార్లు, లారీలు, ట్రక్కులు, ట్రాక్టర్లు మొదలైన వాహనాల నుండి వచ్చే పొగ రూపంలో గాలిలో కలిసి పోతుంది. ఈ కార్బన్ డై ఆక్సైడ్ వలన వ్యవసాయ భూములు పంటలకు పనికి రాకుండా పోతున్నాయి. మానవుల, జంతువుల ఆరోగ్యం దెబ్బతింటుంది. నాకు ఈ కార్బన్ డై ఆక్సైడ్ వల్ల కలిగే నష్టాలు ఈ 'పర్యావరణం - పరిరక్షణ' అనే పుస్తకం చదవడం ద్వారా తెలిసింది. కాబట్టి మనం ఈ కార్బన్ డై ఆక్సైడ్ యొక్క పరిమాణం తగ్గేలా చూడాలని నా అభిప్రాయం.

**బి. మణి వంశి**, తరగతి : 9

జెడ్.పి.హెచ్.ఎస్., రాఘవపూర్, పెద్దపల్లి మండలం, కరీంనగర్

## ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్తలు
### డాక్టర్ బి.వి. పట్టాభిరామ్

**హంఫ్రీ డేవి** : హంఫ్రీ డేవీ 1778 సం.లో ఇంగ్లాండ్ దేశంలోని పెంజామ్ అనే పట్టణంలో జన్మించారు. ఈయన 'లాఫింగ్ గ్యాస్' అని పేరున్న నైట్రస్ ఆక్సైడ్‌ని ప్రవేశపెట్టాడు. ఇది నేటి వైద్య రంగంలో మత్తుమందుగా ఎంతో ఉపయోగపడుతుంది. 'లాఫింగ్ గ్యాస్' ని ఆవిష్కరించిన సందర్భంగా హంఫ్రీడేవీ ఎంతో పేరు ప్రఖ్యాతులు పొందాడు. దీని ఫలితంగా అతను 24 సం.లకు లండన్‌లోని రాయల్ ఇన్‌స్టిట్యూట్‌లో ప్రొఫెసర్‌గా నియమితుడయ్యాడు. అంతేకాక అతను మైనర్స్ 'సేఫ్టీ ల్యాండ్' ని కనిపెట్టి మరింతగా మానవాళికి పరోపకారం చేసిన వ్యక్తిగా పేరు పొందాడు. ఈయన 1829వ సం.లో 'తుదిశ్వాస' విడిచారు.

**వినీత**, తరగతి : 9

జెడ్.పి.హెచ్.ఎస్., రాఘవపురం, పెద్దపల్లి మండలం, కరీంనగర్.

## సౌరశక్తి కథ
### అరవింద్ గుప్తా

ప్రస్తుత ప్రపంచంలో మన ఆలోచనా విధానాన్ని మార్చు కోవాలి. ఎన్నో రకాల శిలాజ ఇంధనాలు, చమురు ఉత్పత్తి చేస్తున్నారు. ఇవన్నీ కూడ ఉత్పత్తి చేస్తున్నది ప్రకృతియే. అయితే ఈ శిలాజ ఇంధనాలు, చమురు తరిగి పోతూ ఉన్నాయి. కాబట్టి వీటి బదులుగా మనం సౌరశక్తిని ఆశ్రయించాలి. 'సూర్యుడు' అందించే శక్తి ఆధారంతో దీనిని ఉపయోగించుకుని భిన్న రీతుల్లో జీవించడం నేర్చుకోవాలి. సూర్యకిరణాలలోని శక్తిని ఇంధనంగా వాడుకోవాలి.

**సౌరశక్తి వల్ల లాభాలు :**

1. సౌరశక్తి శుద్ధమైన శక్తి, పునరుద్ధరింపబడే శక్తి. సౌరశక్తి వినియోగం వల్ల పర్యావరణానికి సంరక్షణ ఏర్పడుతుంది.
2. గ్యాస్, చమురు, బొగ్గు మొదలైన ఇంధనాల మాదిరిగా సౌరశక్తి వల్ల హరిత గృహ వాయువులు వెలువడవు. అలాగే ఆమ్ల వర్షాలు, పొగ కమ్ముకోవడం మొదలైనవి ఏర్పడవు.
3. వృద్ధి చెందిన సౌర సాంకేతిక నైపుణ్యం వల్ల సౌరశక్తిలో 20% శక్తిని నేరుగా విద్యుత్తుగా మార్చేయొచ్చు.
4. సౌరశక్తి వినియోగం వల్ల పర్యావరణంతో సామరస్యంగా జీవించవచ్చు. ప్రకృతి వైపరీత్యాలు, వాతావరణ మార్పులు, కొరత మొదలైన సమస్యలు ఉండవు. ఈ విధంగా సౌరశక్తితో ఇంటా బయట అనేక రకాలుగా ఉపయోగించుకొని సౌరశక్తి వాడకం వల్ల కొన్ని లాభాలు ఉంటాయని 'సౌరశక్తి కథలు' అనే పుస్తకం చదవడం ద్వారా తెలుసుకో గలిగాను. అలాగే వీటివల్ల కొన్ని సమస్యలు కూడ ఉన్నాయని అర్థం అయ్యింది.

సమస్యలు : సౌర కుక్కర్ మీద వండడానికి చాలా సమయం కావాలి. మబ్బుపడిన రోజు వంట చేయడం సాధ్యంకాదు. పైగా భారతీయ వంటకాలు కొన్ని సౌర కుక్కర్‌లో వండడం కష్టం అవుతుంది. సౌరశక్తి వినియోగానికి సోలార్ పానెళ్లు అవసరం అయితే వీటి వైశాల్యం ఎక్కువై నేల కొరత దీనికి అడ్డువస్తుంది.

'సౌరశక్తి కథ' అనే పుస్తకం ద్వారా పై విషయాలు అర్థం చేసుకున్నాను. సాధ్యమైనంత వరకు సౌరశక్తిని వినియోగించుకొని పర్యావరణాన్ని కాపాడుకోవాలి. సౌరశక్తి ద్వారా మనకు అందుబాటులో ఉండే వాటిని ఉపయోగించుకోవాలి. ఉదా: సౌర వాటర్ హీటర్లు, సోలార్ బల్బులు మొదలైనవి మనకు అందుబాటులో ఉన్న వాటిని సౌరశక్తిని ఉపయోగించి వాడుకోవాలని నా అభిప్రాయం.

**బి. మణివంశీ**, తరగతి : 9

జెడ్.పి.హెచ్.ఎస్., రాఘవపురం, పెద్దపల్లి మండలం, కరీంనగర్.

# నల్లబిలాలు

## ఐజాక్ అసిమోవ్ అను : శ్రీనివాస చక్రవర్తి

1. నల్లబిలం పలాయన వేగం కాంతి వేగం కన్నా ఎక్కువ.
2. ఒక నక్షత్రం తన జీవితకాలంలో ఎర్ర బృహత్తర, న్యూట్రాన్ తారగా, తెల్లమరుగుజ్జుగా, నల్లబిలంగా మారుతుంది.
3. మనకు దగ్గరగా వున్న తెల్లమరుగుజ్జు సైరన్ బి. ఇది సైరన్ ఎ చీకటి సహచరి.
4. మనకు దగ్గరగా వున్న న్యూట్రాన్ తార వేలా ×-1
5. మనకు దగ్గరగా వున్న నల్లబిలం సాగ్మా ×-1
6. న్యూట్రాన్ తార యొక్క పలాయన వేగం సెకనుకి 1,95,000 కి.మీ.
7. సైరన్ బి తార యొక్క పలాయన వేగం సెకనుకి 10,000 కి.మీ.
8. న్యూట్రాన్ తార ఆత్మభ్రమణంకి పట్టే కాలం సెకనులో 30వ వంతు వుంటుంది.
9. ఒక వస్తువు సూర్యుని కంటే 1.5 రెట్లు ఎక్కువ ద్రవ్యరాశి కలిగివుంటే అది నల్లబిలం అయ్యే అవకాశం వుంటుంది. దీనినే 'చంద్రశేఖర్ అవధి' అంటారు.
10. నల్లబిలాల మీద పరిశోధనలు జరిపిన భారతీయ శాస్త్రవేత్తయిన 'చంద్రశేఖర్ సుబ్రమణియన్'కు, ఫ్రెంచి శాస్త్రవేత్తయిన 'ప్లాంక్' కు 1975 ఖగోళ రంగంలో 'నోబుల్ ప్రైజ్' లభించింది.

**బి. ప్రశాంత్,** తరగతి : 10

జెడ్.పి.హెచ్.ఎస్., యల్లారెడ్డిపేట, మెదక్ జిల్లా

# ప్రపంచాన్ని మార్చివేసిన నూతన ఆవిష్కారాలు

## మీర్ నజాబుల్ ఆలీ అను : నళిని

యూరప్‌కు చెందిన 'జాన్ గుటన్ బర్గ్' అనే శాస్త్రవేత్త మొట్ట మొదటగా 'అచ్చు యంత్రం'ను కనుగొన్నాడు. అయితే ఒక బైబిలును రాసేంత సమయంలో అది '150' బైబిళ్ళను ముద్రిస్తుంది. అయితే మొట్టమొదటిగా ముద్రించబడ్డ గ్రంథం కూడా బైబిలే. కాని ఈ యంత్రం గురించి అంతక ముందే చైనా, కొరియా దేశాలు పరిశోధిస్తున్నాయి. అయితే ఆయన తన సొంత ఊళ్ళోనే తెరిచాడు కాని 'విలియం కాక్సన్' ప్రచారంలోకి తీసుకు వచ్చాడు. ముఖ్యంగా 'లైనోటైప్' 'మోనోటైప్' అనే పేరు గల యంత్రాలు బాగా పరిగణలోనికి వచ్చాయి. లైనో టైప్ యంత్రాన్ని 1884లో 'ఆట్‌మర్ మెర్గెన్ థేలర్' కనుగొన్నాడు. అయితే మోనోటైప్ యంత్రంను 'టాల్బర్ట్ లాన్స్టన్ అనే అమెరికా దేశస్థుడు 1857లో కనుగొన్నాడు. ఇది లైనోటైప్ కంటే చాలా బాగా పని చేస్తుంది. ఇలా అచ్చుయంత్రంను ఆవిరితో కూడా నడిపారు. ఇలా అచ్చుయంత్రం చాలా పేరు గాంచింది.

**బి. సౌమ్య,** తరగతి : 8

జెడ్.పి.హెచ్.ఎస్., యల్లారెడ్డిపేట, మెదక్ జిల్లా.

## సెల్ఫ్ కాన్ఫిడెన్స్
### డాక్టర్ బి.వి.పట్టాభిరామ్

ప్రతీ ఒక్కరికీ ఎంతో కొంత టాలెంట్ ఉంటుంది. కానీ మనలో టాలెంట్ ఉన్నా ఏదో లోపం ఉందనుకుంటూ బాధపడు తుంటారు. కాబట్టి అలాంటి అపజయాలు అంగీకరించక ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలి. మనం విజయం సాధించాలంటే ఎన్నో ఆటంకాలుంటాయి. వాటిని కనుక అధిగమించగల్గితే విజయం వరిస్తుంది. ఎందుకూ పనికిరానని పదేపదే అనుకుంటే అతను ఆత్మహింసకి గురవుతాడు. అనుకున్న పని జరగకపోతే నిరాశకి గురికాకూడదు. అలాంటి సమయంలో జీవితాన్ని ఒక ఛాలెంజ్‌గా తీసుకోవాలి. ప్రతీ వ్యక్తి అన్ని రంగాల్లో ఉండక పోవచ్చు. అలాంటపుడు ఏ రంగంలో తాను విజయం సాధించగలడని గుర్తించి దానిలోకి ప్రవేశించాలి. అంతే కాని లేని దాని గురించి ఆలోచించకూడదు.

అసూయ అనేది అతి భయంకరమైంది. దాన్ని సరైన మోతాదులో తీసుకుంటే విజయం సాధించవచ్చు. చాలా మంది తాము సాధించలేనిది ఇతరులు సాధిస్తే అసూయ చెందటం అనేది సాధారణం. చాలామంది అంగవైకల్యం కల వారుంటారు. అలాంటి వారు తమను తాము తక్కువగా అంచనా వేసుకుంటూ జీవితం గడుపుతుంటారు. అలాంటి వారికి ఏదో ఒక విద్యలో చక్కని ప్రావీణ్యం ఉండవచ్చు. అది ఇతరులకి సాధ్యం కానిది కావచ్చు. అలాంటప్పుడు దానిలో విజయం సాధించి గొప్పవాడు కావచ్చు.

అన్ని మతాలవారు ఒక్కటే. ఏ మతమైనా సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింస వంటివే ఆచరించమని బోధిస్తుంది. ప్రతీ జీవికి ఎన్నో సమస్యలుంటాయి. అయితే అవి సమస్యలని అనుకున్నంత కాలం అవి సమస్యలాగే ఉంటాయి. వాటికి పరిష్కారం ఆలోచిస్తే నాలుగు పరిష్కారాలు లభిస్తాయి.

**జి. అనుష**, తరగతి : 10
జెడ్.పి.హెచ్.ఎస్., కాపుగల్లు, నల్గొండ జిల్లా.

## సెల్ఫ్ కాన్ఫిడెన్స్
### డాక్టర్ బి.వి.పట్టాభిరామ్

నచ్చిన అంశం : సమస్యలు ఎవరికి లేవు?

ప్రతి జీవికి సమస్యలుంటాయి. అయితే అవి సమస్యలని అనుకున్నంత కాలం సమస్యలుగానే ఉండిపోతాయి. వాటికి పరిష్కారం ఆలోచించడం ప్రారంభిస్తే ఒక్కో దానికి అనేక పరిష్కారాలు లభిస్తాయి. పరిష్కారాలు లేవు అనుకుంటే అవి ఉండవు. ప్రపంచంలో చాలా దేశాలలోని ప్రజలు అనేక సమస్యలకు గురవుతున్నారు. కొంతమంది వారి సమస్యలకు పరిష్కారం దొరకక మరణమే అన్నింటికీ పరిష్కారం అని అనుకుంటూన్నారు. కాని అది చాలా తప్పు. ఎందుకంటే ఒక సమస్యకి మరణమే పరిష్కారం అనుకుంటే మనుషులు అసలు భూమి మీద ఉండరు.

కాబట్టి మరణం తప్పు. సమస్యకి పరిష్కారం దొరకక పోతే, మనకు తెలిసిన వారిని ఆ సమస్యకి పరిష్కారం చెప్పమని అడిగి, ఆ సమస్యకి పరిష్కారం తెలుసుకోవాలి. మనకు తెలిసిన అనేక ప్రముఖులు వాళ్ళ సమస్యలకి పరిష్కారాన్ని వెతికి, ఈ రోజు మన అందరికి ఆదర్శమయ్యారు. కాబట్టి సమస్యలకు పరిష్కారం లేదని అనుకోకూడదు.

**నవ్య**, తరగతి : 10
జెడ్.పి.హెచ్.ఎస్., కాపుగల్లు, నల్గొండ జిల్లా.

# విధి నిర్వహణ

నీతి : వైద్యుడు తన విధి నిర్వర్తించకపోతే నిండు ప్రాణం పోతుంది. గురువు విద్యార్థి పట్ల అక్రమంగా ప్రవర్తిస్తే వాడి జీవితం భ్రష్టు అయిపోతుంది. న్యాయాధికారి అక్రమంగా ప్రవర్తిస్తే ఒక మనిషి అనవసరంగా శిక్షకు గురిఅవుతాడు. అలాగే ఏ వృత్తుల వారు అయిన సరే వారి విధిని సక్రమంగా నిర్వర్తించకపోతే ఏదో ఒక అనర్థం జరుగుతుంది. కాబట్టి ఎవరి వృత్తి వారు సక్రమంగా నిర్వర్తించాలి.

**కొడుకు బాధ్యత**

నీతి : తల్లిదండ్రులు మనల్ని కనీ పెంచి ఇంత వాళ్ళను చేయడానికి ఎంత కష్టపడతారు. అలాంటి వాళ్ల కోసం మనం ఎంత చేసిన తక్కువే అవుతుంది. కాబట్టి తల్లిదండ్రులు ఎలా ఉన్నా వాళ్లను క్షేమంగా చూడడం మన బాధ్యత. పిచ్చివాళ్ళు, గుడ్డివాళ్ళు, మూగవాళ్ళు అనే సాకుతో వాళ్ళను దూరం చేయ కూడదు. ఎలా ఉన్నా సరే వాళ్ళను జాగ్రత్తగా చూడడం కొడుకు బాధ్యత.

**బి. లావణ్య**, తరగతి : 8

జెడ్.పి.హెచ్.ఎస్., చేగొమ్మ, ఖమ్మంజిల్లా.

# ఐకమత్యం

**పులి పడే కథ** : అనగనగా ఒక అడవి. ఆ అడవిలో చాలా జంతువులు నివసిస్తుండేవి. ఆ జంతువులన్నింటికీ రాజు సింహంగా ఉండేది. అది అడవిలో ఉండే జంతువులన్నింటిని ప్రతి రోజు చంపుకుని తింటూ వుండేది. అడవిలో వుండే జంతువులు పులిని ఎలా చంపాలని ఆలోచించేవి. ఇలా పులి రోజూ జంతువులను చంపితినడం జరుగుతూ వుండేది. ఒకరోజు ఒక జింక, చీమ, తేలు, పాము అడవిలోకి వచ్చాయి. పులి పెట్టే హింసలను చూసి దీనిని ఎలాగైనా చంపాలని ఉపాయం వేస్తాయి. ఒక రోజు పులి దగ్గరకు వచ్చి జింక ఇలా అంది పులి రాజా! నేను ఈ అడవికి కొత్తగా వచ్చాను నాకు దారిని చూపించవా అన్నది. పులి మనస్సులో ఈ రోజు నాకు ఆహారం దొరికిందని అనుకుంటుంది. పులి క్రింద పాము, చీమ, తేలు వుందని గ్రహించలేదు. అప్పుడు పులి జింకను చంపడానికి రాగానే చీమ కుట్టింది. పాము కాటు వేసింది. తేలు కుట్టింది. అప్పుడు అది గిలగిల కొట్టుకుంటుంటే చుట్టుప్రక్కల వున్న జంతువులు రక్షించడానికి రాలేదు.

**ఈ కథలోని నీతి : దురాశ దు:ఖానికి చేటు. కాబట్టి ఎక్కువ ఆశ కూడా ఉండకూడదు.**

**తాబేలు - కుందేలు కథ** : ఒకరోజు కుందేలుకు దాహం వేసి నది వద్దకు వెళ్ళింది. ఇంతలో నది నుండి తాబేలు ఒడ్డుకు వచ్చింది. ఒడ్డుకు వచ్చిన తాబేలుతో గర్వంగా పరుగెత్తడంలో నాతో ఎవరు పోటీ పడలేరు అంది కుందేలు. ఆ మాట విన్న తాబేలు వినీ విననట్టుగా ఉంది. ఇంతలో రెచ్చగొట్టే విధంగా మన మిద్దరం పరుగు పోటీ పెట్టు కుందామా అంది తాబేలుకు కోపమొచ్చి. ఎలాగైనా కుందేలు పొగరును దించాలని అనుకుంది. ఇంతలో తనవాళ్ళను పిలిచి జరిగిన విషయాన్ని చెప్పి ఎలాగైనా కుందేలును ఓడించాలి అంది. ఇంతలో మరో తాబేలు నాకో ఆలోచన వచ్చింది. కుందేలుకు క్యారెట్ అంటే చాలా ఇష్టం కాబట్టి దారి వెంట అక్కడక్కడ క్యారెట్‌లను ఉంచింది, పరుగు పందెం మొదలయింది. కుందేలుకు మార్గం మధ్యమధ్యలో క్యారెట్లు అగుపించాయి. ఇష్టమైన క్యారెట్లు కనిపించగానే పరుగుపందెం మరచిపోయి క్యారెట్లు తినసాగింది. ఈలోగా తాబేలు ఇదే అదనుగా భావించి గమ్యాన్ని చేరుకుంది. పరుగు పందెం గుర్తుకొచ్చిన కుందేలు అనుకున్న గమ్యాన్ని చేరుకునేసరికి అక్కడికి ముందే తాబేలు కనిపించింది. అది చూచి సిగ్గుతో తలవంచుకుంది.

**ఈ కథలో నీతి : గమ్యాన్ని చేరే వరకు పట్టిన పట్టును విడువకూడదు.**

ఏ. శ్రీవిద్య, తరగతి : 10

జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, చింతలగూడ, అదిలాబాద్ జిల్లా.

# ఝాన్సీ లక్ష్మీభాయి

బాల్యం : మహారాష్ట్రలో 'సతారా' ఒక చారిత్రక ప్రదేశం. సతారా జిల్లాలో కృష్ణానది తీరాన 'వయి' అనే గ్రామం ఉంది.

ఒకటవ పీష్వా 'బాజీరావు' మరాఠా రాజ్యాన్ని పాలించేవారు. ఆ పాలకుని సోదరుడు 'చిమ్మాజి అప్ప; చిమ్మాజి అప్ప క్రింద 'మోరోపంత్' అనే వ్యక్తి ఉద్యోగి.

1818లో పీష్వా బాజీరావు నుండి రాజ్యాన్ని స్వాధీనం చేసుకుని భరణం మంజూరు చేశారు.

మోరోపంత్ మహారాష్ట్రకు చెందిన సనాతన ఆచార వ్యవహారాలు గల కుటుంబానికి చెందినవారు. వీరి భార్య భగీరధి బాయి. వీరిరువురు దైవభక్తి కలవారు. వీరికి 1835 నవంబరు 19న ఒక బాలిక జన్మించింది.

'మణికర్ణిక స్నాన ఘట్టం; ఆ బాలికకు 'మణికర్ణిక' అను పేరు పెట్టారు. ఆమెను ముద్దుగా 'మానూ'గా పిలిచేవారు.

తల్లి మరణం : కాన్పూరు జిల్లాలోని 'బితూర్'కు చేరిన కొన్నాళ్ళకు మోరోపంత్ భార్య భగీరధీబాయి మరణించింది. దాంతో ఏడేండ్ల బాలిక సంరక్షణ తండ్రిపై పడింది. బాజీరావు రాజమందిరానికి తండ్రి 'మానూ'ను కూడ వెంట పెట్టుకుని వెళ్ళవలసి వచ్చేది. తన అభిమానాన్ని చూరగొన్న ఆ బాలికను బాజీరావు 'ఛబిలీ' అని ముద్దుగా పిలిచేవారు.

స్నేహాలు - విద్యలు : పీష్వా బాజీరావుకు పురుష సంతానం లేక 'నానా సాహెబ్' అనే బాలుని దత్తత స్వీకరించారు. వారితో కలసి తిరుగు ఆ బాలికకు చదువే కాకుండా, యుద్ధవిద్యలోకూడ పరిచయం కలిగింది. ఆమెకు కత్తిసాము, గుర్రపుస్వారీ అనేక విద్యలు నేర్చుకుంది. ఈత, వ్యాయామం, ఆత్మగౌరవం సొంత వ్యక్తిత్వం మెండుగా గల 'ఛబిలీ'కి నమ్మకం, ధైర్యం పెట్టని ఆభరణాలు. (స్నేహ బృందంలో 'తాంబియా తోపే' అనే బాలురు ఒకడు)

బాల్య వివాహం : ఆమెకు చిన్న వయస్సులోనే గంగాధరరావు అనే ఝాన్సీ రాజ్యం పాలించే రాజుతో వివాహం అయ్యింది. ఆమెకు అప్పుడు ఎనిమిది సంవత్సరాలు. 1842లో ఝాన్సీ పట్టణంలో వినాయకగుడిలో పెండ్లి అయ్యింది.

వైవాహిక జీవితం : గంగాధరరావు, లక్ష్మీభాయిల ఇష్టాయిష్టాలు భిన్నంగా ఉండేవి. తరువాత భర్త అభిప్రాయాలను ఇష్టంగా మార్చుకుంది.

ఝాన్సీ రాజ్యం : గంగాధర్‌రావు రాజ్యాధికారం చేబట్టేనాటికి సర్వస్వతంత్రుడు కాదు.

రాణి ప్రసవం : గంగాధరరావు పరిపాలనలో ఝాన్సీ రాజ్యంలోని ప్రజలు సుఖశాంతులతో విలసిల్లుతున్నారు. కొన్నాళ్ళకు రాణి లక్ష్మీభాయి గర్భం ధరించింది. మగ శిశువును ప్రసవించింది. తర్వాత ఆ బాలుడు చనిపోయాడు. దు:ఖ సాగరంలో మంచ మెక్కాడు గంగాధరరావు.

దత్తత : దాంతో తన బంధువులకు చెందిన ఐదు సంవత్సరాల బాలుడు ఆనందరావును దత్తత తీసుకున్నారు.

వైధవ్యం : కొన్ని నెలల్లోనే 1853 నవంబరు 21న మరణించారు. కాని లక్ష్మీభాయి ధైర్యం కోల్పోకుండా గుండె నిబ్బరం చేసుకుంది. రాజ్యపాలన కొనసాగించింది.

ఆంగ్లేయ యుద్ధాలకు : నానా సాహెబ్ పీష్వా (1821-59) అతను ఆంగ్లేయులకు విరోధి. ఝాన్సీ లక్ష్మీభాయితో చెయ్యి కలిపాడు. తనే కాకుండా అజీముల్లాఖాన్ (1834-59), తాంత్యాతోపే (1814-59) ఝాన్సీ యుద్ధంలో లక్ష్మీభాయికి ఎనలేని సహాయం చేశారు.

సిపాయిలా తిరుగుబాటు : ప్రజలందరూ మే 31 వ తేదీ కోసం శక్తియుక్తులు కూడగట్టుకుని ఉత్సుకతతో ఎదురు చూస్తున్నారు. కాని అంతలోనే ఎవరూ ఊహించని పరిణామం జరిగింది. అనుకున్న తేదీ కంటే ముందే మే 10న మీరట్‌లో సిపాయిల తిరుగుబాటు చేశారు. ఆమె ఆంగ్లేయులతో వీర యుద్ధము చేసింది. అయిన ప్రాణాలను నిలుపుకొని యుద్ధంలో తుపాకీ గుండ్లు, కత్తిపోటులు ఎన్ని తగిలినా అన్నింటి నిలుపుకొని ఆంగ్లేయుల మరణాన్ని చూసి వీర మరణం పొందింది. వీరనారి ఝాన్సీలక్ష్మీభాయి.

**జె. వరలక్ష్మి,** తరగతి : 9
జెడ్.పి.హెచ్.ఎస్., చింతగూడ, అదిలాబాద్ జిల్లా

# రక్తం
## ఐజాక్ ఆసిమోవ్

మన ఒంటికి ఎక్కడయినా గాయం అయితే రక్తం కారుతుంది. మనుషుల్లాగే జంతువులకు కూడ గాయం అయితే రక్తం కారుతుంది. ఇది శరీరంలో రక్తం ఉండటానికి నిదర్శనం. శరీరంలో రక్తం ఎక్కువ లేకపోతే నీరసం వస్తుంది. మరీ ఎక్కువగా లేకపోతే ప్రాణం పోయే అవకాశం కూడా ఉంది. ఆరోగ్యం అనేది అంత తేలికైనది కాదు కాని రక్తం ప్రాముఖ్యతని మనం ఎప్పుడు మరవద్దు. గుండె అందరిలోను ఉంటుంది. అది ఎప్పుడు కొట్టుకుంటు ఉంటుంది. గుండె నిమిషానికి 72 సార్లు కొట్టు కుంటుంది. ఇది లయబద్ధంగా, క్రమబద్ధంగా కొట్టుకుంటుంది. పిల్లలలో గుండె వేగంగా కొట్టుకుంటుంది. పెద్దలలో కొంచెం తక్కువగా కొట్టుకుంటుంది. మనిషి జీవించే కాలం గుండె కొట్టుకుంటుంది. గుండె కొట్టుకోవడం ఆగిపోతే మనిషి మరణిస్తాడు. అంటే బ్రతకడానికి రక్తం ఉంటే సరిపోదు, అది అన్ని భాగాలకు సరఫరా కావాలి అంటే రక్తాన్ని సరఫరా చేసే గుండె అత్యంత అవసరమని తెలుస్తుంది. పరుగెడుతున్నప్పుడు గుండె వేగంగా పనిచేస్తుంది. నిద్రించినప్పుడు గుండె నెమ్మదిస్తుంది. మన పని ఎక్కువ అయితే ఎక్కువగా, తక్కువ అయితే తక్కువగా పనిచేస్తుంది.

ఈజిప్ట్‌లోని అలెగ్జాండ్రియాలో ఒక పెద్ద విజ్ఞాన కేంద్రాన్ని స్థాపించారు. దీనిలో క్రి.పూ. 300-250 సం. మధ్య ప్రాంతంల్లో మృత కళేబరాల పరిచ్ఛేదాలు జరిగేవి. మానవ శరీర నిర్మాణం అధ్యయనం మొదలయ్యింది. దీనికే జీవ నిర్మాణ శాస్త్రం అని పేరు పెట్టారు. గ్రీకు వైద్యుడు గుండెకు కొన్ని గొట్టాలు ఉన్నాయని తెలుసుకున్నాడు. వాటిలో కొన్ని రక్తంతో నింపి ఉన్నాయని తెలిసి, వాటికి సిరలు అని పేరు పెట్టాడు. గుండెకి మరో రకం గొట్టం కూడా ఉన్నదని తెలుసు కున్నాడు. అందులో గాలి ఉందని ఈ గాలి శరీరంలో భాగాలకి సరఫరా చేస్తాయని అనుకున్నాడు. వీటికి ధమనులు అని పేరు పెట్టాడు. చర్మానికి దగ్గరగా ఉన్న ధమనులను తాకితే అక్కడ ఏదో కొట్టుకున్నట్లు అక్కడ ఏదో బుల్లి గుండె ఉన్నట్లు అనిపిస్తుంది. సిరలలాగే ధమనులు కూడా రక్తాన్ని ప్రసారం చేస్తాయని అనుకున్నాడు హీరో ఫైలస్. సంకోచ వ్యాకోచాల వల్లనే ధమనులలో స్పందన పుడుతుంది. సిరలలో రక్తం ప్రశాంతంగా ప్రస్ఫుటమైన స్పందన లేకుండా ప్రవహిస్తుంది. మనిషి మరణించినప్పుడు చివరగా గుండె కొట్టుకున్నప్పుడు కొంత రక్తం ధమనులలోకి పోతుంది. గుండెలో రెండు పంపులు ఉంటాయి. ధమనులు, సిరలు ఉంటాయి. గుండె ధమనుల ద్వారా రక్తాన్ని శరీరంలోకి తోస్తుంది. అలా బయటకు ప్రవహించిన రక్తం సిరల ద్వారా గుండెకు ప్రసరణ చెందుతుంది.

**మార్సెలో మాల్ఫీజి** ఇతడు కంటికి కనబడని అతి చిన్న రక్తనాళాలని సూక్ష్మ దర్శినీలో కనుగొన్నాడు. మాల్ఫీజీ, యాన్‌స్వామర్డామ్ ఎర్ర కణాలని కనుగొన్నారు. రక్తం ఎప్పుడు ఎర్రగా ఉండదు. ఊపిరితిత్తుల నుంచి తిరిగి వచ్చాకనే ఎర్రగా మారుతుంది. రక్తం గాలిని తీసుకుంటుంది. ధమనులలో రక్తం ఎర్రగా ఉంటుంది. సిరలలో నీలంగా ఉంటుంది. 1851లో జర్మన్ రసాయన శాస్త్రవేత్త ఆటో ఫంకె ఎర్ర కణాలలో ఉండే ఒక ప్రొటీన్‌ని వెలికి తీశాడు. ఎర్రకణాలలో ఉండే ప్రొటీన్‌కి హిమోగ్లోబిన్ అని పేరు పెట్టాడు. రక్తంలో హిమోగ్లోబిన్ ఉండడం వల్ల రక్తం ఎర్రగా మారుతుంది. శరీరంలో 20 లక్షల ఎర్రకణాలు విచ్ఛిన్నం అవుతాయి. ఆ 20 లక్షలతో పోలిస్తే ఎర్రకణాల సంఖ్య చాలా తక్కువ. ఎర్ర రక్త కణాలకు తెల్ల కణాలు అని పేరు పెట్టాడు. ఎర్ర కణాలతో పోలిస్తే తెల్ల కణాల సంఖ్య తక్కువ. రక్తంలో గ్లూకోస్‌ని మొట్ట మొదట 1844 లో కార్ల్‌ష్మిట్ జర్మన్ రసాయన శాస్త్రవేత్త కనుకున్నాడు. గాలిలో 80% నైట్రోజన్, 20% ఆక్సిజన్ ఉంటాయి. ప్లాస్మాలో 92% నీరు ఉంటుంది. 8% కరిగిన వివిధ రకాల పదార్థాలు ఉంటాయి. విడిచే గాలిలో 80% నెట్రోజన్, 4% కార్బన్ డై ఆక్సైడ్, 16% ఆక్సిజన్ వుంటాయి. మరి రక్తం మనకి ఎన్ని రకాలుగా ఉపయోగపడుతుంది. అంటే 'రక్తమే జీవం' ఒక విధంగా అది ఇంచుమించు నిజమనే అనుకోవాలి.

**కె. ప్రమోద్ కుమార్,** తరగతి : 7

జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, చింతగూడ గ్రామం, జన్నారం మండలం, అదిలాబాద్ జిల్లా

# నేతాజి (సుభాష్ చంద్రబోస్)

## డాక్టర్ మలయశ్రీ

నేతాజి సుభాష్ చంద్రబోస్ పేరు వినే ఉంటారు. మన తెలంగాణలో ఏదో ఒక గ్రామంలో అతని విగ్రహం కనిపిస్తుంది. ఈయన చిత్ర పటాలు అన్ని చోట్ల కనిపిస్తాయి. కొందరు తెలుగు వారు వారి పిల్లలకు బోసు అని పేరు పెట్టారు? ఎందుకని? ఎందుకంటే ఈయన భారతీయ స్వాతంత్ర్య సమరయోధుడు. భారతీయ జాతీయ కాంగ్రెసు అధ్యక్షుడిగా స్వాతంత్ర్య సమర వీరుల జై జై లందుకున్నారు. దేశంకోసం త జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వీరుడు. ఎన్నో సార్లు జైళ్ళకు వెళ్ళాడు. స్వాతంత్ర్యం కోసం చివరకు స్వదేశం వదిలి వెళ్ళిపోయారు. విదేశాలలో భారత సైన్యాన్ని ఏర్పడేలా చేసి బ్రిటిషు వారు పరిపాలిస్తున్నప్పుడు వారి ప్రాణాలకు సైతం పోరాడి మన దేశ చరిత్రలో గాంధి, నెహ్రూలతో పాటు బోస్ కూడా శాశ్వతంగా నిలచిపోయాడు. మహావీరుడుగానే పేరు పొందాడు.

జననం : సుభాష్ చంద్రబోస్ 1897 జనవరి 23 తేది శనివారం రోజున కటక్‌లో పుట్టాడు. తండ్రి జానకినాథ బోస్, తల్లి ప్రభావతి. తల్లిదండ్రులకు ఈయన 9వ సంతానం. బోస్ తండ్రి వలసకు వెళ్ళి ఒరిస్సా నివాసం ఏర్పరచుకున్నాడు. బోస్ తండ్రి అన్ని భాషల వారిని సమానంగా చూచేవాడు. ఈయన విశాల హృదయం బోసుకు నచ్చింది. తల్లి విదేశీయ సంప్రదాయాలు పాటించే మనిషి పిల్లలకు ఇంగ్లీషు చదువు అవసరమని గుర్తించింది. బోస్ గురువు అతనిని చాలా ప్రోత్సహించేవాళ్ళు. బోస్ బంధువుల ఇంటికి వెళ్ళినప్పుడు అక్కడ వివేకానందుని పుస్తకాలు చూచాడు. వాటిని చూడగానే చదవాలి అనిపించింది. ఒక్క పుస్తకం కూడా వదలకుండా అన్ని పుస్తకాలు చదివాడు. అందులో వివేకానందుని గురువు 'రామకృష్ణ పరమహంస' చాలా గొప్పవాడు, ఇతనిని చూసి ప్రభావితుడు అయ్యాడు వివేకానంద. బోస్‌కు మత మని ఎప్పుడూ లేదు. అందరు మన వాళ్ళే అనుకునే గుణం బోస్‌ది. అప్పుడు బోస్ వయస్సు 15 ఏళ్ళు ఆయనలో ఏదో కదలిక కలిగింది. మాతృభూమి అనే మాట మనసులో నిలిచి పోయింది. దేశభక్తి అనే భావన పెంపొంద సాగింది. క్రమేణా సంఘ సేవ చేయాలని బోస్‌కు తట్టింది. బోస్ జాతీయ సేవకు ఏదో ఒక పని దొరకకపోదు. పెళ్ళి చేసుకోకుండా బ్రహ్మచారిగా ఉండాలనుకున్నాడు. భారతదేశాన్ని బ్రిటిష్ పరిపాలన నుంచి విముక్తి చేసి ఒక స్వతంత్ర్య దేశంలా నిలబెట్టడం సుభాష్ చంద్రబోస్ లక్ష్యం. దాని స్వతంత్ర్యం కోసం పరితపించేవాడు. 'అజాద్ హింధూ ఫౌజ్' అనే సేవదళాన్ని పరాయి దేశంలో ఏర్పాటు చేసాడు. దానిని చాలా అభివృద్ధి పరిచాడు. మనదేశం నుండి యవకులను తీసుకొని వెళ్ళి శిక్షణ ఇప్పించేవాడు. వాళ్ళను సైనికులుగా తయారు చేసి వారికి కావలసిన ఆయుధ సామాగ్రిని ఇచ్చి స్వతంత్ర్య పోరాటం జరుగుతున్న సమయంలో ఈయన ఆ సైనికులతో యుద్ధంచేసి బ్రిటీష్ వారిని ఓడించడానికి ప్రయత్న చేస్తూ 'రణరంగంలో' ప్రాణాలు అర్పించిన మహనీయుడు. మనదేశ చరిత్రలో ఆయన పేరు చిరస్థాయిగా నిలచిపోయింది.

**బి. రమ్య తేజ,** తరగతి : 7

జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, చింతగూడ, జన్నారం మండలం, అదిలాబాద్ జిల్లా.

# కనువిప్పు
## డాక్టర్ జి. నాగేశ్వరరావు

కనువిప్పు అనే కథను డాక్టర్ జి. నాగేశ్వరరావు రచించారు. తాగుడు వలన ఎన్ని అనర్థాలున్నాయో చక్కగా తెలియజేశాడు చిన్న చిన్న వాక్యాలతో తొందరగా అర్థం అయ్యే విధంగా వ్రాశారు. నాకు చాలా బాగా అర్థం అయ్యింది.

కథలోని ముఖ్యాంశం : కొందరు త్రాగటం వలన వారి నైపుణ్యాలను కోల్పోతున్నారు. చెడు అలవాట్లలో తాగుడు ముఖ్యమైంది. వీళ్ళు అలవాటు పడటమే కాకుండా ఇంకొకరికి అలవాటు చేస్తున్నారు. సారా త్రాగటం వలన జీర్ణశక్తి తగ్గుతుంది, కాలేయం చెడిపోతుంది, చక్కెర వ్యాధి ఎక్కువ అవుతుంది. చిన్న వయసులోనే ముసలితనం వస్తుంది, ఇంక రకరకాల జబ్బులు వస్తాయి. ఎన్నో అనర్థాలు ఉంటాయి.

కనువిప్పు అనే కథలో రంగయ్య మంచి నిపుణుడు. కర్రలు బల్లలు తయారు చేసేవాడు. రాములమ్మ రంగయ్యకి ఒక కొడుకు కొమురయ్య. రంగయ్య నారయ్యతో స్నేహం చేయటంవల్ల త్రాగుడుకు అలవాటు పడ్డాడు. ఏ పని చేసేవాడు కాదు. ఆ విషయం రాములమ్మ రంగయ్యకు చెప్పిన పట్టించుకోలేదు. కొమరయ్యకు జబ్బు రావడం వలన చనిపోయాడు. రంగయ్యను కొంత మంది తీసుకువచ్చారు. తన కొడుకు కొమరయ్యను చూసాడు. తనవల్లే తన కొడుకు చనిపోయాడని బాధపడ్డాడు. ఆ ఊరి పెద్దల ముందు త్రాగనని ప్రతిజ్ఞ చేసాడు. ఈ కథ చదవడం వలన త్రాగుడు వల్ల ఎన్ని అనర్థాలు ఉన్నాయో బాగా అర్థమైంది.

**నా అభిప్రాయం : సమాజానికి ఇలాంటి కథల వలన 'కనువిప్పు'ను కలిగించవచ్చు.**

**టి. కీర్థన,** తరగతి : 9

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వన్నెల్ (బి), నిజామాబాద్ జిల్లా

# పంచతంత్రం

అనగనగా ఒక వేటగాడు ఉండేవాడు. వాడు క్రూరుడు. ఒక రోజు తుఫాను వచ్చింది. ఒక పావురాల జంట వుండే చెట్టు క్రింద కూర్చున్నాడు. ఆ పావురాలలో ఒక ఆడ పక్షిని పంజరంలో బంధించాడు. మగ పక్షి ఆడ పక్షి ఇంకా రాలేదని దిగులు పడుతుంది. ఆడ పక్షిని చూసి, (పంజరంలో నుండి ఇలా అంది) నువ్వు దిగులు చెందకు. నేను ఇక్కడ ఉన్నాను. ఇతనిని నువ్వు శిక్షించకు. ఇతను మన అతిథి. శత్రువైనా సరే. అతిథిని గౌరవించాలి. నువ్వు ఇతనిని గౌరవించాలి అని అంది. మగ పావురం వెంటనే అతని దగ్గరికి వెళ్ళి ఇలా అంది మా ఆతిథ్యం స్వీకరించండి, ఎలా? చలి వేస్తుంది, మగ పావురం వెంటనే ఒక మండుతున్న కర్రను తీసుకుని వచ్చి వేటగాడి ముందు వేసింది. అతను ఇలా అన్నాడు, అమ్మయ్యా! ఇప్పుడు చలి కాస్త తగ్గింది, నాకు ఆకలి వేస్తుంది, నా దగ్గర ఏమీ లేదు, ఎలా? అంటూ, నేను మీకు ఏమి ఇవ్వాలి? నన్ను తినండి, అంటూ ఆ మగ పావురం మంటలో పడింది. వేటగాడు ఆశ్చర్యపోయాడు. తాను చేసిన పాపానికి ఆడ పావురాన్ని విడిచిపెట్టాడు. ఆడ పావురం నా భర్తలేని జీవితం నాకు వద్దని ఆడ పావురం కూడా మంటలో దూకింది. వేటగాడు కూడా తను చేసిన పాపాలకు ప్రాయశ్చిత్తంగా మంటలో దూకాడు. ఆ రెండు పావురాలు స్వర్గానికి వెళ్ళాయి.

**నీతి : శత్రువైనా సరే అతిథిని గౌరవించాలి.**

**నేను తెలుసుకున్న విషయం :** మనకు శత్రువైనా సరే **అతను ఎలాంటి వాడైనా అతిథిని గౌరవించాలి.**

**ఎస్. సౌమ్య,** తరగతి : 7

జెడ్.పి.హెచ్.ఎస్., ఉప్పునపల్లి, చెన్నారావుపేట, వరంగల్

# రోబోట్స్, రోబోటిక్స్
## ఎం.ఆర్. చిదంబర

రోబోట్ల ఉపయోగం

వివిధ పరిశ్రమల్లోనూ, అనేక ఇతర రంగాలలోనూ రోబోట్ల ఉపయోగం నానాటికి పెరుగుతుంది. రోబోట్లకున్న మూడు సుగుణాలే దీనికి కారణం. (1) రోబోట్లకి అలుపూ సొలుపూ లేదు (2) ఇచ్చిన కార్యాన్ని సమర్ధవంతంగా ఖచ్చితంగా, నిర్దుష్టంగా చేస్తుంది రోబోట్, (3) ఏ పని నిర్దేశించినా ప్రతి ఘటించదు; ఎదురు చెప్పదు. మానవ కార్మికుడికి ఏదైనా పని ఇస్తే రెండు మూడు గంటల తర్వాత అతడు అలసిపోతాడు. కొంతసేపు సేదతీర్చుకుంటే కాని మళ్ళీ పని చేయలేడు. కాఫీయో, టీ యో తాగాలి. కార్మికుడు తాను చేసేపని సరిగా ఉందా, లేదా అన్నది అంచనాల వల్ల చెప్పగలడేకాని, అతి ఖచ్చితంగా నిర్ణయించలేడు. మానవ కార్మికుడికి ఏదైనా పని పురమాయిస్తే 'ఈ పని నేనే ఎందుకు చేయాలి? ఆ రెండో వాడెందుకు చేయకూడదు? నేను ఈ పనే ఎందుకు చేయాలి మరోపని ఇయ్యండి నాకు' అంటూ అభ్యంతరాలు; నినాదాలు; ప్రతిఘటన; ఆఖరికి స్ట్రైకు. రోబోటు ఇవేమీ చేయదు. ఇచ్చిన పని ఎంత కష్టమైనదైనా ఏ మాత్రమూ అడ్డుచెప్పకుండా చేసుకుపోతుంది. మానవ కార్మికులకి 8 గంటల పని తర్వాత పనిచేస్తే 'ఓవర్ టైమ్' ఇవ్వాలి. శని, ఆదివారాలు సెలవులు; పండుగలకీ, పబ్బాలకీ సెలవులు; ఎర్న్డు లీవూ, కేజువల్ లీవూ, మెడికల్ లీవూ, ప్రసూతి లీవూ, ప్రమాదం జరిగితే కాంపెన్సేషనూ. ఒకటేమిటి లక్ష సదుపాయాలు చేయాలి.

పరిశ్రమల్లో రోబోట్ల ప్రయోగం

రోబోట్‌కి శెలవులు అక్కరలేదు. రోబోటు రోజుకి 24 గంటలూ, సంవత్సరానికి 365 రోజులూ పని చేస్తూనే వుంటుంది. ఒక వస్తువును ఒక చోట నుండి మరొక చోటకు చేర్చే రోబోట్లను 'పిక్ అండ్ ప్లేస్ రోబోట్లు' అంటారు. సరుకులను దించడం, ఎత్తుడు, గోడౌన్లలో పేర్చడం మొదలైన కార్యాలకి ఇవి పనికివస్తాయి. స్పాట్ వెల్డింగ్, గ్లూఇంగు, డ్రిల్లింగు మొ॥ పనులు చేయడానికి ఉపయోగించే రోబోట్లను 'పాయింట్-టు-పాయింట్' రోబోట్లని వాడుతారు.

**ఎన్.దీప,** తరగతి : 10

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తుగుండ్రమ్, చిత్తూరు జిల్లా.

# నల్ల బిలాలు - నల్లబిలాలని కనుక్కోవడం ఎలా?
## ఐజాక్ అసిమోవ్

ఎన్నో కోట్ల సం.ల క్రితం ఒక ఆదిమ విస్ఫోటంలో, బిగ్‌బ్యాంగ్‌లో విశ్వం ఆవిర్భవించినపుడు సరిగ్గా ఇదే జరిగింది అన్నాడు 1971లో స్టీఫెన్ హాకింగ్ అనే బ్రిటిష్ శాస్త్రవేత్త. విశ్వ పదార్ధం అంతా విస్ఫోటం చెందినపుడు అందులో కొంత భాగం ఎంత గట్టిగా నొక్కబడి ఉంటుందంటే ఆ వత్తిడికి చిన్న చిన్న నల్లబిలాలు రూపొంది వుండవచ్చు. వాటిని బుల్లి నల్లబిలాలు అంటారు. నల్లబిలాలు కూడా ద్రవ్యాన్ని కోల్పోవచ్చునని హాకింగ్ నిరూపించాడు. 1500 కోట్ల క్రితం బిగ్‌బ్యాంగ్‌లో ఏర్పడ్డ బుల్లినల్లబిలాలు ఇప్పుడిప్పుడే అదృశ్యమైపోతూ వుండవచ్చు. అవి పుట్టినప్పుడు ఎంత ఉండి ఉంటాయో, అవి పేలినప్పుడు వాటి నుండి ఎలాంటి గామా కిరణాలు ఉత్పన్న మవుతాయో హాకింగ్ విపులంగా లెక్కలు వేశాడు. హాకింగ్ ఊహించినట్టే అలాంటి గామా కిరణాలనే ఖగోళ శాస్త్రవేత్తలు కనుక్కోగలిగితే, బుల్లి నల్లబిలాలు ఒకప్పుడు పుట్టాయనడానికి, ఇప్పటికీ ఉన్నాయనడానికి అది బలమైన సాక్ష్యాధారం అవుతుందని చెప్పాడు.

**ఎన్, దీప** తరగతి : 10

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తూగుండ్రం, చిత్తూరు జిల్లా

# కొయ్య టోపి - కోమలి

అనగనగా ఒక ఊర్లో భర్త పోయిన ఇల్లాలుండేది. ఆమెకు ఒక కూతురు ఉండేది. ఆమె టోపీలు చేసి అమ్మేది. ఆమె చేసే టోపీలు ఎంతో అందంగా ఉండేవి. ఆమె కూతురు ఎదిగే కొద్దీ చాలా అందంగా తయారయ్యింది. ఒక రోజు బాగా జబ్బు చేసింది. అప్పుడు ఆమె కూతుర్ని పిలిచి ఒక కొయ్య టోపి ఇచ్చింది. నీ అందం వల్ల ఎన్నో అపాయాలు వస్తాయి. అందుకని నీవు ఈ టోపీని ఎప్పుడు తీయకూడదు అని చెప్పి మరణించింది. కోమలి ఒక ఇంటి దగ్గర పనికి వెళ్ళింది. ఆమె తెల్లవారి వంగితే రాత్రి వరకు పైకి లేసేది కాదు. అక్కడున్న కుర్రాళ్ళు ఆమెని కొయ్య టోపి కోమలి అని వెక్కిరించేవారు. ఒకరోజు రాజు వారింటికి పిలిచారు. కోమలి అక్కడ బాగా పనిచేసి అలసిపోయింది. ముఖం కడగడానికి సెలయేటి దగ్గర వంగింది. ఆమె ప్రతిబింబం రాజు కొడుకుకి కనిపించింది. అతని పేరు హేమంత్. హేమంత్ వాళ్ళ తండ్రి దగ్గర చెప్పాడు. వారు నీవు ఆ పేదపిల్ల వెంట పడ్డావా. నీ కోసం ఎందరో గొప్ప ఇంటి పిల్లలు ఎదురు చూస్తున్నారు అన్నాడు. హేమంత్ ఆ పిల్లనే పెళ్ళి చేసుకుంటానన్నాడు. రాజు సరేనని కోమలిని పిలిచాడు. రాజు భోజనం ఖర్చైనా పెట్టకుంటావా అన్నాడు. కోమలి ఏడ్చింది. హేమంత్ తండ్రితో నాకు ఒక్కపైసా కూడా వద్దు. కోమలి ఉంటే చాలు అన్నాడు. సరేనని రాజు పెళ్ళి ఏర్పాట్లు చేసాడు. పెళ్ళి కూతురికి జడవేద్దాం అంటే టోపి ఉండడం వల్ల జడ బాగా రాలేదు. కోమలి అలాగే పీటల మీద కూర్చుంది. హేమంత్ తాళి కట్టాడు. ఆ పెళ్ళికి వచ్చిన వారందరూ ఆశ్చర్యపోయారు. అంతో టోపి కిందపడి పగిలింది. ఆ టోపీ నుండి ముత్యాలు రాశులుగా పడ్డాయి. దానిని చూసిన వారు ఆశ్చర్యపోయారు. అంత ధనం ఆ ఊరిలో ఎవరికీ లేదు. ఆ అందం చూసిన హేమంత్ తల్లితండ్రులు మురిసిపోయారు. కోమలి వాళ్ళ అమ్మ ఆశీర్వాదం అనుకుంది. హేమంత్ తల్లిదండ్రులు వారిద్దరినీ ఆశీర్వదించారు.

**సి. కీర్తి,** తరగతి : 6
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శ్రీహరిపురం, చిత్తూరు జిల్లా

# బాతు - బంగారు గుడ్డు

అనగనగా ఒక ఊర్లో ఒకతను బాతును పెంచుకున్నాడు. అంది మహిమ గల బాతు. యజమానిని సంతోష పెడదామని, బాతు రోజూ ఒక బంగారు గుడ్డ పెట్టి యజమానికిచ్చేది.

యజమాని వాటిని అమ్ముకొని ధనవంతుడయినాడు.

ధనవంతుడయ్యే కొద్దీ ఆ మనిషిలో దురాశ పెరిగింది.

అతనికి 'ఈ బాతు రోజూ ఒక గుడ్డే పెడుతుంది. రెండో, మూడో పెడితే బాగుంటుంది గదా' అనిపించింది. 'లేదు అట్ల కాదు. రోజూ ఒక గుడ్డే పెడతాను' అంది బాతు.

దురాశ నిండిన యజమాని దీని కడుపులో చాలా గుడ్లు వున్నాయి. అవన్నీ ఒకేసారి తీసుకొని, అమ్ముకుంటే ఎక్కువ డబ్బులొస్తాయి' అనుకొని, బాతును పట్టుకొని దాని కడుపు కోసాడు. అందులో మరుసటి రోజు పెట్టే ఒక గుడ్డే ఉంది.

'అయ్యో! దురాశపడి బంగారంలాంటి బాతును చంపుకుంటినే' అని యజమాని బాధపడినాడు.

'అందుకే పెద్దలు అన్నారు, దురాశ దు:ఖానికి చేటు' అని.

**సి. దీనా,** తరగతి : 7
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శ్రీహరిపురం, చిత్తూరు జిల్లా

# అల్లూరి సీతారామరాజు
## మలయశ్రీ

జ్యోతి అను నేను 10వ తరగతి చదువుతున్నాను. నేను మా పాఠశాలలోని గ్రంథాలయంలో రోజూ ఒక పుస్తకాన్ని చదువుతున్నాను. నేను చదివిన పుస్తకాలు : గీతా బంధోపాధ్యాయ రచించిన మేరీ క్యూరీ, మలయశ్రీ రచించిన అల్లూరి సీతారామరాజు, శారదా అశోకవర్ధన్ రచించిన కాకి నీతి, శ్రీనివాస చక్రవర్తి రచించిన అంకెల మాంత్రికుడు శ్రీనివాస రామానుజన్ ఇలాంటి ఎన్నో మంచి పుస్తకాలను చదివాను.

నాకు నచ్చిన పుస్తకం అందులోని విషయాలు

పుస్తకం పేరు 'అల్లూరి సీతారామరాజు'. నారాయణమ్మ, వెంకట రామరాజుల ముద్దుబిడ్డ రామరాజు.

1897వ సం.లో ఇతను జన్మించాడు. ఇతనినిన మన్యం దొర అంటారు. ఇతనికి ఆంగ్లేయులన్నా, ఆంగ్ల విద్యన్నా అసహ్యం. అందుకే ఇతను పై చదువులు చదవలేదు.

సీతారామరాజు గాంధీ గారితో కలిసి సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొన్నాడు. ఇతను మన్యం ప్రాంతంలో దేశదాస్య విముక్తి పోరాటంలో భాగంగా ఆయుధ సమరం సాగించాడు.

మన్యం ప్రజలను ఆంగ్లేయులు మరింత హింస పెట్టారు. అది తట్టుకోలేక రామరాజు 1922లో తిరుగుబాటు చేశాడు. కొండదళ సభ్యులంతా ఈ తిరుగుబాటులో పాల్గొన్నారు. అతను ఏ మాత్రం భయపడకుండా ఆంగ్లేయులను ఎదర్కొన్నాడు. 1922, ఆగస్టు 22వ తేదీన చింతపల్లి పోలీస్ స్టేషన్‌పై, 23వ తేదీన కృష్ణదేవిపేట పోలీస్ స్టేషన్‌పై దాడి చేశాడు. అక్కడున్న తుపాకులు, మందుగుండ్లను తీసుకుని వెళ్లాడు. ఈ సంఘటన బ్రిటీష్ వారిని మరింత భయపెట్టింది.

1924, మే 7వ తేదీన మనమంతా చింతించాల్సిన రోజు ఆ రోజున ఆంగ్లేయులు రామరాజును బందించి చంపిన రోజు.

అతను ఆ క్షణంలో కూడా భయపడకుండా గుండె మీద కాల్చమని ఎదురుగా నిలబడ్డాడు. చనిపోయేటప్పుడు కూడా వందేమాతరం అన్న గొప్ప వ్యక్తి.

పుస్తకంలో నాకు నచ్చిన విషయాలు

1. కష్టాలు వచ్చినప్పుడు బాధపడకూడదు. ధైర్యంగా ఎదుర్కోవాలి. 2. ప్రతి ఒక్కరిని గౌరవించాలి. 3. సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలి. 4. మహిళలంతా చదువుకోవాలి. 5. దేశానికి మన వంతు కృషి మనం చేయాలి. మరిన్ని మంచి విషయాలను గ్రంథాలయంలోని పుస్తకాల ద్వారా తెలుసుకోవచ్చు.

ఇలాంటి మంచి పుస్తకాలను మాకిచ్చిన బ్రెడ్ సొసైటీ వారికి మా ధన్యవాదాలు. ఈ గ్రంథాలయం వల్ల నేను అనేక విషయాలు నేర్చుకుని ఆచరిస్తున్నాను. మా పాఠశాలలోని గ్రంథాలయం మాకు చాలా ఉపయోగకరం.

కృతజ్ఞతలు.

**వి. జ్యోతి,** తరగతి : 10
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గూడుపల్లి, చిత్తూరు జిల్లా

# ప్రేమ గొప్పతనం

అనగనగా ఒక ఊరు ఉండేది. ఆ ఊరు పేరు రామాపురం. ఆ ఊరిలో ఒక రైతు ఉండేవాడు. ఆ రైతు పేరు రామయ్య. ఒకరోజు రామయ్య అడవి దారి గుండా పొరుగూరికి పనిమీద వెళ్తున్నాడు. మిట్ట మధ్యాహ్నం అయింది. రామయ్యకు చాలా అలసట వచ్చింది. దారిలో ఒక చింతచెట్టు కనిపించింది. కాసేపు విశ్రాంతి తీసుకుని సాయంత్రం తిరిగి బయలు దేరుదామనుకున్నాడు. చెట్టు కింద పడుకున్నాడు. చింత చెట్టు కింద చల్లటి గాలికి రామయ్యకు బాగా నిద్ర పట్టింది. నిద్రలో ఉండగా ఎవరో మాట్లాడుతున్న అలికిడికి మెలకువ వచ్చి చుట్టూ చూశాడు. రామయ్యకు చెట్టుపైన రెండు దెయ్యాలు కనిపించాయి. రామయ్య పై ప్రాణాలు పైనే పోయాయి. పారిపోదామనుకొని పురుగు లంకించుకున్నాడు. అంతలో ఆ రెండు దయ్యాలు వచ్చి రామయ్యను ఆపాయి. 'రామయ్యా! భయపడకు. మా ఇద్దరికీ ఒక సమస్య వచ్చింది. దానికి నీవే పరిష్కారం చెప్పాలి' అన్నాయి. ఒక దెయ్యం రామయ్యతో 'నా పేరు చందన, దీని పేరు వందన. మేమిద్దరం ఒక విషయంలో గొడవ పడుతున్నాం. నేనేమో మనుషులకి సాయం చేద్దామంటే వందనేమో మనం దయ్యాలం కదా అందర్నీ పీడిద్దాం అంటోంది. ఏది సరైనదో నీవె చెప్పు' అని అన్నది. రామయ్య తాను ఏం చెప్పినా ఇంకో దయ్యానికి కోపం వచ్చి తననేం చేస్తుందో అని భయపడ్డాడు. బాగా ఆలోచించాడు. వందన వైపు తిరిగి చెప్పాడు. 'నిన్ను చూస్తుంటే అచ్చం మా అమ్మను చూస్తున్నట్లుగా ఉంది. మా అమ్మే గుర్తుకొస్తుంది. నీవంటే చాలా ఇష్టం పుడుతోంది. కాబట్టి అమ్మా! నేను నీ మాటే ఒప్పుకుంటాను. మీరిద్దరూ అందర్నీ పీడించండి' అన్నాడు. చందన కూడా ఒప్పుకుంది. అయితే 'వందనా! అన్న మాట ప్రకారం నేను నీ మాట ఒప్పుకుంటున్నాను. మనం అందర్నీ పీడిద్దాం. ముందు రామయ్యనే పీడిద్దాం' అంది చందన. వందనకది నచ్చలేదు. 'మనం రామయ్యను పీడించొద్దు. అసలెవర్నీ పీడించొద్దు. నీవన్నట్లే అందరికీ సాయం చేద్దాం' అంది. చందన సంతోషంగా ఒప్పుకుంది. రామయ్యకు రెండు దెయ్యాలు కడుపునిండా విందు భోజనం పెట్టి, క్షేమంగా అడవి దాటించాయి. రెండు దయ్యాలు రామయ్యకు సంతోషంగా కృతజ్ఞతలు తెలిపాయి.

నీతి : ప్రేమతో రామయ్య వందన మనస్సు గెల్చుకున్నాడు. ప్రేమతో సాధించలేనిది ఏదీ లేదు. ప్రేమవల్ల దయ్యానికైనా ప్రేమ, దయ పుడుతుంది. ప్రేమలేని జీవికి ఈ ప్రపంచంలో ఎవరూ ఏదీ లేదు. ప్రేమకు లొంగనది ప్రపంచంలో ఏదీ లేదు.

**ఎన్. లావణ్య**, తరగతి : 7

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శ్రీహరిపురం, చిత్తూరు జిల్లా

# మీ కోసం విజ్ఞాన శాస్త్రం-1

## రెక్కలే కావు ఈకల కూడా ముఖ్యం

ఒక్క రెక్కేకాదు మొత్తం పక్షి శరీరాన్ని కాపాడేది ఈకలే! చర్మం మీద ఇవి రంగులు రంగులుగా పెరిగి వీటికి ఇవి అందమైన ఆకారాన్ని ఇస్తుంది. పక్షి ఎగిరేటప్పుడు గాలిని తగినంతగా కావలసినంతగా కావలసిన దిశవైపు మళ్లించేందుకు సహకరిస్తాయి. కొన్ని పక్షులకు 2000, కొన్ని పక్షులకు 2500 బలమైన ఈకలుంటాయి. ఇంకా పక్షి పొట్ట మీద ఈకలు పక్షి మలుపు తిరుగుతున్నప్పుడు గాలి వత్తిడిని మళ్లిస్తాయి.

## వర్షం కోసం ప్లాస్టిక్ చెట్లు

ఎడారులుగా మారే ఇసుక నేలలు, బంజరు భూములు, ఎండు నేలలు సారవంతం కావడానికి, చెట్లు పెరగడానికి స్పెయిన్‌లో 'రీసెర్చ్ సెంటర్ ఆఫ్ లామంచా' అనే సంస్థ కొత్త ప్రయోగం చేసింది. అదేమంటే పాలిరెథీన్ పీచు నుంచీ ఒక విధమైన ప్లాస్టిక్‌తో చెట్లు తయారుచేసి ఇసుకనేలలో ముఖ్యంగా వర్షం పడని ప్రాంతంలో నాటుతారు. ఈ చెట్లు భూమి ఉపరితలం పైన తేమను, గాలిలోని వర్షపుజల్లులను వృధాపోనీయకుండా ఆకర్షిస్తాయి. రాత్రి వేళల్లో ఇక పగటి వేళల్లో ఇదంతా ఆవిరయ్యేట్టు చేస్తాయి. ఈ రకం చెట్లు వేల సంఖ్యలో నాటితే వాటి నుంచీ ఆవిరైన తేమ, నీరు వెరసి మబ్బులు ఏర్పడి సహజ వర్షం వస్తుంది. ఆవిధంగా సహజంగా చెట్లు పెరిగి మళ్లీ వాతావరణం సక్రమంగా వుండేందుకు కొంతకాలం తాత్కాలికంగా సాయపడటానికి ఈ ప్లాస్టిక్ చెట్లను రూపొందించారు.

**జి. కుమరేష్,** తరగతి : 10

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తుగుంద్రమ్, చిత్తూరు జిల్లా

# సముద్రపు ఉపరితలంలో జీవం

## డాక్టర్ వి. శ్రీనివాస చక్రవర్తి

భూమి ఉపరితలంలో 70% సముద్రంతో నిండి ఉంది. ఖండాలు కేవలం ఆ సముద్రంలో ఉన్న మహా ద్వీపాలు. సముద్రంలో ఎన్నో రకాల చేపలున్నాయి. ఆలు చిప్పలు, రొయ్యలు, పీతలు మొదలైన ఎన్నో రకాల జీవులుంటాయి. మొదట సముద్రంలో చేపలుంటాయని ఆదిమానవులకు తెలియదు. రాను రాను ఆది మానవులు చాలా విషయాలను కనిపెట్టారు. కొంతమంది ఈతగాళ్ళు ఆలుచిప్పల కోసం సముద్రంలో వెతికేవారు. ఇవి నీళ్ళలో కిందిభాగాన అతుక్కు ఉంటాయి. సముద్రపు ఆహార శృంఖలం ప్లాంకటన్‌ని క్రిల్ తింటుంది. క్రిల్‌ని చేపలు తింటాయి. చేపలని సీల్ చేప వంటి చేపలు, ఇటువంటి జీవులను పెద్ద చేపలైన తిమింగలాలు తింటాయి. నీళ్ళలో కొన్ని ప్రాణులు మొక్కలపై ఆధారపడి ఉంటాయి. మొక్కలు లేకపోతే అవి బతకలేవు. నాశనమవుతుంది. మొక్కలు పూర్తిగా నీళ్ళలో నాశనం కావు. గాలిలోని బొగ్గుపులుసు వాయువుని, నేలలోని నీరు, మరి కొన్ని పోషకాలని తీసుకొని మొక్కలు ఎదుగుతాయి. దీనివల్ల చాలామంది ప్రజలు జీవనోపాధి పొందుతున్నారు.

**పి. భానుచంద్ర,** తరగతి : 10

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తుగుంద్రమ్, చిత్తూరు జిల్లా

# రక్తం

## ఐజాక్ అసిమోవ్

**గుండె** : మన ఒంటికి ఎక్కడయినా గాయం అయితే ర్తం కారుతుంది. జంతువులకి కూడా దెబ్బ తగిలితే రక్తం కారుతుంది. కాబట్టి ఒంట్లో రక్తం ఉందనడానికి ఇది నిదర్శనం.

శరీరంలో రక్తం ఎంతో అవసరం అని తేలికగా తెలుసుకోవచ్చు. ఎందుకంటే రక్తం ఎక్కువగా పోతే నీరసం వస్తుంది. తిరిగి ఆరోగ్యం పుంజుకోవడానికి చాలా కాలం పడుతుంది. రక్తం మరీ ఎక్కువగా పోతే ప్రాణమే పోవచ్చు. శరీరంలో రక్తం స్తబ్దుగా నిశ్చలంగా ఉండదు. కొన్నిసార్లు పెద్ద గాయం అయినప్పుడు రక్తం చివ్వు చివ్వున తన్నుకు రావడం చూస్తుంటాం. అంతేకాక రక్తపు లయ గుండె స్పందనలో సరిపోవడం కూడా గమనించవచ్చు.

అందరిలోను గుండె నిరంతరం కొట్టుకుంటూ ఉంటుంది. ఛాతీ మీద చెయ్యి పెట్టి వింటే గుండె చప్పుడు తెలుసుకోవచ్చు. గుండె చాలా లయబద్ధంగా, క్రమబద్ధంగా నిమిషానికి సుమారు 72 సార్లు కొట్టుకుంటుంది. పెద్దలలో కన్నా పిల్లల్లో గుండె కాస్త ఎక్కువగా కొట్టుకుంటుంది.

నిజానికి శరీరంలో గుండె సజీవమైన, సచేతనమైన అవయవం అని ప్రాచీనులు అనుకునేవారు. భయం వేసినప్పుడు, ఉద్వేగం కలిగినప్పుడు గుండె మరింత బలంగా వేగంగా కొట్టుకుంటుందని మనకి తెలుసు. అంటే మన భావావేశాలకి హృదయ కంపనకి మధ్య సంబంధం ఉన్నట్లేగా! అలాగే పరిగెడుతున్నప్పుడు, పరిశ్రమిస్తున్నప్పుడు గుండె చురుగ్గా పనిచేస్తూ ఉంటుంది.

ఈజిప్ట్‌లోని అలెగ్జాండియాలో ఒక పెద్ద విజ్ఞాన కేంద్రకాన్ని స్థాపించారు. దానిని మ్యూజియం అనేవాళ్ళు. అందులో క్రీ.పూ.300-250 నడిమి ప్రాంతాల్లో మృతకళేబరాల పరిచ్ఛేదాలు జరిగేవి. మానవ శరీర నిర్మాణ అధ్యయనం మొదలయ్యింది. దీనికే 'అనాటమీ' అని పేరు పెట్టారు.

**ఎల్. అశ్విని,** తరగతి : 9

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తుగుంద్రమ్, చిత్తూరు జిల్లా

# మనిషి కథ

ఈ సృష్టిలో మహోన్నత మైనది మానవ జన్మ. అలాగే నవ్వగల ఏకైక ప్రాణి మానవుడే. మనిషి ఎలా జన్మించాడనే విషయంపై నేటికీ సరిగ్గా తెలియడం లేదు. ముఖ్యంగా రామాపిథికస్ వానరాల నుండి మానవుడు పుట్టుంటాడని కొందరు శాస్త్రవేత్తల అంచనా. బట్టలు కూడా ధరించడం తెలియని ఆదిమానవుడు స్వయంగా నిప్పును కనుగొన్నాడు. నీటి ఉపయోగాలను తెలుసుకున్నాడు. మానవ నాగరికతను కాపాడుకుంటూ మానవత్వాన్ని బ్రతికించు కోవలసిన బాధ్యత ప్రతి మనిషిపై ఉంది.

మనిషి ఎప్పుడు జన్మించాడనేది ఎవరూ ఖచ్చితంగా చెప్పలేని ప్రశ్న. ఇది అంతుపట్టని రహస్యం. శాస్త్రజ్ఞుల అంచనా ప్రకారం మనిషి నిత్యావసరాలను తీర్చుకోవడానికి సాధనాలు వాడే ఒక జంతువు. ఆ జంతువు నవ్వుతుంది. ఆలోచిస్తుంది. తనను తాను చూసుకుంటుంది. ఈ క్రమమే జంతువును మనిషిగా మార్చింది. కోట్లాది సం.ల క్రితం ఏర్పడిన ఏకకణ జీవుల వలన బహుకణ జీవులు, వాటి నుండి వానరులు, మానవులు, జంతువులు, చెట్లు ఆవిర్భవించాయనేది పరిశోధకులు చెబుతున్న విషయాలు.

ప్రపంచ మానవ చరిత్రను మూడు విభాగాలుగా అధ్యయనం చేయవచ్చు. మొదటిది పూర్వ చారిత్రక యుగం. దీన్నే ఆదిమ చరిత్ర అంటారు. దీనికి ఆధారాలు లేవు. దీన్నే 'ప్రీ హిస్టరీ' అంటారు. రెండవది మానవ శాస్త్రం. దీన్నే ఆంత్రోపాలజీ అంటారు. మూడవది చారిత్రక యుగం. పూర్వ చారిత్రక యుగం ఇప్పుడు సంధికాలపు చారిత్రక యుగం. దీన్నే హిస్టారిక్ పిరియడ్ అంటారు. ఇది రెండు యుగాల కాలం. మానవత్వాన్ని బ్రతికించు కోవలసిన బాధ్యత ప్రతి మనిషిపై ఉంది.

**జి. వెంకటేశులు,** తరగతి : 8

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శ్రీహరిపురం, చిత్తూరు జిల్లా

# ప్రపంచ ప్రఖ్యాత విజ్ఞాన శాస్త్ర ధృవతార
## పురాణపండ రంగనాథ్

1. ఎడ్వర్డ్ జెన్నర్ : ఎడ్వర్డ్ జెన్నర్ అనే ఆయన మశూచికి వాక్సిన్ కనుగొన్నారు. వాక్సిన్ అనే పదం 'వాకా' అనే లాటిన్ పదం నుండి వచ్చింది.

2. లూయిపాశ్చర్ : లూయి పాశ్చర్ పాశ్చరైజేషన్ కనుగొనడం వలన మనం పాలను నిల్వచేయగలం అలాగే రేబిస్ అనే వ్యాధికి టీకా కనుగొన్నాడు.

3. లియోనార్డొడ్రివిన్సి : డావెన్సి ఇటలీలో ఫ్లారెన్స్‌లో 1452లో జన్మించారు. ఇతడు మోనాలిస చిత్రాన్ని, మిలాన్ నగరం నిర్మించే ప్లాన్ రూపొందించాడు. హెలీకాప్టర్‌కు పూర్వరూపమైన ఎయిర్‌స్క్రూ అనే నమూనా రూపొందిచారు. ఆవిరి యంత్రాన్ని రూపొందించి ఆవిరికి గల చలన శక్తిని ఆనాడే చెప్పాడు. మెషీన్‌గన్‌కు మాతృకమైన 33 బేలన్స్‌గల ప్రత్యేక పరికరాన్ని ఆనాడే అతను తయారు చేసాడు.

4. చార్లెస్ డార్విన్ : అబ్రహం లింకన్ జన్మదినమైన ఫిబ్రవరి 12 డార్విన్ పుట్టినరోజు. డార్విన్ 'జీవపరిణామవాద' సిద్ధాంతాన్ని రుజువు చేసిన ప్రవక్త. అనేక అధ్యయనాలు పరిశీలనలు త్వరత 1859లో డార్విన్ 'ఆక్సిజన్ ఆఫ్ స్టిసీష్' గ్రంథం రచించారు. భూగర్భ విశేషాలు, నాచురల్ హిస్టరీ గురించి పరిశీలనలు చేసి వ్యాసాలు వ్రాసాడు. ఒకే జాతికి, వర్గానికి చెందిన పక్షులలో వేరు వేరు చోట్ల ముక్కలు పొడవుగా పొట్టిగా ఉండే లక్షణం వంటివి ప్రకృతి వతావరణానికి ఉదాహరణగా అతడు చూపాడు.

5. థామస్ ఆల్వాఎడిసన్ : అమెరికాలో మిలాన్ వద్ద 1847 ఫిబ్రవరి 11న ఎడిసన్ జననం. 1877 లో గ్రామఫోను చేసి 1879-80 నాటికి మొట్టమొదటి ఎలక్ట్రిక్ బల్బు రూపొందించాడు. 1889లో ఫ్రాన్స్‌లోని లెగియాన్ ప్రాంత కమాండరుగా గౌరవించబడ్డారు.

6. ఆర్కెమెడీస్ : ఆర్కెమెడీస్ సిసిలీలోని సిరకస్‌లో క్రీస్తు పూర్వం 287లో జన్మించారు. ఆర్కెమెడీస్ భూమి చుట్టుకొలతను తొలిసారిగా అంచనా వేసాడంటారు. అతడు ఆవిష్కరించిన వైజ్ఞానిక సూత్రాలలో ప్లవన సూత్రాలు ముఖ్యమైనవి. ప్లవన సూత్రాలు ఆధారంగానే సాంద్రత, సాపేక్ష సాంద్రత అనే వైజ్ఞానిక అవగాహన కల్గింది. ఆర్కెమెడీస్ 'గుల్ల' ను రూపొందించాడు. దీనిద్వారా నీటిని సులభంగా ప్రసరింపచేయవచ్చును. వృత్త పరిధికి వ్యాసానికి ఉన్న నిష్పత్తిని అంచనా వేసాడు. స్థూప ఘనపరిమాణంలో 2/3వ వంతు భాగానికి దానిలో ఇమిడిన గోళపు ఘనపరిమాణం సరిపోతుందని అతడు అంచనా వేసాడు. 'తులాదండం సాయంతో భూగోళాన్ని కదుపుతానని' అతడు చమత్కరిస్తూ ఉండేవాడు.

**జి.వి.రాధ,** తరగతి : 9

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తుగుండ్రం, చిత్తూరు జిల్లా

# పంచతంత్ర కథలు

## కవి : పడాల రామారావు

## సంపా.: పి. రాజేశ్వరరావు

ఈ కథల పుస్తకాన్ని ఎందుకు చదవాలంటే? ఇందులోని నీతులు చాలా ఉపయోగకరం. ఏ పుస్తకంలో లేని 5 తంత్రాలు ఇందులో వున్నాయి. 50 నీతి కథల మాలిక.

5 తంత్రాలు : 1. మిత్రలాభం, 2.మిత్రబేధం, 3. సంధి విగ్రహం, 4. లబ్ధినాదం, 5. అసంపేక్షకార్యార్ధం

నాకు నచ్చిన తంత్రం : విగ్రహం

ఈ 'విగ్రహం' తంత్రంలో ఎక్కువగా కనిపించే బొమ్మలు :జంతువులు

కథా ప్రయోజనం : చిన్నతనంలోనే మంచి నడవడి, నీతి అలవడేందుకు, లోకజ్ఞానం కలిగేందుకు పిల్లలు తప్పక చదవాలి.

కథ పేరు : కుందేలు - కొండముచ్చు కోతులు

కథ : మూల్యవంతం అనే పర్వతం పక్కన ఒక వనం ఉంది. ఆ వనంలో చెరువులు, చెట్లు వున్నాయి. ఒక్కసారి వేసవికాలం రావడంతో అక్కడి చెరువులు, చెట్లు ఎండిపోయాయి. అక్కడ వున్న కొండముచ్చు కోతులకు ఒకనాడు విపరీతమైన దాహం వేసింది. అవి నీటికోసం దూరంలో వున్న ఎండమావులను చూసి చెరువులని భావించి అక్కడ నీళ్ళు ఉన్నాయోమో అనుకొని వెళ్ళసాగాయి. అవి చాలా దూరం ప్రయాణించాయి. ఆ ఎండకు తట్టుకోలేక వాటి కాళ్ళకు బొబ్బలు వేసాయి. వాటి శరీరాలు మాడిపోయాయి. ఆ ఎండకు అవి నడవలేక ఒక చెట్టు కింద ఉండసాగాయి. ఆ కొండముచ్చు కోతులు దాని బాధలను ఒక దానితో కొటి చెప్పుకున్నాయి. ఆ చెట్టు ప్రక్కనే ఉన్న ఒక పొదలో ఓ కుందేలు నివసిస్తోంది. అది ఆ కోతుల మాటల్ని విని బయటకు వచ్చింది. కుందేలు కోతులతో ఇలా అంది మీ అంత తెలివి తక్కువ వాళ్ళు ఈ లోకంలో ఉండరు, అవి ఎండమావులు, చెరువులు కాదు, ఆ ప్రక్కనే ఒక నది వుంది వెళ్ళి నీరు త్రాగండి అని హితవు చెప్పింది. ఆ మాటలు విని ఏమి మేము తెలివి తక్కువ వాళ్ళమా నువ్వ తెలివైన దానివా అంటూ కోతులకు పెద్దయిన ఒక కోతి కుందేలు ప్రాణాలు తీసింది.

చూశారు! చెడ్డవాళ్ళకు హితవు చెప్పడం మన ప్రాణాలకే ముప్పు.

**ఎమ్. రాజు,** తరగతి : 10

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కర్లగట్ట, చిత్తూరు జిల్లా

# పంచతంత్రం

దురాశ దు:ఖానికి చేటు. ఒక్కొక్కసారి ప్రాణాంతకం కూడా అని హెచ్చరించే కథ ఇది. ఈ కథలో ఒక పెద్దపులి, బ్రహ్మణుని ఎలా మోసగించి చంపిందో చిత్రగ్రీవుడు అనే పావురం తన స్నేహితులకు చెప్పింది.

ఒక అరణ్యం ఉంది. ఆ అరణ్యంలో ఒక పెద్దపులి ఉంది. దానికి మనిషి మాంసం అంటే మహాయిష్టం. ఐతే ఆ ఘోరారణ్యంలో మనుష్యుడు ఎక్కడ నుండి వస్తాడు? అందుకని అది అడవిలోని జంతువుల్ని వేటాడి తినసాగింది. కొన్నాళ్ళు జరిగాయి. అయితే పులి కోరిక తీరలేదు. ఎప్పుడు మనిషి కనపడతాడా చీల్చుకుని తిందామా? అని అది వేచి ఉంది. ఒకనాడు ఆ అడవి మార్గాన వెళ్లే బ్రాహ్మణుడు ఒకడు వచ్చాడు. పులి నోరూరింది. అతడిని ఎలాగయినా చంపితినాలని ఆలోచించింది. దాని దగ్గర బంగారు కడియం ఒకటే ఉంది. ఈ కడియం చూపి బ్రహ్మణుణ్ని దగ్గరకు పిలవాలని పులి ఎత్తు వేసింది. మామూలుగా పిలిస్తే పులి దగ్గరకు ఎవరు వస్తారు. అందుకని అది అక్కడ ఉన్న చెరువులో దిగింది. మునిగిపోతునట్లు నటించి 'రక్షించండి! రక్షించండి' అని అరుపులు విని అక్కడకు వచ్చాడు. అప్పుడు పులి 'ఓ బ్రాహ్మణుడా! నన్ను రక్షించు, నిన్ను నేను ఏమీ చేయను, పైగా ఈ బంగారు కడియం కానుకగా యిస్తాను, నన్ను నమ్ము, నేను క్రూర జంతువునైనప్పటికీ నీకు హాని చేయను అంది. ఆ మాటలు నమ్మి వెర్రి బ్రాహ్మణుడు నీటిలోకి దిగాడు. ఇంకేముంది ఆలస్యం చేయకుండా బ్రాహ్మణున్ని చంపింది. బ్రాహ్మణుడు ఆ బంగారు కడియాన్ని ఆశపడి ప్రాణాన్ని పణంగా పెట్టాడు.

**ఎస్. నజీర్,** తరగతి : 7

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కర్లగట్ట, చిత్తూరు జిల్లా

# అరేబియన్ నైట్స్

నేను అరేబియన్ నైట్స్ అనే కథల పుస్తకం చదివాను. ఈ కథలు ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన అత్యద్భుత మైనవి. నాకు ఈ కథలు చదువుతుంటే మానసిక ఉల్లాసం కలిగింది. ఈ కథలు చదవడం వల్ల నాకు ఎంతో ఆనందం కల్గింది. ఈ కథలు చదువుతున్నంతసేపు మంచి విషయాలు తెలుసుకుంటున్నాము. అన్నంత హాయిని కలిగించింది.

విషయం క్లిష్టమైన వివరణ స్పష్టంగా ఉంది. ఈ కథలలోని పాత్రలు నన్ను ఎంతగానో ఆకర్షించాయి. ఏదో ఒక కొత్త విషయం తెలిసినట్లుగా అనిపించింది. నాలో ఇంకా ఇంకా చదవాలనే ఆసక్తి కలిగించింది. చదివిన తర్వాత నయం ఇన్నాళ్ళకైనా దీన్ని చదవగలిగాను అని అనిపించింది. ఎందుకంటే నా చిన్నప్పుడు ఈ కథల మీద నాకు ఎంతో ఆసక్తి వుండేది. కానీ నేను అనుకునేదాన్ని ఈ కథలు ఎక్కడ దొరుకుతాయి అని కానీ మా పాఠశాల గ్రంథాలయంలో నుంచి ఈ కథలను గురించి తెలుసుకుని ఆ కథలను చదివిన తర్వాత ఇంత అద్భుతమైన కథలు ఇప్పుడా చదివేది అని అనిపించింది.

ఈ కథల పుస్తకాలు మొదట మనకు అందుబాటులో లేవు. కానీ ఇవి నవరసభరితములని చెప్పటలో ఎటువంటి సందేహం లేదు. ఈ కథలు నేను ఇప్పుడు చదవటానికి మా పాఠశాలకు ఇచ్చిన 'బ్రెడ్ సొసైటి' వాళ్ళకు ఎంతో ధన్యవాదాలు, శుభాకాంక్షలు చెప్పుకుంటున్నాను.

**ఎన్. శిల్ప,** తరగతి : 10

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అరికేల, చిత్తూరు జిల్లా

# పసిడి పలుకులు

ఈ పుస్తకంలో నీతి వాక్యాలు చాలా అద్భుతంగా ఉన్నాయి.

కొన్ని నీతివాక్యాలు ఈ పుస్తకం ద్వారా తెలుసుకున్నాను.

సమర్థులైనవారు ఎప్పుడూ నాయకత్వం వహిస్తారు. అందరికీ మార్గదర్శకులౌతారు. మిగతావారు వారిని అనుసరిస్తారు. - సూక్తి

అన్నిటికంటే ముఖ్యమైనది మన మనసు. అది ప్రతి విషయాన్ని సరిగా అర్థం చేసుకొని, సరయిన సూచన లివ్వగలిగితే విజయం అతి సులభం. అందుకే మనస్సును అదుపులో ఉంచుకో. - సర్వేపల్లి రాధాకృష్ణన్

మనం సరైన జ్ఞాన సముపార్జనలో ముందడుగు వేయగలిగిననాడు, ఇతర మతాలతో సంఘర్షణకు దిగాల్సిన అవసరం లేదనే సత్యాన్ని అర్థం చేసుకోగలుగుతాం. - మహాత్మాగాంధీ

**బి. చరిష్మ,** తరగతి : 8

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తవనంపల్లి, చిత్తూరు జిల్లా

# సమయస్ఫూర్తి

ఒకసారి అక్బర్ చక్రవర్తి నిండు కొలువులో బీర్బల్‌ను 'నీకు న్యాయం కావాలా? లేక ఒక బంగారు నాణెం కావాలా? అని అడిగితే రెండింట్లో దేన్ని కోరుకుంటావు? అని ప్రశ్నించాడు.

బంగారు నాణాన్నే కోరుకుంటాను ప్రభూ! అని బదులిచ్చాడు.

బీర్బల్ ఆ సమాధానం విని నిర్ఘాంత పోయాడు. అక్బర్ ఏమిటీ, న్యాయం కన్నా నువ్వు బంగారు నాణానికే ప్రాముఖ్యత నిస్తావా? అని మళ్లీ అడిగాడు అపనమ్మకంగా.

'అవును' అన్నాడు బీర్బల్ గట్టిగా. బీర్బల్ మూర్ఖపు సమాధానం విని, కొలువు కూటమిలోని వాళ్లంతా అవాక్కయ్యారు. వాళ్లలో చాలామంది అక్బర్ దృష్టిలో బీర్బల్‌కున్న విలువను తగ్గించడానికి ఎన్నో ప్రయత్నాలు చేసి విఫలమైన వాళ్లే. కానీ ఇప్పుడు వాళ్లవల్ల కాని పని బీర్బలే చేసి పెట్టాడు. తమకు అనుకోకుండా పట్టిన అదృష్టాన్ని ఓ పట్టాను నమ్మలేకపోయారు వాళ్లు. 'ఇంకెవరైన సరే నీలా సమాధానం చెప్తే నేను ఆశ్చర్యపోయే వాడిని కాను. అలాంటిది నువ్వు ఇలా మాట్లాడటం నేను విశ్వసించలేకపోతున్నాను. నీది ఇంత నీచమైన బుద్ధి అనుకోలేదు' అన్నాడు అక్బర్ అసహ్యించుకుంటూ.

దానికి బీర్బల్ ఎంతో ప్రశాంతంగా 'మహాప్రభూ! ఎవరైనా తమకు దొరకనిదానినే, తమవద్ద లేనిదానినే కోరుకుంటారు. మీ పరిపాలనలో ఈ రాజ్యంలో ప్రతి ఒక్కరికీ న్యాయం దొరుకుతుంది. నాక్కూడా న్యాయం ఎప్పుడూ దొరుకుతుంది. కానీ నావద్ద ధనం అంతగా లేదు కాబట్టి నేను బంగారు నాణాన్నే కోరుకున్నాను' అని జవాబిచ్చాడు.

ఆ సమాధానం అక్బర్ చక్రవర్తికి ఎంతో నచ్చింది. వెంటనే ఆయన ఒక్క నాణానికి బదులు వెయ్యి బంగారు నాణాలు బహూకరించాడు బీర్బల్‌కు.

**ఎమ్. ఉదయ్,** తరగతి : 6

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, యాదమరి, చిత్తూరు జిల్లా

# చాణక్య

చాణుక్యుడు మహా తెలివైనవాడు. రాజనీతి గొప్పగా తెలిసినవాడు. తన తెలివితేటలతో మౌర్య సామ్రాజ్యాన్ని కాపాడగలిగాడు. చంద్రగుప్త ప్రభువు చాణుక్యుని తమ గురువుగా భావించి ఆదరించారు. స్వశక్తిపై పైకి రాదలచుకున్నవారు ఇప్పటికీ చాణక్య నీతి సూత్రాలను చదవ వలసిందే.

'ధర్మార్థ కామ మోక్షాల్లో ఏది గొప్పదని అభిప్రాయం' అడిగాడు సహచరుడు విష్ణుగుప్తుణ్ణి.

వల్లెవాటు సర్దుకుని 'మన గురువుగారైతే ధర్మం గొప్పదంటారు. మీ పితామహుల వారిని అడిగితే మోక్షమే మంచిదని సెలవిస్తారు. యవ్వనంలో ఉన్నవాళ్ళ నడిగితే కామమే ఉత్తమోత్తమం అని ఉపదేశించారు. కానీ, ఈ నాలుగు ధర్మలూ సమానమే అనేవారు ఎందరో ఉన్నా, నేను మాత్రం అంగీకరించను. అర్థమే మిగిలిన ధర్మలన్నింటి కంటే ముఖ్యమైంది, గొప్పది అనేది నా అభిమతం' అని తెగేసినట్టు ఖచ్చితంగా చెప్పి తన పొడవాటి జుట్టును విదిల్చి ముడేసుకున్నాడు విష్ణుగుప్తుడు.

అంటే.. ఈ చతుర్వేది పురుషార్థాలలో అర్థమే శ్రేష్టమంటావు? 'కళ్ళు చిట్లించి ప్రశ్నించాడు సహచరుడు. 'అవును నిస్సంకోచంగా. రూకలేనివాడు పోకకైనా పనికిరాడు. అర్థమే పరమార్థం. మానవజాతి మనుగడకు అదే ముఖ్యమని నా ఉద్దేశం'.

**బి. మణికంఠ**, తరగతి : 8

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, యాదమరి, చిత్తూరు జిల్లా

# బంగారు ఉంగరం

నసీరుద్దీన్‌కి గొప్ప వర్తకుడు తెలుసు. ఆ వర్తకుడు దూరదేశాటన చేస్తూవుంటాడు. ఓసారి అతనలా దూర దేశానికి బయలు దేరే ముందు నసీరుద్దీన్ అతన్ని చూడ్డానికి వెళ్ళాడు. నసీరుద్దీన్ వేలికి ఉన్న ఆ బంగారు వుంగరం ఆ వర్తకుడి కళ్ళ బడింది. అతనికి అసూయ కలిగింది. 'చూడు నసీరుద్దీన్! మనిద్దరం పాత స్నేహితులం కదా! ఇప్పుడు నేను చాలా దూరం వెళ్తున్నాను కదా! తిరిగి వస్తానో, లేక ఎప్పటికి రాగలనో యోమో, అంచేత నీ బంగారు ఉంగరాన్ని నాకివ్వు. దాన్ని చూస్తే నిన్ను చూసినట్టే, నువ్వు నా దగ్గర ఉన్నట్టు ఉంటుంది అన్నాడు.

'ఎంత మాట మిత్రమా! నీ మాటలు నన్ను మనసును కరిగిస్తున్నాయి. నాక్కూడా నువ్వులేని బెంగ ఎక్కువగా ఉంటుంది. నువ్వు లేనప్పుడు నీ గురించే అస్తమానం ఆలోచిస్తూ ఉంటాను. కాని ఈ ఉంగరాన్ని నా చేతికే పెట్టుకుంటాను. ఎందుకంటే దాన్ని చూసినప్పుడల్లా నువ్వు నన్ను ఈ ఉంగరాన్ని అడిగేవనీ, నేను ఇవ్వలేదనీ గుర్తుకు వస్తుంది. కాబట్టి దీన్ని నా దగ్గరే ఉంచుకుంటాను మిత్రమా. ఆ రకంగా నిన్ను చూసినట్టూ, నువ్వు నా ప్రక్కనే ఉన్నట్టు అనిపిస్తుంది' అన్నాడు నసీరుద్దీన్. ఆ వర్తకుడు తన పథకం నసీరుద్దీన్ వద్ద సాగలేదని మనసులోనే బాధపడ్డాడు. నసీరుద్దీన్ తన మిత్రుడు తెలివి తక్కువకు తనలో తానే నవ్వుకున్నాడు. తన మిత్రుడు బయలు దేరి పోయాడు.

నీతి : ఇతరులను మోసం చేయాలనుకుంటే మనం నవ్వులపాలు అవుతాం అని తెలుసుకొన్నాను.

**టి. లవన్‌కుమార్**, తరగతి : 9

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పుతలపట్టు, చిత్తూరు జిల్లా

# లంచం కోరిన మంత్రి

ఒక రాజుకు తన రాజ్యంలోని ఒక మారుమూల ప్రాంతంలో న్యాయస్థానం ఏర్పాటు చెయ్యవలసిన అవసరం కలిగింది. అక్కడ న్యాయాధికారిని నియమించే బాధ్యతను ఆయన తన మంత్రికి అప్పజెప్పాడు. ఏం చెయ్యాలో తేచలేదు మంత్రికి. అంతో ఇంతో ఉన్నవాళ్ళేనని తెలుసుకున్న మంత్రి మొదట బుద్ధిని తన ఏకాంత మందిరంలోకి పిలిపించాడు. ఈ పదవికి అర్హులైన వాళ్ళు చాలా మంది ఉన్నారు. న్యాయాధికారిని ఎంపిక చేసే అధికారం నాకున్నది గనుక ఈ అవకాశాన్ని నువ్వే దక్కించుకోవచ్చు. అందుకు ప్రతిఫలంగా నాకు రెండు వేల వరహాలు అర్పించుకోవాలసి ఉంటుంది' అన్నాడు. బుద్ధి మంత్రివైపు హేళనగా చూసి 'అంటే లంచం ఇచ్చుకోవాల్సిన మాట! క్షమించండి, ఈ పదవి నాకు వద్దు' అని వెళ్ళిపోయాడు. తరువాత మంత్రి బుద్ధితో అన్నట్లే సిద్ధితోనూ అన్నాడు. సిద్ధి వెంటనే వెళ్ళి రెండువేల వరహాలు తెచ్చి మంత్రికి ఇచ్చాడు. అయితే, న్యాయాధికారిగా బుద్ధిని నియమించినట్లు ఆ మరునాడు అధికారపత్రం విడుదల అయింది. సిద్ధి మంత్రిని కలుసుకొని నా దగ్గర లంచం పుచ్చుకుని నాకే అన్యాయం చేస్తారా? అంటూ ఆక్రోశించాడు. న్యాయాన్యాయాలను గురించి మాట్లాడే అర్హత లేదు నీ డబ్బు తీసుకొని వెళ్ళు! అని అన్నాడు మంత్రి.

నీతి : లంచం తీసుకోవడం తప్పు, ఇవ్వడం తప్పు అని తెలుసుకున్నాడు.

**పి. హేమమాధురి,** తరగతి : 7

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పుతలపట్టు, చిత్తూరు జిల్లా

# చెడు బుద్ధి గల కాకి

అవంతీ నగర సమీపంలో ఒక పెద్ద మర్రి చెట్టు ఉంది. దానిపై ఒక కాకి, ఒక హంస నివసిస్తున్నాయి. దుష్ట స్వభావం, చెడు బుద్ధిగల కాకి సంగతి తెలిసి కూడా హంస దానితో స్నేహంగానే ఉంటుంది. ఒకనాడు ఒక వేటగాడు అడవిలో వేట ఏమీ దొరకక తిరిగి ఇంటికి పోతూ... ఆ చెట్టు కింద ఆగాడు. అది వేసవి కాలం, ఎక్కడా గాలి కూడా లేదు. అతనికి శరీరం అంతా చెమటలు పట్టింది.

మంచి బుద్ధి గల హంస అతనికి పైన కొమ్మపై నిలిచి తన రెక్కలతో విసరసాగింది. ఇంతలో చెడు బుద్ధి గల కాకి అది చూసి, హంస చేస్తున్న పరోపకారం చూసి నవ్వసాగింది.

హంస మిత్రమా! వాడు వేటగాడు! వాడు మనల్ని చూడగానే బాణాన్ని గురి పెట్టి వేటాడుతాడు. నువ్వు వాడికి సేవ చేస్తున్నావు. ఎంత పిచ్చి దానివి? అని పరిహసించింది.

అప్పుడు మంచిబుద్ధిగల హంస ఓ కాకి మిత్రమా! ఆ వేటగాడు అలసిపోయి, తనకు వేటాడేందుకు ఏమీ దొరకక, చెమటలు గ్రక్కుతూ ఇక్కడకు సేద తీరడానికి వచ్చాడు. అతనికి గాలి అవసరం అంది. అల్పబుద్ధి గల ఆ కాకి అతనిపై రెట్ట వేసి పైకి ఎగిరిపోయింది. అప్పుడు వేటగాడు పైకి చూసాడు. తన ఒంటిపై రెట్టను చూశాడు. అక్కడ హంస ఉంది. తనపై అదే రెట్ట వేసిందనుకుని ఆ వేటగాడు బాణంతో దానిని కొట్టి చంపాడు. కనుక అల్పులతో, కుటిల బుద్ధితో ఉండే వారి దగ్గర జాగ్రత్తగా వ్యవహరించాలి.

**బి. ద్రాక్షాయణి,** తరగతి : 6

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పుత్తలపట్టు, చిత్తూరు జిల్లా

# ప్రపంచ ప్రఖ్యాత స్వాతంత్ర్య సమరయోధులు - నెల్సన్ మండేలా

**ఇవటూరి దుర్గా మణిమేఖల**

నెల్సన్‌మండేలా పేరుతో విశ్వవ్యాప్తంగా ప్రఖ్యాతి చెందిన శాంతిదూత పూర్తిపేరు నెల్సన్ రోలిహల్‌హలా మండేలా. ఆయన 18 జులై, 1918లో దక్షిణ ఆఫ్రికాలో జన్మించారు. ఆయన దక్షిణ ఆఫ్రికాలో శతాబ్దాల తరబడి వర్ణభేద ఆందోళన చేపట్టిన ఆఫ్రికా నేషనల్ కాంగ్రెస్ 'ఉమ ఖోతోం వే సిజ్‌వే' కి అధ్యక్షునిగా ఉన్నారు. వర్ణభేద విరోధ ఆందోళన కారణంగా ఆయన 27 సం.లు రాబెన్ ద్వీప కారాగారంలో గడిపెను. 1990లో శ్వేత ప్రభుత్వంలో జరిగిన ఒక ఒప్పందం తర్వాత ఆయన నూతన దక్షిణ ఆఫ్రికాను నిర్మించెను. ఐక్యరాజ్యసమితి ఆయన పుట్టిన రోజును 'నెల్సన్ మండేలా అంతర్జాతీయ దినం'గా జరుపుకొనుటకు నిర్ణయించింది. దక్షిణ ఆఫ్రికా ప్రజలు మండేలాను జాతిపితగా భావించిరి. దక్షిణ ఆఫ్రికాలో మండేలాను 'మదీబా' అని పిలుచుకుంటారు. ఆయనను ఇప్పటి వరకు 250 పైగా జాతీయ అంతర్జాతీయ బహుమతులతో సన్మానించుట జరిగింది. 1993వ సం.లో నోబెల్ శాంతి బహుమతి, భారతరత్న పురస్కారం ఆయనకు లభించింది.

2008లో గాంధీ శాంతి పురస్కారం కూడా వారికి లభించినది. ఆయనకు 2000లో ప్రపంచ మెథడిస్ పీస్ అవార్డు లభించింది. ఆయన 23 నవంబర్, 2013న స్వర్గస్తులైరి.

**జి. హేమాద్రి,** తరగతి : 10

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తూగుండ్రం, చిత్తూరు జిల్లా

# మన ప్రధాన మంత్రులు - జవహర్‌లాల్ నెహ్రూ

**పురాణపండ రంగనాథ్**

ప్రసిద్ధ న్యాయవాది, జాతీయవాది, రాజకీయ ప్రముఖుడు అయిన మోతీలాల్ నెహ్రూ, స్వరూపరాణి దంపతులకి 1889 నవంబరు 14వ తేదీన జవహర్‌లాల్ నెహ్రూ జన్మించారు. 1907లో ట్రివిటి కాలేజీలో (కేంబ్రిడ్జి) చేరాడు. 1910లో నాచురల్ సైన్సులో ఆయన డిగ్రీ సంపాదించారు. 1916లో నెహ్రూకి కమలతో వివాహం అయింది. ఆ ఏడాదే ఆయన గాంధీజీని కలిశారు. లక్నో కాంగ్రెస్ మహాసభలో నెహ్రూ - గాంధీల తొలి సమావేశం జరిగింది. 1917లో ఇందిర జన్మించింది. 1923లో ఆయన నెహ్రూని కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా నియమించారు. 1929లో నెహ్రూ కాంగ్రెస్ అధ్యక్షుడయ్యారు. 1930 జనవరి 26వ తేదీన లాహోర్ కాంగ్రెస్ మహాసభలో ఆయన అందరితో బాటు స్వాతంత్ర్య తీర్మానం, ప్రతిజ్ఞ చేశారు. 1942 క్విట్ ఇండియా ఉద్యమం జాతీయోద్యమంలో కొత్త వూపుని తెచ్చింది. నెహ్రూని అరెస్టు చేసి 9 సం.లు జైలులో ఉంచారు. ఇండియా - పాకిస్థాన్‌లుగా దేశాన్ని విభజించి 1947 ఆగస్టు 15వ తేదీన భారతదేశానికి బ్రిటన్ స్వాతంత్ర్యాన్ని యిచ్చింది. నెహ్రూ భారతదేశ తొలి ప్రధాని అయ్యారు. 1948 జనవరి 30న గాంధీజీ దారుణహత్య అనంతర పరిణామాలు నెహ్రూ ప్రధానిగా కీలక సమస్యల్ని ఎదుర్కొన్నారు. మార్షల్ టిటో, నాజర్, పండిట్ నెహ్రూ కృషి ఫలితంగా 1961 సెప్టెంబరులో అలీనోద్యమం అవతరించింది. రాజకీయాలు, రాజనీతి, ప్రపంచశాంతి కృషితోబాటు నెహ్రూ మంచి గ్రంథాలు వ్రాశారు. 1964 మే 27వ తేదీన నెహ్రూ గుండెపోటుతో అంతిమశ్వాస తీసుకున్నారు. నెహ్రూ పుట్టనరోజును 'బాలల దినోత్సవం'గా జరుపుకుంటాం.

**జి. హేమాద్రి,** తరగతి : 10

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తూగుండ్రం, చిత్తూరు జిల్లా

# నల్ల బిలాలు - తెల్ల మరుగుజ్జులు

**ఐజాక్ అసిమోవ్**

1915లో వాల్టర్ సిడ్నీ ఆడమ్స్ (1816-1956) అనే అమెరికన్ ఖగోళ శాస్త్రవేత్త సైరస్ బి వర్ణమాలికను కనుక్కున్నాడు. సైరస్ బి ఉపరితల ఉష్ణోగ్రత 8000 డిగ్రీల సెల్షియస్ దగ్గర ఉంటుందని కనుక్కున్నాడు. మన సూర్యుడి కన్న వేడిగా ఉంటుంది. సూర్యుని ఉష్ణోగ్రత 6000 డిగ్రీలు మాత్రమే. సూర్యుడి అంత తార 'సైరస్ బి' ఉన్న స్థానంలో ఉంటే చక్కగా మెరిసేది. సైరస్ ఎ అంత ప్రకాశం ఉండకపోవచ్చు. కాని తగినంత ప్రకాశం తప్పక ఉంటుంది. సైరస్ బి మన సూర్యునికన్నా వేడిగా ఉంటుంది. కాబట్టి అంత దూరంలో సూర్యుడి కన్నా ఎక్కువగా మెరవాలి. కానీ అలా జరగదు. సూర్యుడు అంత దూరంలో ఎంత ప్రకాశంగా ఉంటాడో సైరస్ బి అందులో 1/400 వంతు ప్రకాశంతో ప్రకాశిస్తోంది. సైరస్ బి అంత వేడిగా, అంత చిన్నగా ఉంది కాబట్టి దానికి తెల్ల మరుగుజ్జు అనే పేరు పెట్టారు.

# నల్ల బిలాలు - పల్సార్‌లు - న్యూట్రాన్ తారలు

**ఐజాక్ అసిమోవ్**

న్యూట్రాన్లు పరమాణువు కన్నా చాలా చిన్నవి. కాబట్టి న్యూట్రాన్ తారలు చాలా చిన్నగా ఉంటాయి. ఉదా. సూర్యుడు ఒక పెద్ద ప్రజల్విత వాయు రాశి. దాని వ్యాసం 13,90,400 కిలోమీటర్లు. అందులోని ఎలక్ట్రాన్లు, ప్రోటాన్లు అన్నీ న్యూట్రాన్లుగా మారిపోతే, ఆ న్యూట్రాన్లన్నీ ఒక దాన్నొకటి తగులుతున్నట్లుగా తార కుంచించుకు పోతే, అలా తయారైన న్యూట్రాన్ తార వ్యాసం పట్టుమని 6 కిలోమీటర్లు కూడా ఉండదు. కాని దాని ద్రవ్యరాశి మాత్రం సూర్యుడి ద్రవ్యరాశి అంతే ఉంటుంది. ఆస్ట్రియాకి చెందిన ఖగోళశాస్త్రవేత్త థామస్ గోల్డ్ (1920-2004) న్యూట్రన్ తార ఉపరితలం మీద కొన్ని బిందువుల నుండి రేడియో తరంగాలు రాగలవని సూచించాడు.

# నల్ల బిలాలు - పలాయన వేగం - అలలు

**ఐజాక్ అసిమోవ్**

ఒక వస్తువు భూమి నుండి దూరం అవుతూ ఉంటే భూమి గురుత్వాకర్షణ దాన్ని వెనక్కు లాగుతూ దాని వేగాన్ని క్షీణింపచేస్తూ, భూమికి తిరిగి వచ్చేలా చేస్తుంది. కానీ ఆ వస్తువు అధిక వేగంతో కదులుతూ ఉంటే, దాని వేగం బాగా తగ్గేలోగా అది భూమి నుండి తగినంత దూరం పోగలుగుతుంది. అప్పుడిక ఆ వస్తువు మీద గురుత్వపు పట్టు బాగా తగ్గిపోతుంది. అలాంటి వస్తువు ఇక ఆగకుండా భూమినుండి శాశ్వతంగా దూరం అవుతుంది, మరి తిరిగిరాదు. అలా భూమి నుండి శాశ్వతంగా దూరం పోడానికి అవసరమైన వేగాన్నే 'పలాయన వేగం' అంటారు. భూమికి పలాయన వేగం సెకనుకి 11 కిలోమీటర్లు. పలాయన వేగం ఎక్కువే, కానీ మరీ అంత ఎక్కువేం కాదు. ఆ వేగంతోనే మనం రాకెట్లను పంపగలుగుతున్నాం.

ఎన్, దీప తరగతి : 10
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తూగుండ్రం, చిత్తూరు జిల్లా

# శక్తి

**ఐజాక్ అసిమోవ్**

శాస్త్రజ్ఞులు ఒక్క సూర్యుడి మీదే కాదు, భూమి మీద వెలిగే మామూలు అగ్నుల మీద కూడా పరిశోధనలు చేశారు. ఇంధనం మండించినపుడు వెలువడిన వేడికి నీరు మరిగి ఆవిరి అవుతుంది. ఆ ఆవిరిలో వ్యాకోచించి బరువైన కడ్డీలను కదుల్చుతూ చక్రాలను తిప్పుతుంది. ఈ పద్ధతిలో అగ్నిని, అందులోని వేడిని ఉపయోగించి యంత్రాలను నడిపించవచ్చు.

అసలు నిజంగా యంత్రాల చేత పనిచేయించేది శక్తి (ఎనర్జీ). ఎనర్జీ అనే పదం 'పని' అనే అర్థంగల గ్రీకు పదం నుండి వచ్చింది.

క్రీ.శ. 1764లో జేమ్స్‌వాట్ (1736-1819) అనే స్కాటిష్ ఇంజనీరు మొట్టమొదట ఆవిరి యంత్రాన్ని (స్టీమ్ ఇంజన్) నిర్మించాడు. దీనిలో మండే ఇంధనం యంత్రాలను పనిచేయిస్తుంది. పని చేయడానికి మనుషుల కండరాలను ఉపయోగించే బదులు యంత్రాల వాడుక మొదలవటంతో ఆధునిక ప్రపంచానికి పునాదులు ఏర్పడ్డాయి.

# కేంద్రక సంయోగం

**ఐజాక్ అసిమోవ్**

అణుధార్మికత ప్రకృతిలో సహజంగానే ఉంది. ఇది కేంద్రకంలో కణాల మార్పువల్ల జరుగుతుంది. అయితే కేంద్రకంలో ఈ రకమైన కణాల మార్పే కాకుండా ఇతర రకాల కణాల మార్పులు కూడా జరుగుతున్నాయి. ఈ వేరే రకాల కణాలను కూడా మనం ఉత్పత్తి చేయగలిగాం. దీనిని మొట్టమొదట క్రీ.శ. 1919లో రూథర్‌ఫర్డ్ సాధించాడు.

అణుధార్మిక పరమాణువులనుంచి వెలువడిన చిన్నకణాలతో నత్రజని వాయువుని ఢీకొట్టించాడు రూథర్‌ఫర్డ్. కొన్ని కణాలు కొన్ని నత్రజని పరమాణువుల కేంద్రకాలను ఢీకొన్నాయి. దీనివల్ల నత్రజని కేంద్రకంలో ఉండే కణాల అమరికలో మార్పు జరిగింది. ఈ మార్పులవల్ల నత్రజని పరామాణువులు ఆక్సిజన్ పరమాణువులుగా మార్పు చెందాయి.

మనుష్యకృత కేంద్రక చర్యను రూథర్‌ఫర్డ్ సాధించాడు. పరమాణువులో కేంద్రానికి బయట ఉన్న ఎలక్ట్రాన్‌లు కాకుండా కేంద్రకంలో ఉంటే కణాల అమరికలో మార్పు తేవడాన్నే కేంద్రక చర్య అంటారు.

# సూర్యుడు

**ఐజాక్ అసిమోవ్**

సూర్యుడి గొప్పదనాన్ని మానవజాతి ఎప్పుడో గుర్తించింది. చలిగా, చీకటిగా సాగే రాత్రి అంతంలో తూరుపులో పైకెగసే సూర్యుడికి స్వాగతం చెప్పడానికి లోకం సిద్ధంగా ఉంటుంది.

మిట్ట మధ్యాహ్న సమయంలో సూర్యుడు ఆకాశంలో కిందికి దిగి ఉంటె అది శీతాకాలం అన్నమాట. చలి గుప్పెటలో ప్రపంచమంతా గడగడ వణుకుతూ వుంటే నానాటికీ మధ్యాహ్న సూర్యుడు నింగి నిచ్చెనను ఎగబాకటం ఓ చక్కని శుభసూచకం. వసంతాగమానికి అది సంకేతం.

సూర్యకాంతి లేకపోతే సృష్టి అంతా చీకటిగా, చల్లగా మిగిలిపోతుందని, జీవన వృద్ధి జరగదని, జీవరాశులు అంతరించి పోతాయని చరిత్రలో చాలాకాలం కిందట మానవజాతి అర్థం చేసుకుంది.

సూర్యుడు మనకు ఎంతో ముఖ్యమైనవాడు. అందుకే మానవజాతి తొలి దశల్లో సూర్యుణ్ణి పూజించాలని సుమారు క్రీ.పూ. 1370లో ఇక్నాహటన్ అనే ఈజిప్టు రాజు చాటించాడు.

**ఎస్. తనూజ,** తరగతి : 8

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తూగుండ్రం, చిత్తూరు జిల్లా

# మంటలలో హిరోషిమా

**జన విజ్ఞాన వేదిక**

ఆ రోజు జపానులోని హిరోషిమా పట్టణంలో ఆకాశం నీలంగా ఉంది. సూర్యుడు ప్రకాశిస్తూ ఉన్నాడు. ప్రజలు బస్సులోనూ, ట్రాయ్ కారుల్లోనూ కూర్చుని పనికి వెళుతున్నారు. హిరోషిమాలోని ఏడు నదులూ మెల్లగా ప్రవహిస్తున్నాయి. సూర్యుని కిరణాలు నీళ్ళపై పడి ప్రకాశిస్తున్నాయి.

జపానులోని టోక్యో, బసాకా, నగాయో వంటి అనేక పెద్ద పట్టణాలపై ఆ పాటికే విమానదాడులు జరిగాయి. ఇప్పటివరకు హిరోషిమాపై ఎటువంటి దాడులు జరుగలేదు. అందుకు హిరోషిమా వాసులు సంతోషంగా వున్నారు. అయితే వాళ్ళంతా విమానదాడుల సమయంలో తమను కాపాడుకోవడానికి చేయగలిగిన ఏర్పాట్లన్నీ చేసుకున్నారు. మంటలు వ్యాపించకుండా ఉండటానిలో పురాతన భవనాలను కూల్చేశారు. రోడ్లను వెడల్పు చేశారు. మంటలను ఆర్పడానికి అనేక ప్రదేశాలలో నీళ్ళు ఏర్పాటుచేశారు. బాంబులు పడుతున్నప్పుడు ప్రజలు దాక్కోటానికి సురక్షితమైన ఏర్పాట్లు చేశారు. ప్రతి ఒక్క పౌరుడు తన వెంట ఎప్పుడూ చిన్న మందుల సంచీ ఉంచుకుంటున్నారు. ఇంటి నుంచి బయటికి వచ్చేటప్పుడు రక్షణకు ప్రత్యేక రకమైన కవచాన్ని, హెల్మెట్‌ను ధరిస్తున్నారు.

**ఎస్. తనూజ,** తరగతి : 8

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తూగుండ్రం, చిత్తూరు జిల్లా

# దాంభికుడు

ఒక పేదవాడు అడవికి పోయి కట్టెలు కొట్టి, వాటిని మోపుకట్టి, వీపున వేసుకుని బస్తీలో అమ్ముకోవటానికి వచ్చాడు. బస్తీ వీధిలో జనం జాస్తిగా ఉన్నారు. పేదవాడి వీపున ఉన్న కట్టెలు బారు జాస్తిగా ఉన్నాయి. అందుచేత వాడు గొంతెత్తి 'తొలగండి, బాబూ! తొలగండి! అని కేకలు పెడుతూ వీధి వెంట నడిచాడు.

వాడి కేక విని జనం తప్పుకుంటూ వచ్చారు. కాని ఒక దాంభికుడు పక్కకు తొలగలేదు. అతని బట్టలు కట్టెలకు పట్టుకుని చిరిగాయి. దాంభికుడికి మండిపోయింది. అతను ఆ పేదవాణ్ణి న్యాయాధికారి వద్దకు లాక్కుపోయి వాడు తన బట్టలు చించాడని ఫిర్యాదు చేశాడు.

న్యాయాధికారి పేదవాణ్ణి ఎన్నో ప్రశ్నలు వేశాడు. కాని పేదవాడు తల వంచుకుని 'బెల్లం కొట్టిన రాయిలాగా ఉండిపోయాడు'. చివరకు న్యాయాధికారి విసిగి, 'ఈ మూగ వెధవను నా దగ్గరకి తెచ్చారేమిటి?' అని దాంభికుణ్ణి అడిగాడు. 'అయ్యో, వీడిప్పుడు దొంగవేషం వేస్తున్నాడు. వీధిలో నడిచేటప్పుడు, తొలగండి, బాబూ తొలగండి, అని వీడు గావుకేకలు పెట్టడం నేను చెవులారా విన్నాను' అన్నాడు దాంభికుడు.

'అలాగా! వాడి కేకలు విని కూడా తొలగకపోవడం మీదే తప్పు. మీ ఫిర్యాదు కొట్టేస్తున్నాను' అన్నాడు న్యాయాధికారి.

నీతి : ఇతరులను మనం మోసం చేయాలనుకుంటే మనమే మోసపోతాము.

ఎప్పటికైనా సత్యమే జయిస్తుంది.

**ఎమ్. శిరీష,** తరగతి : 10

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తుంబపాలెం, చిత్తూరు జిల్లా

# క్రమశిక్షణ

రాము, సోము మంచి ప్రాణ స్నేహితులు. ఒకే బడిలో, ఒకే తరగతి చదివేవారు. వాళ్ళ ఇళ్ళు రెండూ ప్రక్క ప్రక్కనే ఉండేవి. అందువల్ల వాళ్ళిద్దరూ రోజులో ఎక్కువకాలం కలసి గడిపేవాళ్ళు.

రాము తండ్రి కృష్ణమూర్తి బడిపంతులు. పేదవాడైన మంచి క్రమశిక్షణ కలవాడు. తన కుమారుడు రామును కూడా క్రమశిక్షణతో పెంచాలనుకున్నాడు. ఉత్తమ పౌరుడిగా తీర్చిదిద్దాలనుకున్నాడు. అందువల్ల రాముకు స్వేచ్ఛ చాలా తక్కువగా ఉండేది.

సోము తండ్రి నాగభూషణం ఊళ్ళో పేరున్న వ్యాపారి. అక్రమ వ్యాపారాలతో డబ్బు బాగా సంపాదించాడు. అతనికి డబ్బుతోపాటు వ్యసనాలు కూడా వచ్చాయి. కుమారుడు సోముకు అడిగినప్పుడల్లా అడిగినంత డబ్బు ఇచ్చేవాడు. వాడి చదువు గురించిగాని, క్రమశిక్షణ గురించి గాని పట్టించుకునేవాడు కాదు. అందువల్ల సోముకు దండిగా స్వేచ్ఛ ఉండేది. డబ్బును విచ్చలవిడిగా ఖర్చుపెట్టేవాడు.

సోము తండ్రిలాగా తన తండ్రి డబ్బు ఇవ్వకపోగా తనని అన్నివిధాలా కట్టడి చేయడం రాముకు నచ్చేది కాదు. క్రమంగా అతడు తండ్రిమీద ద్వేషం పెంచుకున్నాడు. అయినా చేసేది లేక తండ్రి చెప్పినట్టల్లా చేయసాగాడు.

కొన్నాళ్ళకు కృష్ణమూర్తికి బదిలీ కావడంతో రాము వాళ్ళ కుటుంబం ఆ ఊరి నుంచి వెళ్ళిపోయింది. కాల ప్రవాహంలో ఏళ్ళు గడిచిపోయాయి. రాము బాగా చదువుకున్నాడు. అతని క్రమశిక్షణ అతన్ని ఉన్నత స్థితికి తీసుకువచ్చింది.

సోము తండ్రి నాగభూషణం చెడు వ్యసనాల వల్ల డబ్బంతా హారతి కర్పూరంలా హరించుకపోయింది. ఆ దిగులుతోనే అతను జబ్బునపడి మరణించాడు. దొంగలతో, కూనీకోర్లతో సహవాసం ఏర్పడటం వల్ల సోము పెద్ద నేరస్తుడిగా మారాడు.

ఒకరోజు నేరం చేస్తూ సోము పోలీసులకు పట్టుబడ్డాడు. పాతవి, కొత్తవి అన్నీ కలిసి సోము నేరాలు తడిపి మోపెడయ్యాయి. పోలీసులు అతన్ని అరెస్ట్ చేశారు. కోర్టులో మేజిస్ట్రేట్ ముందు హాజరు పరిచారు. సోము మేజిస్ట్రేట్ కేసి చూశాడు. అతడు తన బాల్యమిత్రుడు రామేనని గుర్తించాడు. అతని క్రమశిక్షణే అతన్ని ఇంత గొప్పవాడిగా చేసిందని గ్రహించాడు. తను ఎన్నుకున్న తప్పుదారి తనను ఒక నేరస్థుడిగా మార్చిందని పశ్చాత్తాప పడ్డాడు.

**టి. యుగేష్,** తరగతి : 9
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, యడమర్రి, చిత్తూరు జిల్లా

# మంచి బడి

**మూలం : డాక్టర్ జాన్ హోల్ట్, అను : టి. నరసింహులు**

పిల్లలకు, పెద్దలకు మధ్య ఆత్మీయ సంబంధాలున్న బడులలో డైన్మార్క్‌లో గల 'న్యూ లిటిల్ స్కూల్' ఒకటి. పెద్దలతో నిర్భయంగా, నిజాయితీగా పిల్లలు వ్యవహరిస్తారు కాబట్టి ఇక్కడ నిజమైన విద్య లభించే అవకాశముంది. ఈ పిల్లలు తమకు నచ్చిన విధంగా ఉంటూ బడిలో స్వేచ్ఛను అనుభవిస్తారు. అధ్యాపకులు వారికి అందుబాటులో ఉంటారు. విద్యార్థులు స్వయంగా ఎంచుకున్న లేదా ఇతరులు చేసిన పనులు చేయమని ఉపాధ్యాయులు భయపెట్టరు, బెదిరించరు, కష్టపెట్టరు. ఇక్కడ చదువుకు సంబంధించి పిల్లలపై ఎటువంటి వత్తిడి వుండదు. ఇతర కొత్తపంథా బడులలో మాదిరి దీనిని ఇలా చేద్దామా లేదా ఇలా చెయ్య వచ్చని నువ్వు అనుకోవటం లేదా వంటివి ఇక్కడ ఏమాత్రం ఉండవు. ఇక్కడ దీనికి సంబంధించి అమెరికాలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అనుకొనే ఒక బడి తన పత్రికలో పిల్లల యాత్రా అనుభవాలను ప్రచురించింది. ఈ బడి ఎలాంటిదో తెలుసుకోవాలంటే దీనిని తప్పక చూడాలి. పిల్లలకోసం పెద్దలు నిర్ణయించిన పనులను వాళ్ళతో ఎలా చేయించాలి అన్న ఆటకి అన్ని బడులు అలవాటు పడిపోయాయి. ఆ పనుల నుండి ఎలా తప్పించుకోవాలా అన్న ఆలోచనలో పిల్లలు ఉంటారు. 'న్యూ లిటిల్ స్కూల్‌లో ఏమేమి జరుగుతాయి? ఏ విధంగా పిల్లలు జీవితాలు మారిపోతాయి? ఏవిధంగా మెరుగుపడతాయి? అలాంటి విషయాలు వివరించటానికి ఒక పెద్ద పుస్తకం కూడా సరిపోదు.

ఒక పరిచయం

ప్రధాన గది దగ్గర ఒక చిన్న వ్యాయామశాల ఉంది. బడికి సంబంధించిన అన్ని సమావేశాలు ఇక్కడే జరుగుతాయి. ప్రధాన గదికి రెండవ వైపు మూత్రశాల ఉంది. ప్రధాన గదికి ఒకవైపు వర్క్‌షాపు ఉంది. మిగిలిన భాగాన్ని 2000 పెట్టెలలో చిన్న చిన్న భాగాలుగా విభజిస్తారు. ఒకవేళ బడి దగ్గర నిధులున్నట్లయితే పిల్లలు, అధ్యాపకులు కలసి సామాను కంటే మిన్నగా ఉపయోగపడే కార్యక్రమాలకు ఖర్చుచేయాలని నిర్ణయించుకుంటారేమో. హాజరు గురించి కూడా మాట్లాడుకుందాం. అన్ని చోట్లలాగే డెన్మార్క్‌లో కూడా చట్టం ప్రకారం పిల్లలు తప్పని సరిగా బడికి వెళ్ళాల్సిందే. ఒక ఆదర్శ విద్యాలయ భవనం ఎప్పటికీ పూర్తి కాకూడదని చాలా సంవత్సరాలకు ముందు ఒక యువ ఆర్కిటెక్ట్‌తో అన్నారు.

ఈ బడి ఎందుకు విజయవంతం అయింది?

చాలా బడులలో పీరియడ్ల మధ్య కొట్టే గంటలు, పాఠ్యక్రమం మొదలైన వాటివల్ల పిల్లల ఆలోచనల్లో అంతరాయం ఏర్పడుతుంది. వీరు ఎన్నో పనులు, రకరకాల వస్తువులు చేయగలరు. అంతేగాక వస్తువులను బాగు చేయగలుగుతారు కూడా. ఏదో ఒకటి చేస్తూ ఉండటం పిల్లలకి ఇష్టంగా ఉంటుంది. రీడర్స్ డైజెస్ట్ వారికి ఇష్టమైన పత్రిక. చాలామంది అధ్యాపకులు సంవత్సరంలో ఒక పుస్తకం మాత్రమే చదువుతారు. 'న్యూ లిటిల్ స్కూల్' పిల్లలు కొంతకాలం తరువాత సాధారణ బడులలో చేరి బాగా వృద్ధిలోకి వచ్చారు. దాని ఎన్నో కారణాలున్నాయి. లోకం గురించి వాళ్ళలో కుతూహలం ఏర్పడుతుంది. దాన్ని గురించి తెలుసుకునే నేర్పు, విశ్వాసం వారిలో ఉంటాయి.

**వి. కుసుమ,** తరగతి : 7

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, దమలచెరువు, చిత్తూరు జిల్లా

## మేకును పెరికిన కోతి

ఒక పట్టణానికి దగ్గరలో ఒక దేవాలయం పాడుపడి కూలిపోతూ ఉంది. దైవభక్తిగల ఒక వైశ్యుడు దానిని చక్క చేయమని అక్కడి వారికి కొంత డబ్బిచ్చాడు. ఆ గుడిని బాగుచేయుటకు చేవ దూలను పలకలుగా కోయుచూ దూలము సరిగా చీలుటకై అక్కడక్కడ మేకులు దిగగొట్టి పొద్దు గూకినందున యిళ్ళకు పోయిరి. దగ్గరలోని చెట్టుపై నుండే కోతులు పనివారు వెళ్ళడంతో కోవలె ప్రాంతం చేరి గుడి పైకి ఎగురుతూ.. పరుగులెడుతూ... ఒక దానితో ఒకటి జగడమాడుతూ, పళ్ళికిలించుతూ, గోళ్ళతో వీపులు గోకుకుంటూ, పళ్ళు తెంపి తింటూ.. నానా రకాల కోతి చేష్టలు చేయసాగాయి. ఒక ముసలి కోతి మేకులు దిగగొట్టి బడియున్న చేవ దూలం వద్దకు రావడం జరిగింది. ఆ దూలం మీద తన తోక దూలపు చీలికలోకి వెళ్ళేలా కూర్చుని మేకును బలంగా ఊడపెరికింది. మేకు ఊడి రావడంతో దూలపు పలకలు దగ్గరైపోయాయి. వాటి తోక అందులో యిరుక్కుపోయాయి. ఆ బాధ తట్టుకోలేక గోలగోలగా అరిచింది. కానీ సాటి కోతులు మాత్రం ఏమిచేయగలవు. క్రమంగా ఆ బాధ ఎక్కువైతూ చివరికి బాధను భరించలేక ఆ ముసలి కోతి అక్కడికక్కడే దుర్మరణం చెందింది. మిగిలిన కోతులు తమ పెద్ద చనిపోయినందున విచారించాయి.

నీతి : మనము అవసరమూ.. నిమిత్తమూ లేని పనులలో తల దూర్చితే ఆ కోతికి పట్టిన గతే మనకూ పడుతుంది.

**పి. విశ్వనాథ్,** తరగతి : 8

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, యడమర్రి, చిత్తూరు జిల్లా

## చెడపకురా చెడేవు

ఒక అడవిలోని కొలనులో చాలా కప్పలు ఉండేవి. ఒకరోజు ఉన్నట్టుండి ఓ భయంకరమైన శబ్దం వాటికి వినిపించింది. కప్పలన్నీ ఆ భయంకరమైన శబ్దాన్ని విని చాలా భయపడ్డాయి. ఏదో ఒక పెద్ద జంతువు తమపైకి గట్టిగా అరుస్తూ వేగంగా మూసుకొస్తున్న చప్పుడే అని అవి అనుకున్నాయి. కొన్ని క్షణాలలో ఒక మదపుటేనుగు ఘీంకరిస్తూ చెట్ల కొమ్మలను విరుచుకుంటూ తిన్నగా ఆ కప్పలున్న వైపుకి వచ్చింది. ఏం జరుగుతుందో తెలుసుకొనేలోగానే అప్పటికే తన కాళ్ళతో కొన్ని కప్పలను చంపేసింది. తప్పించుకున్న కప్పలు ఎలాగైనా ఆ ఏనుగుకు గుణపాఠం నేర్పాలనుకున్నాయి. నా స్నేహితుడైన తేనెటీగకు సహాయం కోరుతానని ఒక కప్ప అంది. ఏదైనా ఉపాయంతో మనం అనుకొన్నది సాధించవచ్చు అని అంటుంది. ఒక కప్ప ఆ మాట వినగానే 'తేనెటీగ' లాంటి అల్పజీవి ఏనుగును ఎదుర్కోడంలో మనకు ఎలాంటి సాయం చేస్తుందని? అన్నాయి. తక్కిన కప్పలు ఏమోతుందో ఇక చూడండి మరి అని ఓ కప్ప నమ్మకంగా ఉంది. తేనెటీగ దగ్గరకు వెళ్ళి, ఏనుగువల్ల తమకు కలిగిన కష్టాన్ని కప్పలన్నీ తేనెటీగకు చెప్పాయి. తేనెటీగ చాలా బాధపడి, తప్పక మీకు సాయం చేస్తానని కప్పలతో చెపుతుంది. కప్ప, తేనెటీగ ఒక ఉపాయాన్ని ఆలోచించాయి. మరుసటి రోజు ఆ రెండూ ఏనుగును వెతుకుతూ బయలుదేరాయి. ఆ రెండు ఏనుగును వెతుకుతుండగా తేనెటీగ ఏనుగును చూసింది. వెంటనే ఏనుగుపైకి దూకి కళ్ళను కుట్టింది. ఏనుగు బాధతో గట్టిగా ఘంకరించింది. అప్పటికే దానికి ఏమీ కనిపించలేదు. కొద్ది సేపటికి ఏనుగుకు దాహం వేసింది. అది నీళ్ళకోసం వెతకడం ప్రారంభించింది. కప్పలు ఆ అవకాశం కోసమే ఎదురుచూస్తూ ఉంది. అవి ఒకచోట నుంచి గట్టిగా 'బెక బెక' అని అరవడం మొదలుపెట్టారు. ఏనుగు తాను నీళ్ళ దగ్గరే ఉన్నా నని శబ్దం వచ్చిని వైపే వెళ్ళింది. అక్కడ నీళ్ళు లేదు, అక్కడ ఒక పెద్ద ఊబి ఉంది. కళ్ళు కనిపించని ఏనుగు వెళ్ళి ఆ ఊబిలో ఇరుక్కుపోయింది. కొద్దిసేపటికి ఆ ఏనుగు మరణించింది. దాంతో ఆ మదపు ఏనుగు బాధ తప్పినందుకు ఆ కప్పలు చాలా సంతోషించాయి.

నా అభిప్రాయం : ఈ కథ నాకు ఎందుకు నచ్చిందంటే ఇతరులకు హాని చేయకూడదు అనే విషయాన్ని తెలుసుకున్నాను.

**టి. గాయత్రి,** తరగతి : 7

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పచికపాలెం, చిత్తూరు జిల్లా

# అత్యాశ - అన్నదానం

పూర్వం కొల్లూరు అనే గ్రామంలో మహేష్ శర్మ అనే మంచి వ్యక్తి ఉండేవాడు. అతడు రోజు భగవంతుని స్మరించిన తర్వాతనే మిగిలిన పనులలో దిగేవాడు. మహేష్శర్మ ఇతరులకు అన్నదానాలు చేసేవాడు. మహేష్ శర్మ వారి ఇంటిప్రక్కనే సాయిశెట్టి అనే వ్యక్తి ఉండేవాడు. అతనికి డబ్బు అంటే ఆశ. మహేష్శర్మ వచ్చిపోయే వారికి అన్నదానాలు చేసేవారు. సాయిశర్మ డబ్బు లాభం వచ్చే పనే చేసేవాడు. ఒకరోజు సాయిశెట్టి, మహేష్ శెట్టిని ఇలా అడుగుతాడు 'మిత్రమా! నీవు అందరికి అన్నదానాలు చేస్తావు, నీ దగ్గర ధనం అయిపోతే నీకు ఎవరు సహాయం చేయరు' అనేవాడు. అది విని మహేష్శర్మ నవ్వేవాడు.

ఒకరోజు ఆ ప్రాంతంలో కరువు కాటకాలు వచ్చాయి. అప్పుడు మహేష్ శర్మకు ఆదాయం తగ్గింది. తన దగ్గర ఉన్న ధాన్యంలో సగం మిగతా వారికి ఇచ్చాడు. రోజురోజుకి అతని దగ్గర ఉన్న ధనం అయిపోయింది. మహేష్ శర్మ, సాయిశెట్టిని సహాయం అడుగుతాడు. అప్పుడు సాయిశెట్టి, మహేష్ శర్మను నేను చెప్పినప్పుడు నీవు వినలేదు కదా! ఇపుడు నేను సహాయం చేయను అన్నాడు. మహేష్శర్మ రాజధానికి వెళ్ళి రాజుని సహాయం అడుగుదామని అనుకుంటాడు. ఆ రాజధానికి మధ్య ఒక అడవి ఉంది. ఆ అడవిలో ఒక సింహం ఉందని అనుకుంటుంటారు. ఆకలితో మాడిపోయేదానికన్నా ఆ సింహం చేతిలో చనిపోయేది మంచిదని అనుకుంటాడు. మహేష్ శర్మ భార్య అటుకులు పెట్టి పంపిస్తుంది.

మహేష్శర్మ వెలుతూ వెలుతూ ఆకిలి వేస్తుంది. అప్పుడు ఎదురుగా ఒక ముసలి వాడు వచ్చి ఆకలి ఆకలి అంటాడు. అప్పుడు అటుకులు ఇచ్చి ఆ ముసలివాడి ఆకలి తీరుస్తాడు. ముసలి వాడికి ఆకలి తీరానని ఆనంద ఉన్న తన ఆకలి తీరలేదు. సరస్సు దగ్గరకు వెళ్ళి నీరు త్రాగి ఆకలి కొంత తగ్గించుకున్నాడు. అప్పుడు సింహం వచ్చి సరైన సమయానికి వచ్చావు అని అన్నది. మహేష్శర్మ నేను నీకు ఆహారం అవుటకు నాకేమి ఇబ్బంది లేదు. కాని నా భార్య పిల్లలకు ఆకలి తీర్చలేనని బాధగా ఉంటుంది అంతే. అతడి నిజాయితిని చూసి అతడికి మూట ఇస్తుంది. ఆ మూటలో బంగారం, ధనం ఉంటుంది. తిరిగి చూస్తూ అది కనబడదు. తిరిగి ఇంటికి వెళ్ళి అందరకు దానాలు చేస్తాడు. సాయిశెట్టి మహేష్శర్మ వారి ఇంటికి వెళ్ళి మిత్రమా నీ సహాయం కావాలి అంటారు. నీకు ఎంత కావాలో చెప్పు అంటారు. అపుడు సాయిశెట్టి ఈ ధనం అంత ఎలా వచ్చింది అని అడుగుతాడు. జరిగినది అంతా చెపుతాడు. తర్వాత సాయిశెట్టి బయలు దేరుతాడు. ముసలి వాడికోసం ఎదురుచూస్తాడు. అప్పుడు కుక్క ఆకలితో ముందు కూర్చున్నది. దాన్ని రాయివేసి తరిమేస్తాడు. తర్వాత ముసలివాడు వస్తాడు. అతడికి ఆకలి తీరుస్తారు. సరస్సు కాడికి వెళ్ళుతాడు. సింహం వస్తుంది. నీవు నన్ను చంపి నీ ఆకలి తీర్చుకో అంటాడు. సింహానికి కోపం వచ్చి గర్జించి మూర్ఖుడా ఆకలితో ఉన్న కుక్కకు పెట్టకుండా తరిమేసావు కాబట్టి నిన్ను చంపాలి. నువ్వు ముసలి ఆయనకి దానం చేసావు కాబట్టి నిన్ను వదిలి పెట్టుతున్నాను అని ఒక దెబ్బకొట్టి మాయమైపోతుంది.

నీతి : దురాశకు పూనుకుంటే ఎవరికి సహాయం చేయకపోతే చివరికి నీగతి అదోగతే అవుతుంది.

**డి. ప్రసాద్,** తరగతి : 9

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పచికపాలెం, చిత్తూరు జిల్లా

## బాల సాహిత్యం - సోమరి సోమయ్య

అనగనగా ఒక ఊర్లో సోమయ్య అనేవాడు ఉండేవాడు. అతడు సోమరిపోతు. అతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉండేవారు. భార్య కూలిచేసి సంపాదించిన డబ్బుతోనే జీవనం గడిపేవాడు.

సోమయ్యకు గారెలంటే చాలా ఇష్టం. ఒకరోజు ఏదోవిధంగా గారెలకు కావలసిన వస్తువులన్ని తీసుకువచ్చి భార్యను గారెను చెయ్యమని అడిగాడు.

ఆమె గారెలు చేసి, పళ్ళెంలో ఒక గారెను మాత్రమే తీసుకుని వచ్చింది. ఆశ్చర్యపోయిన సోమరి సోమయ్య 'ఒక్క గారె తీసుకుని వచ్చావెమీ? అని సోమయ్య అడిగాడు. నేను పిల్లలు తినగా మిగిలినవి తీసుకువచ్చా అని భార్య అంది.

సోమయ్య గారెలన్ని ఎలా తిన్నారు? అని అడగగానే భార్య గారెను తీసుకుని 'ఇదిగో ఇలా తిన్నారు' అంటూ పళ్ళెంలో ఒక గారెను తిన్నది సోమరి సోమయ్య భార్య.

నా అభిప్రాయం : దీన్ని బట్టి నాకు సోమరితనంగా ఉండకూడదని తెలిసింది.

గ్రంథాలయ పుస్తకాలు చదివి నాకు విజ్ఞానం పెరిగింది.

**ఎ. పావనిశ్రీ**, తరగతి : 6

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బండపల్లి, చిత్తూరు జిల్లా

## ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్త 'ఎడిసన్'

**సి.హెచ్.శివజ్యోతి**

నేను చదివిన పుస్తకం ద్వారా నేను ఎన్నో విషయాలు తెలుసుకున్నాను. 'ఎడిసన్' మనకు విద్యుత్తు దీపాన్ని మాత్రం కనిపెట్టినట్టుగా తెలుసు. కానీ సి.హెచ్.శివజ్యోతి వ్రాసిన ఈ పుస్తకం ద్వారా ఎడిసన్ విద్యుత్తు దీపాన్ని మాత్రమే కాక మరెన్నో కనిపెట్టారని తెలుసుకున్నాను. ఫోనోగ్రాఫ్‌ను, చలన చిత్రాన్ని, ఎలక్ట్రిక్ రైలును మరెన్నో ఈనాడు మనం ఉపయోగిస్తున్నాం. వీటిని కూడా ఎడిసన్ కనిపెట్టాడని తెలుసుకున్నాను. ఒక మంచి పుస్తకం ఒక మంచి మిత్రుడంటారు, నాకీ మంచి మిత్రుడిని పొందే అవకాశం వచ్చినందుకు సంతోషిస్తున్నాను.

ఎడిసన్ గారి జీవిత చరిత్రతో నేను ఎంతో స్ఫూర్తి పొందాను. బడిలో చదివినది మూడు నెలలే అయినా ఎంతో జ్ఞానాన్ని సంపాదించుకొని మరొకసారి మనసుంటే మార్గం ఉంటుందని నిరూపించాడు. ఎవరైనా గొప్ప వ్యక్తులుగా ఎదిగారంటే అది తమ కుటుంబ పరిస్థితుల వలనో లేక స్ఫూర్తితోనే అయి ఉంటుంది. కాని థామస్ ఆల్వా ఎడిసన్ కి మాత్రం కుతూహలం, పట్టుదల, సాధన తన ఎదుగుదలకు తోడ్పడ్డాయి. అతి చిన్నవయసులోనే ప్రయోగశాలకు కావల్సిన డబ్బుకోసం రోజంతా కష్టపడి పత్రికలు అమ్మేవాడు. అంతేకాక సంపాదించిన దాంట్లో వాళ్ళ అమ్మకు రోజుకు 1 డాలర్ ఇచ్చేవాడు. తల్లిదండ్రులను డబ్బు ఇవ్వమని పీడించి, తల్లిదండ్రులను అరవడం హక్కుగా భావించే ఈనాటి పిల్లలందరికీ ఎడిసన్ గారి చరిత్ర ఎంతో స్ఫూర్తినిస్తుంది. పిల్లలకు, పెద్దలకు బాగా అర్థమయ్యే తీరులో పుస్తక నిర్మాణాన్ని చేసినందుకు ప్రతి ఒక్క విషయాన్ని విపులంగా వ్రాసినందుకు సి.హెచ్.శివజ్యోతి గారికి నా అభినందనలు.

**జి. ఆకాంక్ష**, తరగతి : 7

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పాలకల, చిత్తూరు జిల్లా

# రోదసి

**రచయిత : ఐజాక్ అసిమోవ్ అను : డాక్టర్ వి. శ్రీనివాస చక్రవర్తి**

**ఎగరడం :** భూమి మీద ఒకచోట నుండి మరొక చోటికి ప్రయాణించడానికి మనుషులు నడుస్తారు, పరుగెత్తుతారు, దూకుతారు, గెంతుతారు, ఈదుతారు, పాకుతారు, దేకుతారు, కాని జంతువులన్నిటి విషయంలో ఇలా జరుగదు. పక్షులు, గబ్బిలాలు, ఈగలు, తూనీగలు, గాలిలో ఎగరగలవు. ఎగరడం గురించి ఓ ప్రసిద్ధమైన కథని 2500 ఏళ్ళ క్రితం గ్రీకులు చెప్పుకునేవారు. డేడలస్ అనే ప్రతిభాశాలి అయిన ఓ శాస్త్రవేత్త ఉండేవాడు. అతడి కొడుకు ఇకరస్ క్రీట్‌ని దరిదాపుల్లోనే ఓ దీవి మీద నిర్బంధించుటకు డేడలస్ వద్ద పడవలేదు. కనుక ద్వీపం నుండి తప్పించుకోడానికి తనకోసం తన కొడుకు కోసం మైనం, పక్షి ఈకలు, చెక్కలు ఉపయోగించి చెక్క రెక్కల పంజరం లాంటిది నిర్మించాడు. అది పైకి ఎగురుతూ 805 కిలోమీటర్ల దూరంలో ఉన్న సిసిలీ నగరం చేరుకున్నాడు. కాని ఇకరస్ అలా ఎగురుతూ పైకిపోతూ సూర్యున్ని చేరి మైనం కరిగి రెక్కలకు అంటించిన ఈకలు రాలి కింద పడిపోయాడు. భూమిని శాశ్వతంగా విడిచి వెళ్ళిపోయాడు.

మామూలుగా జంతువులకి ఉండే కండ బలానికి 22 కిలోలకి మించి బరువున్న జంతువు గాల్లో ఎగరలేదు.

గాడ్విన్ అనే ఇంగ్లీష్ రచయిత 'మాన్ ఇన్ ద మూన్' అనే కథ రాశాడు. గాడ్విన్ తన పుస్తకం రాసిన 150 ఏళ్ళ తరువాత మనిషి నేల విడిచి గాల్లోకి లేవగలిగే విద్య నేర్చాడు. అప్పటికాలంలో వాయువులలో అతి తక్కువ సాంద్రత కలది హైడ్రోజన్. మొట్టమొదటి డిరిజిబిలిన్ ఫెర్డినాండ్ దజెప్పెలిన్ అనే జర్మన్ దేశస్థుడు నిర్మించాడు.

1914-1918 వరకు జరిగిన మొదటి ప్రపంచయుద్ధంలో విమానాలు కూడా పాల్గొన్నాయి. 1933లో అమెరికన్ వైమానికుడు చార్లెస్ లిండ్‌బర్గ్ ఒంటరిగా అట్లాంటిక్ మహాసముద్రం మీద న్యూయార్క్ నుండి పారిస్‌కి చేరాడు. ఆ ప్రయాణం 33 గంటలు పట్టింది.

కొన్ని విమానాలు గంటకి 1600 కి.మీ. కంటే వేగంతో ప్రయాణించి అట్లాంటిక్ సముద్రాన్ని 3 గంటలలో దాటుతున్నాయి.

**శూన్యం :** విమానానికి గాలిలో ఆక్సిజన్ కావాలి. ఆ ఆక్సిజన్ విమానంలో ఉండే ఇంధనంతో కలిపితే విమానంలో ఇంజన్‌ని నడిపించడానికి కావల్సిన శక్తి పుడుతుంది.

ఆకాశంలో గాలి అలా చంద్రమండలం, తారా మండలం వరకు విస్తరించి ఉంటుందని ప్రాచీనులు అనేవారు.

భారోమీటర్‌ను ఎవాంజలిస్తా టారిసెల్లీ అనే ఇటాలియన్ శాస్త్రవేత్త నిర్మించాడు. పాదరసం సాంద్రత గాలి సాంద్రత కన్నా 10,500 రెట్లు ఎక్కువ. మనం పైకి పోతున్న కొద్దీ గాలి సాంద్రత తగ్గుతూ ఉంటుంది. భూమి ఉపరితలంమీద 16 కిలోమీటర్ల వరకు వాతావరణం విస్తరించి ఉంటుంది.

10 కిలోమీటర్ల ఎత్తులో గాలి పలిచన అయ్యి ఊపిరి తీసుకోవడం కూడా కష్టం అవుతుంది. 50 కిలోమీటర్లు ఎత్తుకు పోతే బుడగ తేలదు, విమానం నిలవదు. చంద్రగ్రహణం భూమినుండి 19500 మైళ్ళు దూరంలో ఉంది. గాలిలేని ఖాళీ ప్రాంతాన్ని శూన్యం అంటారు. బంతి భూమిని విడిచిపైకి పోతుంటే వేగాన్ని 'పలాయన వేగం' అంటారు. భూమి మీద పలాయన వేగం సెకనుకి 11.2 కిలోమీటర్లు అంటే గంటకి 40,555 కి.మీ.

1865లో జూల్స్ వెర్న్ అనే ఫ్రెంచ్ కాలానికి విజ్ఞాన రచయిత భూమి నుండి చంద్రుని వద్దకు అనే నవల రాశాడు. వేగం పెరగడాన్ని త్వరణం అంటారు. వేగాన్ని ఎలా పెంచాలి అనేదానికి సమాధానం ఐజాక్ న్యూటన్ నుండి వచ్చింది. ఇతను బ్రిటీష్ శాస్త్రవేత్త.

**రాకెట్లు :** క్రీ.శ. 1687లో రాసిన ఒక పుస్తకంలో న్యూటన్ గురుత్వాకర్షణ ఎలా పనిచేస్తుందో వర్ణించాడు. ఫ్రాన్సిస్ స్కాట్‌కి అనే ఓ అమెరికన్ సైనికుడు ? (తారల అద్దిన జెండా అనే కవిత రాశాడు. ఆ కవితే తదనంతం అమెరికా సంయుక్త రాష్ట్రాలకి జాతీయగీతం అయ్యింది. గీతం మొదటి చరణంలో ఒకచోట రాకెట్ల ఎర్రని కాంతి, గాలిలో బాంబులు విస్ఫోటం, రాకెట్లు గాల్లో కన్నా శూన్యంలో బాగా పని చేస్తాయి సిరానో ద బెర్జెకాన్ ఇతగాడు. (చందమామ) అనే పుస్తకం రాశాడు.

**పి. శివగామి,** తరగతి : 10

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తూగుండ్రం, చిత్తూరు జిల్లా

# చేసి చూద్దాం

**శ్రీధర్ బాబు**

**పచ్చిగుడ్డు - ఉడికిన గుడ్డు :** పచ్చి గుడ్డు, ఉడికించిన గుడ్డు రెండింటినీ తీసుకుందాం. సమతలంగా వున్న బల్లపై వీటిని చేతితో తిప్పితే ఉడికించిన గుడ్డు సులువుగా వేగంగా తిరుగుతుంది. ఆలస్యంగా ఆగుతుంది. పచ్చి గుడ్డయితే కష్టంమీదయితే గాని తిరగదు. తొందరగా ఆగిపోతుంది.

**పి. శివగామి,** తరగతి : 10

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తూగుండ్రం, చిత్తూరు జిల్లా

# దుష్ట బుద్ధి

పూర్వము ఒక గ్రామంలో దుష్టబుద్ధి, సుబుద్ధి అనే యిద్దరు మిత్రులు వుండేవారు. దుష్టబుద్ధి అంటే చెడు ఆలోచన గలవాడు. సుబుద్ధి అంటే మంచి ఆలోచన కలవాడు అని అర్థము. వారి పేర్లకు తగినట్లే వారి నడవడిక వుండేది.

ఒకరోజు ఆ ఇద్దరు మిత్రులు పొరుగూరికి వెళ్ళడానికి సిద్ధమయ్యారు. ఇద్దరు వెళ్తుంటే వారికి దారిలో ఒక బంగారు నాణెలు వున్న బిందె కనిపించింది. ఇద్దరు దానితో (బిందె) ఇంటికి బయలుదేరారు. ఇద్దరు మిత్రులు వారి ఊరి చెరువు గట్టు దగ్గర ఉన్న పెద్ద చెట్టుకింద గొయ్యి తొవ్వి పాతిపెట్టి వెళ్ళారు. దుష్టబుద్ధి 'మనం ఈ బిందెను వీలైనప్పుడు రాత్రిపూట వచ్చి ఇద్దరం చెరోసగం ఎత్తుకుందాం!' అని అన్నాడు. అందుకు సుబుద్ధి సరే అన్నాడు. ఇద్దరు తమ తమ ఇంటికి వెళ్ళారు. దుష్టబుద్ధికి ఆశ పెరిగింది. ఆ సంపదను తానే ఎత్తుకోవలను కున్నాడు.

దుష్టబుద్ధి తన తండ్రితో జరిగినదంతా చెప్పాడు. తన తండ్రి ఉపాయంతో ఆ సంపదను దుష్టబుద్ధి ఎత్తుకున్నాడు. కాని సుబుద్ధికి ఈ విషయం తెలియదు. సుబుద్ధుడు దుష్టబుద్ధి యొక్క ఇంటికి వెళ్ళి 'మిత్రమా రా మనం దాచిన డబ్బును ఎత్తుకుందాం!' అని అన్నాడు. ఇద్దరు ఆ చోటు దగ్గరకు వెళ్ళి త్రవ్వి చూసారు. కాని అక్కడ డబ్బు లేదు.

దుష్టబుద్ధి సుబుద్ధున్ని చూసి 'మిత్రదోహి నాకు తెలియకుండా నువ్వే డబ్బును ఎత్తుకున్నావు. అందుకే ఇప్పుడు నా దగ్గర నాటకం ఆడుతున్నావు, అని దుష్టబుద్ధి సుబుద్ధుని నిందించాడు. దుష్టబుద్ధి రాజుకు ఫిర్యాదు చేసాడు. అందుకు రాజు సుబుద్ధి దొంగిలించాడని సాక్ష్యం ఏమిటి అని అడిగాడు. అందుకు దుష్టబుద్ధి చెట్టే సాక్ష్యం అని చెప్పాడు. రేపు చర్చిస్తానని రాజు వెళ్ళిపోయాడు. దుష్టబుద్ధి జరిగినదంతా తన తండ్రితో చెప్పాడు. తండ్రిని ఆ చెట్టు తొర్రలో దాక్కొమని 'నేను సుబుద్ధి డబ్బు ఎత్తడం చూశానని' చెప్పమని చెప్పాడు దుష్టబుద్ధి. సరే అన్నాడు తన తండ్రి.

మరుసటి రోజు రాజు, భటులు, ఇద్దరు మిత్రులు ఆ చెట్టు దగ్గరికి చేరుకున్నారు. దుష్టబుద్ధి తండ్రి ముందే ఆ చెట్టు తొర్రలో దాక్కుని వున్నాడు. దుష్టబుద్ధి అడిగినందుకు 'అవును నేను సుబుద్ధి డబ్బు ఎత్తుకోవడం చూసాను అని అన్నాడు తండ్రి.

రాజు గారు తన భటులతో ఆ తొర్రలో గడ్డి పెట్టమని దానికి మంట పెట్టించమన్నాడు. భటులు మంట పెట్టారు. అందులో వున్న తండ్రి (దష్టబుద్ధి) పొగకు తట్టుకోలేక పోయాడు. గబగబ మంటు బయటకు దూకాడు. రాజు ఆ దుష్టబుద్ధి, అతని తండ్రిని శిక్షించాడు. సుబుద్ధికి డబ్బును తీసి ఇచ్చాడు. మంచి వున్న దగ్గర మాత్రమే న్యాయం వుంటుంది.

నీతి : పరులకు హాని చేయాలని గోయితీస్తే ఆ గోతిలో మనమే పడతాము. దూరదృష్టి లేకుండా ఎత్తులు వేస్తే అవి మనల్నే చిత్తుచేస్తాయి.

**ఎమ్.రీషిత,** తరగతి : 9

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శ్రీహరిపురం, చిత్తూరు జిల్లా

# నవీన వ్యాసములు

నేను నవీన వ్యాసములు అనే కథ చదివాను. అందులో వైద్యరంగం, వైజ్ఞానిక రంగం, విద్యారంగం, మానవుడు - అలవాట్లు, దేశ సమస్యలు, ప్రజా సౌకర్యాలు, రైతు సమస్యలు, ప్రచార సాధనాలు, పౌరులు - బాధ్యతలు, ప్రభుత్వాంగములు, అంతర్జాతీయరంగం అనే వీటిని గురించి చదివాను. నేను ఈ కథల పుస్తకం చదవడం ద్వారా అనేక విషయాలు తెలుసుకుని మా కుటుంబం వారికి, ప్రక్క ఇంటివారికి కూడా చెప్పాను. వాళ్ళు కూడా ఇవన్నీ తెలుసుకున్నామని సంతోషంగా ఉన్నారు. నన్ను కూడా వాళ్ళు మెచ్చుకున్నారు. ఈ కథ ద్వారా నేను అన్ని చట్టాల గురించి, ఇంక అనేక విషయాలు తెలుసుకున్నాను.

**బి. మోహన కుమారి,** తరగతి : 8

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జి.డి.నెల్లూరు, చిత్తూరు జిల్లా

# విద్య

దర్మపురంలో మహేశ్వరుడు, పరమేశ్వరుడు అనే ఇద్దరు అన్నదమ్ములు ఉండేవారు. వారికి నా అన్న వారెవరూ లేరు. వారు పెద్దగా చదువుకోలేదు. పనికోసం దర్మపురం వదలి ప్రయాణమయ్యారు. నడిచి వెళుతున్న వారికి దారి పక్కన పడివున్న వృద్ధుడు కనిపించాడు. ఆ వృద్ధుడు వడదెబ్బకు స్పృహ తప్పి పడిపోయాడని గుర్తించారు. వెంటనే వారు తెచ్చుకున్న నీళ్లు ముఖం మీద చల్లారు, నీళ్ళు తాగించారు. సపర్యలు చేశారు. కొంత సేపటికి వృద్ధుడు లేచి కూర్చున్నాడు.

'ఏ ఊరు స్వామీ మీది?' అని అడిగాడు పరమేశ్వరుడు.

'నాది నలందాపురం. నా పేరు సచ్చిదానంద స్వామి. రాత్రి కనిగిరిలో పురాణం చెప్పడానికి పోయాను. తిరిగి వస్తూ దారిలో ఎండ తీవ్రతకు పడిపోయాను అని చెప్పాడు.

మహేశ్వరుడు, పరమేశ్వరుడు తమను పరిచయం చేసుకున్నారు. ఆయన వారిలో 'నాకు భార్యా బిడ్డలు లేరు వయసు పైబడింది. నా వద్ద ఒక వజ్రం వుంది దానితో నాకు అవసరం లేదు. మీకిస్తాను నాకు తెలిసిన అన్ని విద్యలూ నేర్పిస్తాను. నా వద్ద వుండి నేర్చుకోండి' అన్నాడు.

11 సంవత్సరాలు మీ వద్ద వుండి విద్య నేర్చుకునే సహనం మాలో లేదు. విద్య మీద ఇష్టం లేదు. ఆ వజ్రాన్ని ఇస్తే సుఖంగా బతకతాం' అన్నాడు మహేశ్వరుడు.

'మీ వద్దనే వుండి విద్య నేర్చుకుంటాను. నాకు జ్ఞానాన్ని ప్రసాదించండి' అన్నాడు పరమేశ్వరుడు. 'సచ్చిదానందల వారు మహేశ్వరుడికి వజ్రం యిచ్చి పంపారు. పరమేశ్వరుడు సచ్చిదానందుల వారి వద్ద వుండి సపర్యలు చేస్తూ ఆయనకు తెలిసిన విద్యలు నేర్చుకోసాగాడు.

కొంత కాలం గడిచింది. పరమేశ్వరుడు అన్ని విద్యలూ నేర్చుకున్నాడు. ఒకనాడు సచ్చిదానందల వారు మరణించారు.

తర్వాత పరమేశ్వరుడు తన ప్రతిభతో చుట్టుప్రక్కల సర్వ విద్యా ప్రవీణుడిగా పేరు సంపాదించాడు. చాలామంది శిష్యులు విద్యాభ్యాసం కోసం వచ్చేవారు. ఎక్కడ ఏ ఉత్సవం జరిగినా కథ చెప్పడానికి పరమేశ్వరుడిని పిలిచేవారు.

ఒకసారి తన అన్న కనిపిస్తే పలకరించాడు పరమేశ్వరుడు. మహేశ్వరుడు తమ్మునితో 'నేను వజ్రాన్ని అమ్మి కొంత డబ్బుతో ఉంగరాలు, గొలుసు చేయించుకున్నాను. మిగిలిన డబ్బుతో వ్యాపారం చేశాను. ఒకసారి పట్నానికి వెలుతున్న నన్ను దొంగలు అడ్డగించి ఉంగరాలు, గొలుసు, డబ్బు దోచుకున్నారు. మిగిలిన డబ్బుతో ఎలాగో వ్యాపారం చేస్తుండేవాడిని నాకు విద్య రాకపోవటం వలన సరైన లోకజ్ఞానం లేక వ్యాపారంలో నష్టమొచ్చింది.

విద్య విలువేంటో గ్రహించాను. నీవు నేర్చుకున్న విద్యలో పేరు, ప్రతిష్టలు, డబ్బు సంపాదిస్తున్నావు. విద్యా ధనాన్ని మించిన ధనం లేదని గుర్తించలేక మూర్ఖంగా వజ్రం తీసుకున్నాను. నాకూ విద్యను నేర్పించు అన్నాడు.

అలాగే అన్నాడు పరమేశ్వరుడు. విద్యా ధనాన్ని సంపాదించటానికి తమ్ముని దగ్గర వుండిపోయాడు మహేశ్వరుడు.

**జి. ప్రకాష్,** తరగతి : 9

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శ్రీహరిపురం, చిత్తూరు జిల్లా

# రాజా రామ్మోహనరాయ్

## ఇ.యస్.నారాయణ

ఆర్. మానస అను నేను 10వ తరగతి చదువుతున్నాను. నేను ప్రతిరోజూ గ్రంథాలయానికి వెళ్ళి పుస్తకాలు చదువుతుంటాను. నేను మొత్తం 9 పుస్తకాలు చదివాను. నాకు పుస్తకాలు చదవడమంటే చాలా ఇష్టం. వీలు దొరికినప్పుడు గ్రంథాలయానికి వెళ్ళి పుస్తకాలు చదువుతుంటాను. నేను చదివిన పుస్తకాలు 1. అంటార్కిటికా - శ్రీనివాస చక్రవర్తి, 2. పిట్టగూడు - పుష్పాల కృష్ణమూర్తి, 3. ట్రిక్స్ - అవసరాల రామకృష్ణరావు, 4. రాజా రామ్మోహన్ రాయ్ - ఇ.ఎస్.నారాయణ మొ॥ పుస్తకాలు చదివాను.

వాటిలో నాకు ఇష్టమైనది రాజా రామ్మోహన్ రాయ్ అనే పుస్తకం. రామ్మోహన్‌రాయ్ మంచి వ్యక్తిత్వం కలవాడు. ఇతడు 1774లో జన్మించాడు. తల్లి తారిణీదేవి. తండ్రి రమాకాంత్‌రాయ్. ఈయన ప్రారంభవిద్య రాధానగర్‌లో జరిగింది. చదువుకొనే రోజులలోనే ఇతనికి మతం పట్ల జిజ్ఞాస కలిగింది. వీరికి హిందువులు, ముస్లింలు నమ్మే మతాల పట్ల సందేహం కలిగింది. క్రీ.శ.1804లో ఏకేశ్వర వాదాన్ని దృష్టిలో ఉంచుకుని 'తుహపాత్-ఎ-ముజాహిదీన్' పేరుతో ఒక గ్రంథం రాశారు.

ఒక టిబెట్ స్త్రీ ఇచ్చిన ప్రేరణతోనే రామ్మోహన్ స్త్రీల కోసం ఎంతో పాటుపడ్డారు. రామ్మోహన్‌రాయ్ మంచి ఆరోగ్యవంతుడు. వీరు రోజూ 18 గంటలపాటు బాగా కష్టపడి పనిచేసేవారు. వీరు భోజన ప్రియులు. అదే నేటి సమాజంలో మంచి ఆహారం తీసుకోకుండా అనారోగ్యంతో ఆసుపత్రి పాలవుతున్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు సమతుల ఆహారం తీసుకోవాలి. వీరికి సంగీతం, నృత్యం పై మక్కువ ఎక్కువ. రామ్మోహన్‌రాయ్ కూడా ముందు కాలంలో లాగా పండితుని పాఠశాలలోనే ప్రారంభమైంది. వారు శ్రద్ధగా చదువుకునే విద్యార్థి. వీరు 16 సం.రాల వయసులోనే 'దేవుడు ఒక్కడే - అతడే బ్రహ్మ' అని చెప్పారు. అదే ప్రస్తుతం ఎవరైనా నీవు చేసేది తప్పును సర్దిద్దు కోవాలి 'గురువు వద్దకు వెళ్ళి హిందూ-ముస్లింలు ఏకమైపోతారు' అలాంటి వారు బాగా నమ్మేవారు.

రామ్మోహన్‌రాయ్ చేసిన పనులు : రామ్మోహన్‌రాయ్ సతీసహగమనం, బాల్యవివాహాలు, ఇటువంటి వాటిని ఎదిరించి వాటిని నిషేదించడానికి ప్రయత్నించాడు. వితంతు వివాహాలను ప్రోత్సహించాడు. కుసంస్కారాలకి వ్యతిరేకంగా పోరాడిన వీరుడు. ఇటువంటి ఎన్నో పనులు చేపట్టిన రామ్మోహన్ రాయ్‌కు నా జోహారులు. వీరు మూడు దిన పత్రికలను మొదలు పెట్టారు. అవి 1. బ్రాహ్మనికల్ మేగజైన్, 2. సంవాద్ కౌముది, 3. మిరాతుల్ అఖ్‌బార్.

'పచ్చని చెట్టును నరికి వేయడం సరికాదు' అని నమ్మేవారు. ప్రచారం కూడా చేసేవారు. ప్రస్తుత సమాజంలో చెట్లు నరకడం చిన్న పనిలాగా చేసేస్తున్నారు. 'పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు' అని చిన్నప్పటి నుంచి నేర్చుకుంటాం. కాని దానికి విరుద్ధంగా ప్రవర్తిస్తారు. ఎన్ని కష్టాలు ఎదురైనా దేశ రక్షణ చెయ్యాలి అనేది వీరి ముఖ్య ఉద్దేశం. మనం ప్రజల కోసం మన విజ్ఞానాన్నెంత ఉపయోగించ గలుగుతున్నాము. 'మన అజ్ఞానం, మన బలహీనతలే శత్రువుల బలం'. రాజా రామ్మోహన్‌రాయ్ ఏ బలంతో శతృవులతో పోరాడారో, ఆ సంఘర్షణని మనం బాధలు, కష్టాల్ని సహిస్తూ అనుకున్నది సాధించాలి.

పుస్తకం చదివి నేర్చుకున్న విషయాలు : 1. మన తప్పును ఎవరైనా ఎత్తి చూపితే వాటిని సర్దిద్దుకోవాలి, 2. చెట్లను పెంచాలి, 3. కుల, మత బేధాలు చూపించకూడదు, 4. మన వంతు దేశానికి సేవ చేయాలి, 5. వితంతు వివాహాలను ప్రోత్సహించాలి, 6. దేవుడు ఒక్కడే అని భావించాలి ఇంకా ఎన్నో విషయాలు నేర్చుకున్నాను.

మాకు పుస్తకాలు చదువుకొనే అవకాశం కల్పించినందుకు మీకు శతకోటి ధన్యవాదాలు. మాకు ఇటువంటి గ్రంథాలయ సదుపాయాలు ఉండడం వల్ల మేము ఎన్నో విషయాలు నేర్చుకోగల్గుతున్నాం. ఇది మా అదృష్టంగా భావిస్తున్నాము. మీరు పుస్తకాలు ఇవ్వడమే కాక వాటిని నిరంతరం పరీక్షిస్తున్నారు. అందుకు నా ధన్యవాదాలు. మా ఊరిలో బాల్య వివాహాలను నిషేదించడానికి ప్రయత్నిస్తున్నాను. మీరు పంపిన పుస్తకాలు పిల్లల మనసును ఆకర్షించే విధంగా ఉన్నాయి. పుస్తకాలపై ముద్రణలు చాలా ఆకర్షంగా ఉన్నాయి.

కృతజ్ఞతలు.

**ఆర్. మానస**, తరగతి : 10

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గూడుపల్లి, చిత్తూరు జిల్లా

# బాతమ్మ కానుక

అనగనగా ఒక అడవిలో ఒక కొంగ మహారాణి ఉండేది. అది ఒకసారి తన చిట్టికూన పుట్టినరోజు వేడుక జరపాలనుకుంది. మరునాడు వేడుకకు రావలసిందిగా కేవలం కొంగల్నే కాదు, కాకమ్మ, చిలకమ్మ, నెమలమ్మ, పిచ్చుకమ్మ, కోకిలమ్మ, బాతమ్మ ఇలా ... తనను అభిమానించే అన్ని పక్షులనూ స్వయంగా ఆహ్వానించింది. మరుసటి రోజు అడవి సందడి సందడిగా ఉంది. ఆ ప్రవేశమంతా చక్కటి సువాసనలు వెదజల్లుతున్నాయి. మరోవైపు చక్కటి విందు ఏర్పాట్లు చేస్తున్నట్లు కమ్మటి ఘుమఘుమలు తెలియజేస్తున్నాయి. వచ్చిన అతిథులు కొంగ మహారాణి చిట్టి కూనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదిస్తున్నాయి. ఖరీదైన కానుకలు అందజేస్తున్నాయి. కాకమ్మ, చిలుకమ్మ, నెమలమ్మ, పిచుకమ్మ కానుకలతో బయలు దేరాయి. బాతమ్మ చాలా పేదది. దానికి కానుకలు ఇచ్చేటంతటి స్థోమత లేదు. కానీ చాలా మంచిది. ఎప్పుడూ అబద్ధాలు చెప్పి ఎరుగదు. అది కానుక లేకుండా పుట్టిన రోజు వేడుకకు వెళ్లటానికి సిగ్గుపడింది. కొంగ మహారాణి స్వయంగా తన కొలను వద్దకు వచ్చి బాతమ్మ వేడుకకు రమ్మని ఆహ్వానించింది. ఇప్పుడు వెళ్ళకుంటే నొచ్చుకుంటుంది. తనని తప్పుగా అర్థంచేసుకుంటుంది. గర్వం పెరిగిందనుకుంటుంది. ఇప్పుడు ఎలా? విచారించింది బాతమ్మ. చివరకు వేడుకకు ఉత్తిచేతులతోనే బయలుదేరింది. కొంగ మహారాణి బాతమ్మను సాదరంగా ఆహ్వానించింది. బాతమ్మ చిట్టికూనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, ఆశీర్వదించింది. బాతమ్మకు కమ్మటి పాయసం వాసన నోరూరించింది. బాతమ్మకు ఆకలి మొదలైంది. కానీ వేడుకకు కానుక తీసుకురాకుండా రావటమే కాక ఇప్పుడు పాయసం మెక్కిపోతే తనను చిన్నచూపు భావించింది బాతమ్మ. 'మిత్రమా! నా చిట్టి కూనకు దీవించటానికి ఎంతో దూరం నుండి కష్టపడి నడుచుకుంటూ వచ్చావు. నాకు చాలా ఆనందం కలిగింది. కమ్మటి విందు ఉంది. ఆరగించి వెళ్లు! అంది కొంగ మహారాణి. 'మహారాణీ! నాకు ఒంట్లో నలతగా ఉంది. మహారాణి మరోమారు వచ్చినప్పుడు తింటాలే! బాతమ్మ అబద్ధం చెప్పింది. మొదటిసారి అబద్ధం చెప్పింది. 'అయ్యో! ఎప్పటి నుంచి మిత్రమా! అడిగింది కొంగ మహారాణి. 'రాత్రి నుంచే! చెప్పింది బాతమ్మ. కొంగ మహారాణి అక్కడి నుండి వెళ్లి వెంటనే ఏదో పాత్రలో మందుతో తిరిగి వచ్చింది. ఆ మందు సేవించి విందారగిస్తే చక్కగా జీర్ణం అవుతుందని చెప్పింది. వద్దు మహారాణి! ఇప్పుడు బాగానే ఉంది' అంది బాతమ్మ. దాంతో కొంచెం పాయసం రుచి చూసి వెళ్లమంది కొంగ మహారాణి. స్వయంగా తనే దగ్గరుండి వడ్డించింది. బాతమ్మ కొంచెం నోట్లో వేసుకుంది, దాని నాలుకకు కమ్మటి రుచి తగిలింది. ఆకలి మీద ఉన్న బాతమ్మ లొట్టలేసుకొని పాయసం మొత్తం చిటెకెలో తిన్నది. కొంగ మహారాణి తిరిగి వడ్డించింది. బాతమ్మ మొత్తం లాగించేసింది. బాతమ్మ తినటానికి మొహమాటపడిందని గ్రహించింది. కొంగ మహారాణి ఆమెకు ఏ నలతా లేదని కని పెట్టింది. నలత ఉంటే ఇంత దూరం నడిచి వచ్చేదే కాదని తెలుసుకుంది. అది కానుక తీసుకురానందుకే ఇలా అబద్ధం చెబుతుందని అర్థంచేసుకుంది. 'మిత్రమా! నీకు ఏ నలతాలేదని నాకు తెలుసు. నిన్ను వేడుకకు పిలిచింది చిట్టి కూనను ఆశీర్వదించి విందారగించమనే కాని కానుకలు తీసుకురమ్మని కాదు. నీ రాకనే మాకు పెద్ద కానుక' అంటూ బాతు భుజం మీద చేతులు వేసి దగ్గరకు తీసుకుని కౌగిలించుకుంది. ఒక అబద్ధాని అనేక అబద్ధాలు ఆడినందుకు బాతమ్మ సిగ్గుపడింది. పేద మిత్రడు బాతమ్మకు విలువైన కానుకలు ఇచ్చి పంపింది కొంగ మహారాణి.

నాకు ఈ కథ ఎందుకు నచ్చిందంటే : తన చిట్టి కూన పుట్టినరోజు వేడుక జరపాలనుకుంది కొంగ మహారాణి. కేవలం కొంగల్నే కాకుండా, కాకమ్మ, చిలకమ్మ, నెమలమ్మ, పిచ్చుకమ్మ, కోకిలమ్మ, బాతమ్మలను పిలిచింది. అన్నీ పక్షులు బహుమతులు అందజేసాయి. కానీ బాతమ్మ పేదది, దానికి కానుకలు ఇచ్చే స్థోమత లేదు. బాతమ్మ కొంగ మహారాణి ఇంటికి వెళ్ళడానికి సిగ్గుపడింది. కొంగ మహారాణి ఇంటికి వెళ్ళింది. బాతమ్మ బహుమతి తేలేదని బాధపడుతుందని గ్రహించింది కొంగ మహారాణి. ఒక అబద్ధాన్ని కాపాడటానికి అనేక అబద్ధాలు ఆడినందుకు బాతమ్మ సిగ్గుపడింది. పేద మిత్రుడు బాతమ్మకు విలువైన కానుకలు ఇచ్చి పంపింది కొంగ మహారాణి. ఇదే నాకు ఈ కథలో నచ్చింది.

**ఎస్. ప్రియ,** తరగతి : 9

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నరహరిపేట, చిత్తూరు జిల్లా

# గుడ్ స్టూడెంట్

## డాక్టర్ బి.వి.పట్టాభిరామ్

పుస్తక సమీక్ష : నేను చదివిన పుస్తకం 'గుడ్ స్టూడెంట్'. దీని రచయిత డాక్టర్ బి.వి.పట్టాభిరామ్ గారు. ఈ పుస్తకాన్ని ఆయన ఎంతో సరళమైన పదాలతో వ్రాసి ఎంతో చక్కగా తీర్చి దిద్దారు. ఈ పుస్తకాన్ని నేను ఒక్కరోజులో చదివాను. ఈయన రచన చాలా బాగా ఉంది.

రచయిత పరిచయం : డాక్టర్ బి.వి.పట్టాభిరామ్ రచయితగా, వ్యక్తిత్వ వికాస నిపుణునిగా మన అందరికి సుపరిచితులు. తన ప్రదర్శనలతో ప్రపంచ నలుమూలలా అభిమానులను సంపాదించుకున్న పట్టాభిరామ్ రచనలు తెలుగు, ఇంగ్లీషు, కన్నడ, తమిళ భాషల్లో అందుబాటులో ఉన్నాయి. విద్యార్థులకు ఆయన రచించిన 'జీనియస్ మీరు కూడా; కష్టపడి చదవొద్దు - ఇష్టపడి చదవండి, పుస్తకాల రచనలో ప్రచురణ రంగంలో సంచలనం సృష్టించి లక్షలాది మందికి మార్గదర్శకం అయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థుల కోసం 'మట్టిలో మాణిక్యాలు' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

గుడ్ స్టూడెంట్ : గుడ్ స్టూడెంట్ అంటే మంచి మార్కులొచ్చినవారేనని కాదు. అన్నిటా మంచి గుర్తించాలి. మంచి నడవడిక నలవర్చుకోవాలి. మంచి సంబంధ బాంధవ్యాలను పెంచుకోవాలి. డిగ్రీలున్నంత ఉద్యోగాలు రావు. ఆ రోజులు పోయాయి. గతంలో ప్రభుత్వ ఉద్యోగాలు అలా వచ్చేవి. తెలిసినవాళ్ళు, నాయకుల రికమండేషన్లు ఉండేవి. ఇప్పుడు అదేం కుదరదు. చదవుతోపాటు శీలం, క్రమశిక్షణ కావాలి. అవి లేనివాడు ఒకరోజు బయటకు రావల్సిందే.

విద్యార్థుల్లో మూడు రకాల వారుంటారు. మొదటివారు విజయాలు సాధిస్తుంటారు. రెండవ వారు విజయం సాధించిన వారిని గమనిస్తూంటారు, వారిని చూసి ఏమి నేర్చుకోరు. మూడవ వారు ఒకటి రెండు సార్లు తప్పడం లేదా తక్కువ మార్కులు రావడంతో 'మాకు చదువురాదు' అని నమ్మి డ్రాపవుట్స్ అవుతూంటారు. వాస్తవానికి ముగ్గురూ ఒకే విధంగా చదవగలిగే సత్తా ఉన్నావారే.

చదవటానికో పిరమిడ్ : గుడ్ స్టూడెంట్ కావాలంటే ప్రణాళిక వేసుకోవాలి. వేసుకున్న ప్రణాళికను తప్పకుండా అమలు పరచాలి. కింద ఎనిమిది మెట్లు ఉన్నాయి. ఈ మెట్లను ఒక పిరమిడ్ ఆకారంలో అమర్చుకోవాలి. ఒక్కొక్క మెట్టు ఎక్కితే శిఖరానికి చేరుకోవడం తథ్యం.

పరీక్షల్లో విజయం

ఒత్తిడి తగ్గించాలి

స్వీయ పరీక్షలు

నోట్సు రాసుకోవాలి

వ్యూహాలు

మంచి ప్రణాళిక

చదవడానికి మంచి సమయం

ఎలా చదవాలి? : సహజంగా స్టూడెంట్స్ అడిగే ప్రశ్న ఇది. ఎలా చదవాలి? ఎక్కడ చదవాలి? ఎప్పుడు చదవాలి? లాంటి ప్రశ్నలు వేస్తుంటారు. సబ్జెక్టుకు సంబంధించింది. చదవటానికే ఈ ప్రశ్నలు వేస్తుంటారు. సబ్జెక్టుపై సంబంధించింది చదవటానికే ఈ ప్రశ్నలు అడుగుతారు తప్ప, కథల పుస్తకాలు, బొమ్మల పుస్తకాలు, హారీపోటర్ లాంటి నవలలో చదవటానికి అడగరు.

ఇంటికి రాగానే చదవద్దు : ఏ వాహనమైనా ఏకబిగిన నిర్విరామంగా తిరగదు. అమెరికా వెళ్ళే విమానమైనా 24 గంటలు ప్రయాణంలో, మధ్యలో ఒకచోట ఆగుతుంది. తగిన శక్తి కూడదీసుకుని, కావలసినవన్నీ నింపుకుని

బయలు దేరుతుంది. అలాగే స్టూడెట్స్ కూడా స్కూల్ నుంచి రాగానే హోమ్‌వర్క్ హోమంలో పడిపోవద్దు. కాస్సేపు ఇంట్లోవాళ్ళతో కబుర్లు, ఆటపాటలుండాలి. దానివల్ల మళ్ళీ శక్తి పుంజుకోవచ్చు. అది ఇంకా బాగా చదవడానికి బలం ఇస్తుంది.

ఇంగ్లీషు రాదు : ఇంగ్లీషు మన మాతృభాష కాదు. అది నేర్చుకోవాలి. నేర్చుకునేది ఎదైనా ప్రారంభంలో కొంచెం ఇబ్బంది వుంటుంది. ఆ ఇబ్బందినే ఇష్టంగా మార్చుకోవాలి. అప్పుడు మీకు కష్టం అనిపించదు. ఇంగ్లీషు ఎంత చదివినా అర్థం అవదు అనే నెగెటివ్ సజెషన్లు ఇచ్చుకోవద్దు. మీరు పట్టుదలతో సాధించాలంటే రోజు ఇంగ్లీషు పేపరు చదువుతూ, ఇంగ్లీషు వార్తలు వింటూ, ఇంగ్లీషు సినిమాలు చూస్తూ, ఇంగ్లీషు కథల పుస్తకాలు చదవండి. ఆరునెలల్లకి ఆరితీరుతారు. అన్నింటికంటే ముఖ్యం మీకు వచ్చిన ఇంగ్లీషులో మీ స్నేహితులతో మాట్లాడండి. అది స్పోకెన్ ఇంగ్లీషు అయినా, బ్రోకెన్ ఇంగ్లీషు అయినా ఫరవాలేదు.

పరిక్షలలో విజయానికో 'మంత్రం'

మంచి ఫలితాలకు 'మంత్రం' : కొందరు విజయాలు సాధిస్తారు. మరికొందరు వారిని చూసి ఆశ్చర్య పోతుంటారు. ఆ విజయం తాము కూడా సాధించగలమనే విషయం వారికి తెలియదు. విజయం సాధించడానికి ఒక మంత్రం ఉంది. స్టూడెంట్స్ ఈ మంత్రాన్ని జపించనవసరం లేదు. మనస్ఫూర్తిగా పాటిస్తే చాలు విజయాలు పోటీ పడుతూ వచ్చి వరించగలవు. మంత్రం అంటే

?

పరీక్షల సమయం : పరీక్షల సమయం అప్పుడు, పరీక్ష హాలు చేరాక, అక్కడా కూడా పిల్లలు గబగబ పేజీ తిప్పుతూ చదివేస్తుంటారు. అలా వద్దు. ఆ సమయంలో ఉత్తమమైన పద్ధతి ఎమిటంటే కళ్ళు మూసుకుని, ఎదో ఒక ప్రశ్న పత్రము సమాధానం విజువలైజేషన్ చేసుకోవాలి. అప్పుడేదైనా డౌట్ వస్తే, పుస్తకం తెరిచి ఆ ఒక్కటి చూసి మళ్ళీ ఊహలోకి వెళ్ళాలి. ఆఖరి క్షణంలో చదివేసినంత మాత్రాన వస్తుందనుకోకూడదు. ఇక ఎగ్జామినేషన్ హాల్లోకి నవ్వుతూ ప్రవేశించాలి.

**మహబూబ్ పాషా,** తరగతి : 10

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సూగూరు, చిత్తూరు జిల్లా

# బాలల తాత జాతిపిత

## టి. సాయి విశిష్ట

నేను మా స్కూల్ గ్రంథాలయంలో మహాత్మ గాంధీ జీవిత చరిత్రను చదివాను. ఆయన పూర్తి పేరు మోహన్ దాస్ కరమ్‌చంద్ గాంధీ. మనకు తెలిసిన మనుషుల్లో మహాత్ముడిగా నీరాజనాలందుకున్న వారు గాంధీజీ మాత్రమే. కత్తులు, కటారులు, తుపాకులు, బాంబులు లేకుండా 'అహింస'నే ఆయుధంగా చేసుకుని తెల్లవారిపై యుద్ధం చేసిన మోహన్‌దాస్ కరమ్‌చంద్ గాంధీజీ అందరికీ ఆదర్శ వంతుడయ్యారు.

నేను గాంధీ గారి గురించి చదివినప్పుడు అలా చదవాలనే అనిపిస్తూ వుండేది. ఆయన స్ఫూర్తి, సేవభావంతో గాంధీగారు ప్రజలకు చాలా సేవలు చేసారు. జాతి, కుల, మత, స్త్రీల హక్కుల కోసం అనేక పోరాటాలు చేసారు. గాంధీ గారు హిందుమతాన్ని అవలంబించారు. గాంధీ గారు స్వాతంత్ర్య ఉద్యమంలో అనేక పోరాట అనేక సత్యాగ్రహాలు చేపట్టి అనేక సార్లు జైలు కెళ్ళారు.

ఆయన చేసిన ఉద్యమాలలో ముఖ్యమైనవి : 1. చంప్పారాన్ సత్యాగ్రహం, 2. సహాయ నిరాకరణోద్యమం, 3. దండి సత్రాగ్రహం, 4. క్విట్ ఇండియా ఉద్యమం, 5. ఖీలాఫత్ ఉద్యమం.

సహాయ నిరాకరణోద్యమంలో చౌరి, చౌరా వద్ద హింసాత్మక ఘటన జరిగితే గాంధీ గారు వెంటనే ఆ ఉద్య మాన్ని నిల్పివేయడం జరిగింది. దీనిద్వారా ఆయన అహింస సిద్ధాంతానికి ఎంతగా కట్టుబడి ఉన్నారో నాకు తెలిసింది.

తన ప్రధాన మార్గమైన సత్యము, అహింసలను పాటిస్తూ, తన కార్యక్రమాలను నేరవేర్చడానికి గాంధీ అహ్మదాబాద్ వద్ద కొచరబ్‌లో ఒక ఆశ్రమాన్ని నెలకొల్పి దానికి 'సత్యాగ్రహ ఆశ్రమం' అని నామకరణం చేశారు. ఆ ఆశ్రమంలో మొత్తం ఇరవై ఐదు సభ్యులు ఒకే కుటుంబంలా కలసి మెలసి ఉండేవారు.

'నేను నాకున్న కొద్దిపాటి జ్ఞానంతో కొన్ని గ్రంథాలను అభ్యసించాను. గీతాధ్యయనం చేశాను. అందులో నాకు అస్పృశ్యతను గురించి కొంచెం కూడా సమాచారం కనబడలేదు. అసలు అస్పృశ్యులు అని పిలవబడుతూ వారంత నీచంగా జీవించడానికి కారణం మనమే'.

గాంధీ వార్ధా సత్యగ్రహ ఆశ్రమంలో ఉన్న సమయంలో ఆయన ఆలోచనలు అన్నీ గ్రామ పునర్నిర్మాణం పట్లనే కేంద్రీకృతమయ్యేవి. ఈ విషయమై ఆయన 'హరిజన్' పత్రికలలో వ్యాసాలు వ్రాశారు. గ్రామాలే దేశ అభివృద్ధికి పట్టుకొమ్మలు అనేవారు. భగవంతుణ్ణి ఎక్కడో హిమాలయాలకు వెళ్ళి ముక్కుమూసుకొని తపస్సు చేసి దర్శించలేము. సేవ చేయడం ద్వారా సాధ్యపడుతుంది అన్నారు గాంధీ.

మొట్టమొదటి ప్రధాని అయ్యే అవకాశం వచ్చినప్పటికి ఆ పదవిని తృణప్రాయంగా త్యజించి దేశంపట్ల దేశ ప్రజల పట్ల తన నిశ్వార్థ భావనను చాటుకున్నారు. ఈయనను 1948వ సం.లో జనవరి 30వ తేదీన నా దూరం గాడ్స్ అనే వ్యక్తి గాంధీజీని చంపాడు. తను పూర్తి జీవితం స్వాతంత్ర్యానికి ఉపయోగించిన అమరుడైన మహాత్ముడిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరు దేశ ప్రగతికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా వుంది.

**బి. ఈశ్వరి,** తరగతి : 9

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆర్.ర్యాలి, తూ.గో.జిల్లా

# కందుకూరి వీరేశలింగం పంతులు

మా పాఠశాల గ్రంథాలయాలలోని అద్భుత పుస్తకాలలో కందుకూరి విరేశలింగం గారి జీవిత చరిత్ర ఒకటి. ఈయన గొప్ప సంఘ సంస్కర్త. సర్వేపల్లి రాధాకృష్ణన్‌గారు చెప్పినట్లు మన గురించి పది మంది చెప్పుకోవాలంటే మనం వందమంది గొప్ప వ్యక్తుల చరిత్రను తెలుసుకోవాలి. ఆ గొప్ప వాళ్ళలో విరేశలింగం గారు ఒకరు.

ఈయన సమాజంపై ఎంతో ప్రభావాన్ని చూపారు. ఈయన చేసిన సాంఘిక సేవ నాపై ఎంతో ప్రభావాన్ని చూపింది. ఈలాంటి వారి కృషి వలన నేడు మేము చక్కగా పాఠశాలకు వెళ్ళి చదువుకోగలుగుతున్నాం. స్త్రీలకు విద్య ఎంత అవసరమో ఈయన తెలియజేయడమే కాకుండా అందుకు ఎంతో కృషి చేశారు.

ఈయనకు బాల్యలోనే వివాహం జరిగినందున బాల్య వివాహాలపట్ల తమ విముఖతను వ్యక్తం చేశారు. ఆడపిల్లలకు బాల్యలోనే వివాహాలు చేయడం ఎంతో అమానుషం. వీరేశలింగం గారి భార్య బాపమ్మ గారికి 9 సం.ల వయసులో వివాహం జరిగింది. అప్పటికి ఈయన వయస్సు 10 సం.లు. చక్కగా ఆటపాటలతో గడపాల్సిన బాల్యం ఇలా సంసారం ఊబిలో చిక్కుకుపోవడం ఎంతో దురదృష్టకరం అందుకే ఆయన దీనిని నిరసించారు.

వీరేశలింగం గారు వితంతువుల పట్ల చూపిన జాలి నాకు చాలా సంతోషం వేసింది. వీరే గాక ఇంకా మనదేశంలో చాలా మంది స్త్రీ విద్యపట్ల, వితంతు వివాహాల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపారని కొన్ని పుస్తకాలలో చెప్పడం జరిగింది. ఈ మహానుభావులు అన్ని కాలాలలో ఉండాలని మనసారా కోరుచున్నాను.

ఈలాంటి మహానుభావులు చనిపోవడం మా దురదృష్టకరం. ఈ జీవిత చరిత్ర నాకు ఎన్నో విషయాలు నేర్పింది. మాలాంటి ఆడపిల్లల కోసం వీరు చేసిన త్యాగం చదివి నేను ఎంతో సంతోషించాను. ఈలాంటి పుస్తకాలు పంపినవారికి కూడా మేము ఎంతో కృతజ్ఞతలు తెలుపుచున్నాం. ఈలాంటి సంఘ సంస్కర్తల కృషి వల్ల ఈనాడు ఎంతో మంది ఆడపిల్లలు ఉన్నత చదువులు అభ్యసిస్తున్నారు.

వీరేశలింగం గారు సంఘ సంస్కరణ కోసం తన సమస్తాన్ని విడిచిపెట్టారు. రాజమండ్రిలో ఆయన పాఠశాలలు, కళాశాలలు, ఆయన నివాస గృహము ఉన్నాయని చదివినప్పుడు నాకు వెంటనే అవి చూడాలనిపించింది. ఆయన చేసిన సేవ ఎనలేనిది. అలాంటి వారు ప్రతిచోట ఉంటే ఎంత బాగుండును. ఇటీవల మా పాఠశాల మాస్టారు ఒకాయన విరేశలింగం గారి మనుమడును హైదరాబాద్‌లో కలిశారట.

**ఎమ్. ఈశ్వర్ రాణి,** తరగతి : 10

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆర్.ర్యాలి, తూ.గో.జిల్లా

# చేసి చూద్దాం

**చెన్నకేశవరెడ్డి**

**నిమ్మకాయ టార్చిలైటు** : మన ఇంటిలో కరెంటు పోయినపుడు, దీపం లేనపుడు దీనిని వెలుగుకోసం ఉపయోగించుకోవచ్చు. దీనిని తయారుచేయడం చాలా సులభం మొదట 3,4 నిమ్మకాయల్ని నేలమీద వేసి బాగా రుద్దే లోపల రసం బాగా ఏర్పడాలి. ప్రతి నిమ్మకాయలోకి ఓ రాగి ముక్కనూ, ఓ జింక్ ముక్కనూ దూర్చాలి. ఒకటవ నిమ్మకాయలోని జింక్ ముక్కకు రాగి విద్యుత్తీగతో కనెక్షన్ యివ్వాలి.

అలాగే రెండవ నిమ్మకాయలోని జింక్ ముక్కకు కనెక్షన్ యివ్వాలి. ఇలా అన్ని నిమ్మకాయల్ని సంధించాలి. మొదటి నిమ్మకాయలోని జింక్ ముక్క నుంచి ఓ తీగనూ, ఆఖరి నిమ్మకాయలోని రాగి ముక్క నుంచి మరో తీగనూ టార్చిలైట్ బల్బుకు కనెక్షన్ యివ్వాలి. బల్బు వెలుగుతుంది.

**పి. శివగామి,** తరగతి : 10

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తూగుండ్రం, చిత్తూరు జిల్లా

# భారతరత్న

నేను చదివిన స్వాతంత్ర్య సమరయోధులు పుస్తకంలో నాకు బాగా నచ్చిన స్వాతంత్ర్య సమరయోధుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్. ఈయన చిన్నతనంలోనే చదువు మీద శ్రద్ధ చూపేవాడు. ఈయన మహార్ కులానికి చెందినవాడు. అప్పట్లో వారిని అంటరానివాళ్ళు అనేవారు. ఇతనికి 'భారతరత్న' బిరుదు కూడా లభించింది.

ఇతర సమాచారం : బసవేశ్వర్, దయానంద సరస్వతి లాంటి మత సంస్కరణకారులు ఈశ్వర చంద్ర విద్యాసాగర్, రాజారామోహన్‌రాయ్, కందుకూరి వీరేశలింగం లాంటి సంఘ సంస్కరణలు కావించిన మహా పురుషులు ఎందరో ఈ దేశంలో జన్మించారు. అలాంటి మహామహుల కోవకు చెందిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్. తన జీవితాన్ని అస్పృశ్యత నివారణకు అంకితం చేసిన త్యాగ పురుషుడు అంబేద్కర్.

బ్రిటీషు వారు సింధు రాష్ట్రంలో సూక్కూర్ బ్యారేజి కడుతున్నారు. ఆ పనికి శ్రామికులు అవసరమైనారు. మహారాష్ట్రలోని మహర్లందరూ సింధూ రాష్ట్రానికి వలస వెళ్ళాలని అంబేద్కర్ పిలుపు నిచ్చాడు. కానీ వారిలో తగిన స్పందనలేదు. ఇది ఆయనలోని భావ తీవ్రతకు చిహ్నంగా గుర్తించాలి.

ముస్లింలతోపాటు దళితులకు ప్రత్యేక నియోజకవర్గాలు, సీట్లు రిజర్వేషన్లు రెండూ లభించాయి. అందుకు అంబేద్కర్ 'నా కృషి ఫలించి నట్లయింది' అన్నాడు.

బ్రిటిషు ఇండియా చట్టం ఆధారంగా భారత దేశంలో స్వయంపాలన నెలకొల్పడానికి ప్రయత్నాలు జరిగే తరుణంలో అంబేద్కర్ ఇండిపెండెంట్ లేబర్ పార్టీని స్థాపించాడు. ఇతడు బొంబాయి రాష్ట్రంలో వ్యవసాయ కూలీపై నిర్బంధాన్ని తొలగించే కోటీ బిల్లును ప్రవేశపెట్టారు.

రాజ్యాంగ చట్టసభలో అస్పృశ్యతకు చట్టరీత్యా నిర్మూలించాలని సర్దార్ వల్లభాయ్ పటేల్ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. అందుకు అంబేద్కర్ తన జీవిత లక్ష్యం నేరవేరినట్లు అయింది అని ఆనంద పడిపోయాడు. న్యాయశాఖ మంత్రిగా ఆయన హిందూ కోడ్‌బిల్ ప్రతిపాదించి చట్టంగా వచ్చేందుకు తనకు తగిన కృషి చేశాడు.

భారత ప్రజలు బానిసతనంలో మగ్గిపోవడం చూచాడు. దాస్య విముక్తి కోసం అనేక దేశాలు తిరిగాడు. అనేక శాస్త్రాలు చదివాడు. మానవత్వపు విలువలు పెంచాడు. మతతత్వపు హద్దులు చెరిపాడు. భారత రాజ్యాంగం రచించాడు. దీనులైన నిరుపేద ప్రజలకు చేయూత నిచ్చాడు. బతుకుతెరువు కల్పించాడు. భారత జాతి ప్రజలకు అంబేద్కర్ చేసిన సేవలు అమూల్యమైనవి. దళితుల కష్టాలను తొలగించేందుకు వీలుగా రాజ్యాంగంలో వారికి ఎన్నో సౌకర్యాలను కల్పించాడు.

అంబేద్కర్ ఎప్పుడూ ఏ మార్గం అవలంబించినా ఏ పద్ధతి అనుసరించినా భారతదేశం స్వాతంత్ర్యం అవ్వాలనే ఆకాంక్షతో పనిచేశారు. 'నేను మాత్రం ఇప్పుడూ, ఎల్లప్పుడూ దళితుల క్షేమానికి అభ్యున్నతికి పాటుపడతాను' అని అంబేద్కర్ సమాధానం ఇవ్వడం బట్టి దళిత జనప్రగతికి తన జీవితాన్ని అంకితం యిచ్చారనటానికి నిదర్శనం.

అట్టి మహనీయునికి ప్రభుత్వం భారతరత్న బిరుదు నిచ్చి సన్మానించడం భారతజాతికే గర్వకారణం.

**ఎస్.వైష్ణవి,** తరగతి : 8
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చీపి నాపి, కలువాయి మండలం, నెల్లూరు జిల్లా.

# మీరు బడి నుండి ఏమి నేర్చుకోవాలి?

అసలు మనం బడికి ఎందుకు వెళ్ళాలి?

బడిలేకపోతే బాగుండుననిపిస్తుంది కదూ? ఒక్క క్షణం ఆలోచిద్దాం. ఈ ప్రపంచంలో ఇల్లు మాత్రమే ఉండి బడి లేకపోతే ఎలా ఉంటుంది? అప్పుడు ప్రపంచమంతా రెండు రకాలుగా విడిపోయి కనబడుతుంది. మనకి బాగా తెలిసిన వాళ్ళు, అస్సలు తెలియనివాళ్ళు అని. మన ఇంట్లో వాళ్ళంతా మనకే బాగా తెలిసినవాళ్ళు. మన ఇంటికొచ్చే వాళ్ళు కూడా బాగా తెలిసినవాళ్ళే అయింటారు. తక్కిన వాళ్ళంతా మనకి బొత్తిగా తెలియనివాళ్ళయి ఉంటారు. ఒకప్పుడు మన పెద్దలొక ప్రార్థన చేసేవారు, ఏమనో తెలుసా?

మాకు తెలిసినవాటి నుంచి మాకు భయం లేకుండా చూడు అని అలాగే మాకు తెలియని వాటినుంచి మాకు భయం లేకుండా చూడు అని. బడి నుంచి అన్నిటికన్నా ముందు మనం నేర్చుకునేది ఏది, ఏమిటో తెలుసుకోవడం గుర్తుపట్టడం గుర్తించినదాన్ని గుర్తుకు తెచ్చుకోవడం. నేర్చుకోవడమంటే తెలుసుకోవటం, తెలుసుకోవడమంటే భయం నుంచి బయట పడటం. బడి దేన్ని గుర్తుపట్టడం నేర్పుతుంది.

ఈ ప్రశ్నకి చాలా రాకాలుగా జవాబివ్వవచ్చు. అన్ని జవాబులూ చివరికి ఒక్క జవాబునే ఇస్తాయి. అదేమిటో తెలుసా?

బడి నన్ను నువ్వు గుర్తుపట్టేలా చేస్తుంది. దేన్ని గుర్తుపెట్టుకోవాలో దానిని మాత్రమే గుర్తుపెట్టుకునేలా చేస్తుంది బడి. నీకు చాలా విషయాలు గుర్తుండవచ్చు. అవన్నీ గుర్తుండం వల్ల నీకేమి ఉపయోగం లేదు. ఏది గుర్తుంటే నీకు మంచిదో దాన్ని మాత్రమే గుర్తుపెట్టుకోమంటుంది బడి. బడి మనకొక భావావేస్తానిస్తుంది. భావావేశం అంటే ఒక కొత్త ఉత్సాహం అన్నమాట. అది మనలో మనకే తెలియకుండా ఉండే రకరకాలు శక్తుల్ని బయటకు లాగుతుంది. నీకు తెలియకపోవచ్చు. నీకు రంగులంటే ఇష్టమని కన్నార్పకుండా చూస్తూ ఉంటావు. పచ్చికని, నింగి, మెరుపుని, నీలాన్ని, వెన్నెల్ని, బడినీ మనసున కనిపెడుతుంది. నిన్ను చిత్రకారుణ్ణి చేస్తుంది. కొందరికి కొన్ని పిలుపులు అర్ధమవుతాయి. కొందరికి మరికొన్ని పిలుపులు అర్ధమవుతాయి. కొందరికి లాబరేటరీ పిలుపు వింటారు. కొందరు లైబ్రరీ పిలుపు వింటారు. కొందరిని నల్లబల్ల కట్టిపడేస్తుంది. కొందరిని బడి గోడ పక్క సీమ చింత చెట్టుమీద రామచిలక రమ్మని సైగచేస్తుంది. దారులెన్నయినా భాగస్వామ్యంలో పిల్లలంతా ఒక్కటే. ఆసక్తులు వేరువేరు కావచ్చు. అందరిపై బడి కురిపించే ఆశీస్సులు ఒక్కటే. బడి ఒక ఫాక్టరీ కాదు. మార్కుల్ని తయారు చేసే మెషీనుకాదు. దానికొక మనసు ఉంటుంది. నీలో ఉన్న ఆశలన్నిటికీ కిటికీలు తెరవాలని చూస్తుంది. బడికీ కొందరిమీద ఎక్కువ నిరాశా ఉంటాయని అనుకోకు. బడి అమ్మలాంటిది.

**బి. మేఘన**, తరగతి : 6

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చిరమన, నెల్లూరు జిల్లా.

# శాస్త్రవేత్తలు : సర్ సి.వి.రామన్

చంద్రశేఖర్ వెంకటరామన్ 1888లో నవంబర్ 7న తిరుచినాపల్లి సమీపంలోని ఒక చిన్న గ్రామంలో జన్మించాడు. తండ్రి చంద్రశేఖరయ్య, తల్లి పార్వతమ్మ. రామన్ చిన్నతనంలోనే అతని తల్లితండ్రులు విశాఖపట్నం వచ్చి స్థిరపడ్డారు. తండ్రి ఎ.వి.ఎస్.కాలేజీలో భౌతికశాస్త్రం బోధించేవాడు. కొడుక్కి గణిత, భౌతిక శాస్త్రాలలో ప్రత్యేక శిక్షణ నిచ్చేవాడు. అదృష్టవశాత్తు అతడికి ఆ రెండు సబ్జక్టులు చాలా ఇష్టమైనవి కావడం వలన క్షుణ్ణంగా అభ్యసించి, తండ్రి ఆశ్చర్యపోయేంతటి ప్రతిభను కనబరిచాడు. పాఠశాలలో ఫస్టు మార్కులు ఎప్పుడు అతనివే. 'రామన్ ఎఫెక్ట్' అనే ప్రయోగాన్ని ప్రపంచానికి అందించి తన పేరును చరిత్ర పుటల్లో కలకాలం నిలిచిపోయేలా చేసుకున్న సివి రామన్ ప్రాథమిక విద్యాభ్యాసమంతా విశాఖపట్నంలోనే జరిగింది. కేవలం చదువులోనే కాక ఇతర సాహితీ సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా అతను ఫస్టే. రామన్ నటనను చూసిన శ్రీనివాసయ్య గారికి మతిపోయింది. తరువాత రామన్‌ని వాళ్ళింటికి పిలిపించుకుని ప్రత్యేకంగా ట్యూషన్ చెప్పి ఉత్తమ విద్యార్థిగా తీర్చిదిద్దాడు. అతని పన్నెండవ సంవత్సరంలో మెట్రిక్ పరీక్షను, తరువాత ఎఫ్.ఎ. పరీక్షను ఉన్నతశ్రేణిలో ఉత్తీర్ణుడైయి అందరి ప్రశంసలు పొందాడు.

అనంతరం మద్రాసు వెళ్ళి అక్కడ బి.ఎ., తరువాత ఎమ్.ఎ. పరీక్షలను అతి ఎక్కువ మార్కులతో పాసయి బంగారు పతకాలను సంపాదించుకున్నాడు. చదువు అనంతరం బ్రిటీష్ ప్రభుత్వం మంచి ఉద్యోగం ఇవ్వడానికి అంగీకరించింది. కాని రామన్ దానిని తిరస్కరించాడు. తనదేశంలో తిష్టవేసుకొని కూర్చుని, తమను బానిసలుగా చూస్తున్న ఆంగ్లేయులకింద పనిచేయడానికి అతని మనస్సు అంగీకరించలేదు. ఉద్యోగం దొరక్కపోయిన పరవాలేదు. అతనికి ఇష్టమైన భౌతిక శాస్త్ర సిద్ధాంతాలను విశ్లేషిస్తూ ప్రయోగాలు, పరిశోధనలు చేస్తూ, నలుగురు పిల్లలకు ట్యూషన్‌లు చెప్తూ జీవించాలని నిశ్చయించుకున్నాడు. కాని కలకత్తా విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ అమతోష్ ముఖర్జి రామన్ మేధాశక్తి గురించి తెలుసుకొని, అతనిని భౌతిక శాస్త్రంలో ఆచార్యపదవిని అలంకరించమని ఆహ్వానించాడు. తనని అభిమానించేవారి వద్దనుంటే తన ప్రయోగాలు నిర్విఘ్నంగా కొనసాగించుకోవచ్చుననే ఉద్దేశంతో ఉద్యోగంలో చేరి, కొంతమంది యువ శాస్త్రవేత్తలను కూడదీసుకుని తీరిక సమయంలో ప్రయోగాలు చేస్తూండేవారు. రామన్ ఎక్కువగా 'ధ్వని-వెలుగు' అనే విషయంపై ప్రయోగాలు చేస్తుండేవారు. అతని పరిశోధనల గురించి ఆనోటా ఈనోటా పడి, చివరకు అంతర్జాతీయంగా ప్రముఖులైన శాస్త్రజ్ఞులకు కూడా తెలిసింది. 1921లో అతన్ని ఆక్స్‌ఫర్డ్‌లో ఒక మహాసభకు ఆహ్వానించారు. అక్కడి ప్రసంగం విన్న మేధావులు రామన్ మేధాసంపత్తికి విస్తుపోయారు. కొంతమంది శాస్త్రజ్ఞులు అతనిని ప్రత్యేకంగా తమ ప్రయోగశాలకు పిలిచి, పరీక్షచేసి, అవమానించాలని అనుకున్నారు కానీ వారు అడిగిన ప్రతి ప్రశ్నకు సమాధానం చెప్పి, వారికి తెలియని విషయాలు కూడా చెప్పి ఆశ్చర్యంలో ముంచివేశాడు. 1924లో లండన్‌లోని రాయల్ సొసైటీ వారు రామన్‌ని తమ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఆయన నిర్వహించిన అసంఖ్యాక ప్రయోగాలు భౌతికశాస్త్ర రంగంలో చరిత్ర సృష్టించాయి. ప్రపంచంలో పత్రికలు ఆయన తెలివితేటలు గురించి ప్రత్యేక వ్యాసాలు ప్రచురించారు. బ్రిటిష్ ప్రభుత్వం 'సర్' బిరుదునిచ్చి గౌరవించింది. 1930లో నోబెల్ బహుమతి లభించింది. లండన్, గ్లాసో, పారిస్, మద్రాసు, బొంబాయి, బెనారస్, కలకత్తా, ఢాకా, ఉస్మానియా యూనివర్శిటీలు ఆయనకు గౌరవ డాక్టరేట్ ఇచ్చి ఘనంగా సత్కరించాయి.

పారిస్‌లో ప్రసంగాలు చేయడానికి వెళ్ళినప్పుడు అక్కడి శాస్త్రజ్ఞులు రామన్ పండితుడిని ఆ దేశ పౌరసత్వం తీసుకోమని కోరారు దానికి సమాధానంగా రామన్ 'నాదేశం నన్ను ఒక మంచి పౌరుడిగా తీర్చిదిద్దింది. ఆదేశం తిండి, నీరు, గాలితో నేను ఈ స్థితికి రాగలిగాను. నాలో ప్రాణం ఉన్నంతవరకు నేను నాదేశానికి సేవ చేస్తాను. నాకు ఎవరు ఎంత డబ్బు ఇచ్చినా, సౌకర్యాలిచ్చినా నన్ను నేను అమ్ముకోను' అన్నారు.

సర్ సి.వి.రామన్ 1970 నవంబరు 21న స్వర్గస్థులయ్యారు.

**వై. ఊర్మిళ**, తరగతి : 10

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చిరమన, నెల్లూరు జిల్లా.

# జ్ఞాపకశక్తి - ఏకాగ్రత

మతిమరుపును అధిగమించడం ఎలా?

నన్నడిగితే మతిమరుపు అనే మాటను మర్చిపోవడం మంచిది. అది ఉందా? లేదా? అని ఆలోచిస్తే అవమానాలు మొదలవుతాయి. వీలయితే కొన్ని కొండగుర్తులు పెట్టుకోవాలి. ఉదాహరణకు 9 గ్రహాలు గుర్తు పెట్టుకోవడానికి "My very educated mother just shown us nine planets" అనే వాక్యంలో ఉన్న గ్రహాలు ఏమిటంటే; Mercury, Venus, Earth, Mars, Jupitar, Saturn, Uranus, Neptune, Pluto. ఈ వాక్యంలో ప్రతి పదంలోని మొదటి అక్షరం ఒక్కో గ్రహాన్ని సూచిస్తుంది.

ఇంద్రధనస్సులో రంగులేవి?

ఇంద్రధనస్సు (Rainbow) ఏడు రంగులుంటాయని అందరికి తెలుసు. అవేమిటో చెప్పమంటే బుర్ర గోక్కుంటూ గుర్తు తెచ్చుకునే ప్రయత్నం చేయక తప్పదు. మీకు అటువంటి శ్రమ లేకుండా మనవాళ్ళు (VIBGYOR) అనే పదం కనిపెట్టారు. అది గుర్తుపెట్టుకుంటే చాలు, అన్నిరంగులు చెప్పవచ్చు. అదెలాగో చూడండి. Violet (వంగపండు రంగు), Indigo (నీలిరంగు), Blue (ఆకాశం రంగు), Green (ఆకుపచ్చ), Yellow (పసుపు రంగు), Orange (నారింజ రంగు), Red (ఎరుపు రంగు) పై ఇంగ్లీషు పదాల్లోని మొదటి అక్షరాలు కలిపితే VIBGYOR వస్తుంది. కాబట్టి ఇది గుర్తుపెట్టుకుంటే చాలు. మైండ్‌కి కొంత శ్రమ తగ్గించవచ్చు.

ఇలా shortcut తయారుచేసుకుంటే మెదడుకి శ్రమ తగ్గించి, జ్ఞాపకశక్తిని పెంచుకోవచ్చు, పెంచుకుంటారని, మీ ప్రియమైన అపూర్వ స్నేహితుడు!

**పి. ప్రశాంత్,** తరగతి : 9

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చిరమన, నెల్లూరు జిల్లా.

# జీనియస్ మీరు కూడా....

జీనియస్ లక్షణాలు (Jenius tips)

కొత్తవారిని కలసినపుడు గ్లాడ్ టు మీట్ యు (glad to meet you) అన్నప్పుడు నిజంగా అలాగే సంతోషంగా ఉండాలి.

కొత్తవారిని కలసినపుడు షేక్‌హేండ్ ఇచ్చే అలవాటు చేసుకోండి. 'టచ్' వలన ఆత్మీయత పెరుగుతుంది.

విజయాలు సాధించటానికి "CHANGE" అవుతూ ఉండాలి. ఎలా అంటే?

1. Commitment - కట్టుబడి ఉండడం, 2. Honesty - నిజాయితీగా ఉండాలి, 3. Attitude change - వైఖరిని ఎప్పటికపుడు అవసరానికి అనుగుణంగా మార్చుకోగలగడం, 4. Non controvercial - అనవసరమైన విషయాల్లో జోక్యం చేసుకోకుండా ఉండాలి, 5. Goal Setting - సరైన లక్ష్యాన్ని ఎన్నుకుని ముందుకు సాగడం, 6. Emotional intelligence భావోద్రేకాలను అదుపులో ఉంచుకోవాలి. ఈ ఆరింటి ఇంగ్లీషు పదాల్లోని మొదటి అక్షరాలను కలిపితే వచ్చేపదం CHANGE. అంటే చక్కని మార్పు కావాలను కునేవారికి ఇవి ఆదేశ సూత్రాల్లాంటివి.

పరీక్షల భయం పోగొట్టుకోవడానికి ఇలా చదవడం ప్రారంభించాలి. ముందుగా కావలసిన పాఠం సెలెక్టు చేసుకోవాలి. తరువాత MURDER - చేయాలి. ఎలా అంటే? 1. Mood చదవటానికి మూడ్ తెచ్చుకుని కూర్చోవాలి, 2. Understand - చదివి అర్థం చేసుకోవాలి, 3. Re read - చదివిందే మరోసారి చదవాలి, 4. Detect - చదివిన దాంట్లో అర్థంకానిది గుర్తించాలి, 5. Effective Final Reading - 6. Review - చివరిగా మనసులో మననం చేసుకోవాలి. పై ఇంగ్లీషు పదాల్లోని మొదటి అక్షరాలను కలిపితే MURDER అనిపిస్తుంది. అంటే fear ని MURDER చేయవచ్చు. నేను చెప్పిన విధంగా పద్ధతులను పాటించి చదువులో 100% ఉత్తీర్ణత తెచ్చుకుంటారని ఆశిస్తూ! మీ ఆత్మీయ అభిమాని.

**పి. ప్రశాంత్,** తరగతి : 9

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చిరమన, నెల్లూరు జిల్లా.

# మనసుంటే మార్గం ఉంది

నేను చదివిన కొత్తపల్లి పుస్తకంలో నాకు చాలా బాగా నచ్చిన అంశం 'మనసుంటే మార్గం ఉంది'. ఈ కథలో ఆమెకు చేతులు లేవు.

మేము ఆంధ్రప్రదేశ్‌కు రాకముందు గుజరాత్‌లోని సూరత్‌లో ఉండే వాళ్ళం. మొన్న దసరా సెలవులకు మా ఊరికి వెళ్ళాం. అదే రాజ్‌కోట్ గ్రామానికి. అక్కడ మా నానమ్మ ఉంది. సాయంత్రం అయ్యేసరికి స్నేహితులం అందరం కలిశాం. మా కాలనీలోని పిల్లలం అంతా కలిసి మట్టిలో గీతలు గీసి కుంటుడు ఆటలు, కొబ్బరాకులతో పీకలు చేసి పీపీ.. ఊదడాలు పరుగెడుతూ నేల-బండ, దాగుడు మూతలు ఇలా రకరకాల ఆటలు ఆడాం. జ్యోత్స్న మాతో కలిసి ఆడేది. మేము పాటలు పాడితే మాతో కలిసి పాడేది. తాడాట, బంతాట వంటి ఆటలు ఆడేటప్పుడు మాత్రం ఒక పక్కగా కూర్చునేది. నీకు జ్యోత్స్న గురించి చెప్పలేదు కదూ. మా స్నేహితురాలు జ్యోత్స్న మనందరిలా కాదు చాలా ప్రత్యేకమైన నేస్తం ఎందుకో తెలుసా తనకు చేతులు లేవు ఐతేనేం కాళ్ళు మాత్రం బాగా పనిచేస్తాయి. జ్యోత్స్న చాలా పట్టుదల గల మనిషి. నేనెందుకు అందరిలా చేయలేక పోతున్నాను అని అనుకునేది, కానీ ఎక్కడా వెనుకడుగు వేసేది కాదు. ఆశ్చర్యకమైన విషయం ఏమంటే చేతులతో చేసే పనులన్నీ జ్యోత్స్న కాళ్ళతో చేయడం నేర్చుకుంది. నువ్వు జ్యోత్స్నను చూస్తే ఆశ్చర్యపడుపోతావు. జ్యోత్స్న బియ్యంలో రాళ్ళు ఏరడం, కూరగాయలు తరగడం, బట్టలుతకటం పలక మీద రాయడం వంటి పనులన్నీ కాళ్ళతోనే చేస్తుంది. జ్యోత్స్న ఇలా పదో తరగతి వరకు చదివింది. నాకు జ్యోత్స్నలో ఉన్న పట్టుదలే చాలా నచ్చింది. ఏ పని చేయాలనుకుంటే అది చేసేంతవరకు విడిచిపెట్టదు. జ్యోత్స్న ఇంట్లో సూది పట్టుకుని అందంగా దుస్తులపై డిజైన్లు కుట్టేది. దుస్తుల మీద అందంగా ఎంబ్రాయిడరీ చేయడం అంత సులభమైన పని కాదు కానీ మనసుంటే మార్గముంటుంది కాదా! ఆమె పట్టుదల, ఆత్మవిశ్వాసం ముందు ఆ దేవుడైనా తలవంచాల్సిందే అతి తక్కువ కాలంలోనే జ్యోత్స్న మా ఊరిలోనే ప్రముఖ ప్రదర్శనకు కూడా ఎంబ్రాయిడరీ కళాకారిణి అయిపోయింది. ఆమె తయారు చేసిన వన్నీ ప్రదర్శనకు కూడా పెట్టారు. మా గ్రామంతోపాటు లక్నో, బెంగాల్లో కూడా ఆమె చేసిన దుస్తులు అమ్ముడయ్యేవి. వాటికి మంచి గిరాకీ కూడా ఉండేది. సాంప్రదాయ డిజైన్లకు ఆధునికతను జోడించే జ్యోత్స్న పనితనాన్ని అందరూ మెచ్చుకునేవారు. జ్యోత్స్న కాళ్ళు అలా అలసట అనేది లేకుండా ఏదో ఒక పని చేస్తూనే ఉంటాయి. జ్యోత్స్న కాళ్ళు ఆగవు. ఆమె ఎదుగుదలకు అవి సహకరిస్తూనే ఉంటాయి.

**ఈ కథ ద్వారా గ్రహించిన అంశం** : అన్ని అవయవాలు సరిగా ఉన్నవారు కూడా చేయలేని పనులు ఎన్నో వున్నాయి. మరి చేతుల్లేని వారు ఏం చేయగలరు? అని అనుకుంటాం కానీ చేతుల్లేకున్నా పట్టుదలతో తాను అనుకున్నది సాధించిందామె. మనసుంటే మార్గం ఖచ్చితంగా ఏదొక మార్గం ఉంటుంది. ఆమె పట్టుదల ఆత్మ విశ్వాసం ముందు ఆ దేవుడైనా తల వంచాల్సిందే. కథ చదివిన తరువాతైనా మీలో మార్పు వస్తుందని అనుకుంటున్నాను. జ్యోత్స్న యొక్క ధైర్యానికి అందరూ చాలా బాగా అభినందించాలి.

ఈ కథ యొక్క నీతి : మనసుంటే మార్గం ఉంటుంది.

**సిహెచ్. సుష్మ**, తరగతి : 7
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చిపినాపి, నెల్లూరు జిల్లా.

# కనువిప్పు

ఒక ఊరిలో కొండయ్య, కాంతమ్మ కాపురం ఉండేవాళ్ళు. కొండయ్య ప్రతిరోజూ అడవికి వెళ్ళి కట్టెలు కొట్టుకుని వచ్చి అవి అమ్మి వచ్చిన డబ్బుతో జీవనం గడిపేవాడు.

ప్రతిరోజూ లాగానే కొండయ్య అడవిలోకి వెళ్ళి చెట్టు నరకబోయాడు. అప్పుడు వనదేవత ప్రత్యక్షమయింది. వనదేవత 'కొండయ్యా చెట్లు ఎందుకు నరుకుతున్నావు, చెట్లు నరకడం వల్ల అడవి పాడవుతుంది' అంది. అప్పుడు కొండయ్య నేను చెట్లు నరికి వాటిని సంతలో అమ్మాలి లేకపోతే నా జీవనం సాగదు అన్నాడు కొండయ్య.

అప్పుడు వనదేవత నీకు ఒక పాడి ఆవు ఇస్తాను. దీనిని రోజూ శుభ్రంగా చూసుకోండి. పాలు తీసుకుని సంతలో అమ్ము అంది వనదేవత.

అప్పుడు కొండయ్యకు చాలా సంతోషమేసింది. దీనిని తీసుకుని ఇంటికి వెళ్ళాడు. ఆవును చూచి కాంతమ్మ కూడా చాలా ఆనందపడింది. దీని పాలు పిండి రోజూ సంతలో అమ్మి వచ్చిన డబ్బుతో జీవనం సాగించేవారు. కొన్ని రోజులకు కాంతమ్మకు విసుగు పుట్టింది. దీనిని ప్రతిరోజూ కడగాలి, పాలు పితకాలి, గడ్డి వేయాలి, కాంతమ్మ, కొండయ్యను ఆవును తీసుకుని అడవికి పంపింది. కొండయ్య గొడ్డలితో చెట్టు నరకబోయాడు అప్పుడు వనదేవత ప్రత్యక్షమయ్యింది. వదదేవత ఏమిటి కొండయ్యా మళ్ళీ వచ్చావు అని అడిగింది. అప్పుడు కొండయ్య రోజూ పాలు పితకాలి, గడ్డివేయాలి, పేడ ఎత్తాలి, దీనిని తీసుకుని వేరేది ఇవ్వు అని అన్నాడు. వనదేవత ఆవును తీసుకుని ఒక బంగారు బాతుని ఇచ్చింది. బాతుని తీసుకుని ఇంటికి చేరాడు కొండయ్య. బాతుని పెట్టిన బంగారు గుడ్డును అమ్ముకుని జీవితం సాగించాడు. తరువాత కొన్ని రోజులకు మళ్ళీ కాంతమ్మకు విసుగు పుట్టింది. కొండయ్యకు బాతుని ఇచ్చి మనం కోరే ధనం వచ్చే సంచిని తీసుకురమ్మంది కాంతమ్మ. అలా కాంతమ్మ దురాశకు లోనైంది. కొండయ్య గొడ్డలితో చెట్టు నరకబోయాడు. వనదేవత వచ్చి ఏంమి కొండయ్యా, మళ్ళీ ఎందుకు వచ్చావు అని అడిగింది. ఇది రోజుకు ఒక్క గుడ్డు మాత్రమే పెడుతుంది. మేము త్వరగా ధనవంతులు కావాలంటే ధనం ఇచ్చే సంచిని ఇవ్వమని కోరాడు. అప్పుడు వనదేవతకు కోపం వచ్చి బాతుతో పాటు మాయమయిపోయింది.

అప్పుడు కొండయ్యకు కోపం వచ్చి గొడ్డలితో గట్టిగా కొమ్మను నరికాడు. అది తెగి కొండయ్య కాళ్ళమీద పడింది. కొండయ్య కాళ్ళు విరిగాయి. అప్పుడు కాంతమ్మ కొండయ్యను వెతుక్కుంటూ అడవిలోకి వచ్చింది. ఎలాగో కొండయ్యను తీసుకుని ఇంటికి చేరింది. కొండయ్య నడవలేడు. అప్పుడు కాంతమ్మ అడవిలోకి వెళ్ళి ఉసిరి, నేరేడు, రేగు పండ్లను ఏరుకుని వచ్చి కొండయ్యకు పెట్టేది వాళ్ళు తిని గింజలను ఇంటి వెనుక వేసేవారు ఇలా కాలం గడిపేవారు కొన్ని రోజులకు అవి మొలకెత్తాయి కాయలు కాసాయి. కొండమ్మకు అడవికి వెళ్ళే బాధ తప్పింది. కాంతమ్మ ఇంటి ముందు స్థలాన్ని చెక్కి చదునుచేసి విత్తనాలను వేసింది. అవి మొలకెత్తి పెద్దయ్యాయి. తిన్నన్ని పండ్లను తిని మిగతావి సంతలో అమ్మేది కాంతమ్మ,

అప్పుడు వనదేవత ప్రత్యక్షమయ్యింది వీళ్ళను దీవించింది. చెట్లను నరికి కాకుండా చెట్లను పెంచి కూడా జీవనం సాగించవచ్చని చెప్పింది. అది నిజమని తెలుసుకున్నారు దంపతులు.

నీతి : చెట్లను పెంచండి, ప్రకృతిని కాపాడండి.

**నకుల సహదేవుడు,** తరగతి : 8
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అరుగొలను, కృష్ణా జిల్లా.

# గాంధీ గారి గురువు

నేను 'గాంధీ గారి గురువు' అనే పుస్తకం చదివాను. ఆ పుస్తకంలో గాంధీ గారి జోడులు కుట్టమని చెప్పులు కుట్టే వాడికి ఇచ్చారు. అతను డబ్బులు ఎక్కువ చెప్పారు. అది గాంధీ గారికి నచ్చక తన జోడులు తనే కుట్టుకునేందుకు నేర్పించమన్నారు. ఆ జోడులు కుట్టేవాడు ఎందుకు అండి నేను కుడతాను అన్నాడు. వద్దు నేను నేర్చుకుంటే నాకు డబ్బులు ఇచ్చి కుట్టించుకునే పని ఉండదు అని అన్నారు.

ఈ కథలో నీతి : మనకు వీలుగా ఉండే పని ఎవరి పని వారే చేసుకోవడం మంచిది అనే నీతి ఈ కథ ద్వారా తెలుసుకున్నాను.

**ప్రియాంక,** తరగతి : 10
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నాగాయలంక, కృష్ణాజిల్లా.

# పిసినారి టెంకాయ

ఒక ఊర్లో ఒకడు ఉండేవాడు. అతను పిసినారి. పది పైసలు కూడా ఖర్చు పెట్టడానికి బాధపడేవాడు. ఒకసారి అతనికి జ్వరం వచ్చింది. ఎంత మంది వైద్యులకు చూపించినా ఎన్ని మందులు వేసుకున్నా అతనికి జ్వరం తగ్గలేదు. అప్పుడు అతను గుడికి వెళ్ళి 'సామి, సామి నాకు జ్వరం తగ్గిఏ నీ గుడికి వచ్చి టెంకాయ కొడతాను అని అతను మొక్కుకున్నాడు. కొద్ది రోజులకు వైద్యులు ఇచ్చిన మందులకు వాని జ్వరం తగ్గిపోయింది.

అప్పుడు అతను టెంకాయలంగడికి వెళ్ళాడు. అక్కడికి వెళ్ళి ఒక టెంకాయ ఎంత అని అడిగాడు, అప్పుడు 'నాలుగు రూపాయలు' అని అన్నాడు. అసలే ఇతడు పిసినారి కదా, 'మూడుకియ్యావా' అన్నాడు. ఆ మాటలకు వాడు 'మూడు రూపాయలకు ఇక్కడెక్కడా దొరకవు, తాండ్రపాడుకు పో అన్నాడు.

రూపాయి మిగులుతుందనే సరికి పదిమైళ్ళు నడిచి అక్కడికి చేరుకున్నాడు. టెంకాయ ఎంత అన్నాడు. 'మూడు రూపాయలు' అన్నాడు. అతను రెండు రూపాయలు అన్నాడు. అప్పుడు అతను రెండు రూపాయలకు ఇవ్వవా అన్నాడు. అప్పుడు అతను ఇంకా కొంచెం ముందుకు వెళ్ళమన్నాడు. అతను అలా పదిమైళ్ళు నడిచి టెంకాయల దుకాణానికి చేరుకున్నాడు. అప్పు పిసినారి ఎంత టెంకాయ అన్నాడు. అతను రూపాయి అన్నాడు. ఊరికే టెంకాయ ఇవ్వవా అన్నాడు. అతను కొంచెం ముందుకు వెళ్ళు అన్నాడు. అతను తోటకు చేరుకుని టెంకాయ ఎంత అన్నాడు. అతను వూరికే అన్నాడు. పిసినారి రెండు టెంకాయలు కోసుకోవచ్చా అన్నాడు. ఎన్ని అయినా తీసుకోమన్నాడు. అతను టెంకాయల చెట్టు ఎక్కడం ప్రారంభించాడు. చెట్టుపక్కనే బావి ఉంది. చెట్టు నునుపుగా ఉండటం వల్ల తను కాలు జారి బావిలో పడ్డాడు. అప్పుడు పిసినారి వాడు అరవడం మొదలు పెట్టడు. అప్పుడు టెంకాయ మనిషి వచ్చి నాడు అప్పుడు పిసినారి నన్ను పైకిలాగు అన్నాడు. అతను 'వందరూపాయలు ఇస్తే నిన్ను కాపాడతాను అన్నాడు' అతను పిసినారి వ్యక్తి ఇస్తాను అన్నాడు. పైకి వచ్చిన తర్వాత పిసినారి వ్యక్తి పైకి వచ్చి అతనికి వంద రూపాయలు ఇచ్చాడు. మూడు రూపాయిలతో పోయేది. వందరూపాయలు ఖర్చు అయ్యాయని ఏడ్చుసాగాడు.

**ఎల్. అజయ్ కుమార్,** తరగతి : 8
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కె.నరసింహపురం, అనంతపూర్ జిల్లా.

# విటమిన్లు

## వి. శ్రీనివాస చక్రవర్తి

విటమిన్లు లోపిస్తే వ్యాధులు వస్తాయని మొట్టమొదట చెప్పిన డాక్టర్ జె.వి.హెచ్. క్రేమర్ అనే ఆయన సైకికులలో స్కర్వి వ్యాధి ద్వారా తెలుసుకున్నారు. విటమినులు రెండు రకాలు అవి నీటిలో కరిగే విటమిన్లు, క్రొవ్వులో కరిగే విటమిన్లు. లాటిన్ పదం వీటాకి అర్థం జీవితం కాబట్టి ఆ పదార్థాలన్నిటిని కలిపి సమిష్టిగా విటమిన్లు అంటారని ఫంక్ మొట్టమొదట చెప్పాడు.

**1. క్రొవ్వులో కరిగే విటమినులు**

| విటమిన్‌లు | రసాయనిక నామము | లోపం వల్ల కలిగే వ్యాధులు | లభించే ఆహార పదార్థం |
|---|---|---|---|
| ఎ | కెరోటిన్ | రేచీకటి, చర్మం మీద పొలుసులు జిరాఫ్థాల్మియం | గుడ్లు, వెన్న, పాలు, చేప, మాంసం, కాడ్, టమోటా, గుమ్మడి, తోటకూర |
| డి | కాల్సిఫరాల్ | రికెట్స్, ఎముకలు పెళుసుగా అవటం | గుడ్డులోని సొన, వెన్న, కాడ్‌చేప నూనె |
| ఇ | టోకోఫరాల్ | పురుషులలో వంధ్యత్వం, స్త్రీలలో గర్భస్రాయం | ఫలాలు, కాయకూరలు మొలకెత్తు గింజలు |
| కె | ఫిల్లోక్వినోన్ | రక్తం ఆలస్యంగా గడ్డకడుతుంది | ఆకుకూరలు, ఆవుపాలు |

**2. నీటిలో కరిగే విటమినులు**

| విటమిన్‌లు | రసాయనిక నామము | లోపం వల్ల కలిగే వ్యాధులు | లభించే ఆహార పదార్థం |
|---|---|---|---|
| బి1 | థయామిన్ | బెరిబెరి, ఆకలి మందగించుట | గోధుమ వంటి ధాన్యాలు పాలు, మాంసం |
| బి2 | రైబోఫ్లేవిన్ | నోటిపూత, నోటిమూలాల్లో పగలడం | పాలు, గ్రుడ్లు, కాలేయం, మూత్రపిండం |
| బి6 | పైరిడాక్సిన్ | రక్తహీనత, ఉద్వేగము | చేపలు, ధాన్యాలు, మాంసం, పాలు |
| హతిక్ ఆమ్లం | పాలిక్ ఆమ్లం | రక్తహీనత, అతిసారము | మాంసం, గుడ్డు, పాలు ఫలాలు, ధాన్యాలు |
| బి12 | సయానోకోబాలమైన్ | హానికర రక్తహీనత | ఆహార పదార్థాలలో లభించదు |
| బియోటిన్ | బయోటిన్ | కండరాల నొప్పులు, నాడీ మండలంలో తేడాలు, అలసట | పప్పు దినుసులు, గింజలు కాయగూరలు, కాలేయం మూత్రపిండము |
| సి | అస్కార్బిక్ ఆమ్లం | స్కర్వీ, చిగుళ్ళు వాచి రక్తస్రావం అగుట, చర్మం కింద రక్తస్రావం | తాజాఫలాలు, ఆకుకూరలు టమాటాలు, నిమ్మ, ఉసిరి జామకాయలు |

**జె.వి.రాధ,** తరగతి : 9

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తూగుండ్రం, చిత్తూరు జిల్లా.